

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 144 పేజీలు: 12 వెల: 8.00


హిందుజా కుటుంబ సభ్యులు నలుగురికి జైలు శిక్ష

సవాళ్లు, సంక్షోభంలో ప్రపంచ దేశాలు

5లో

కలెక్టర్లకు షాక్

భారీగా ఐఎఎస్‌ల

# బదిలీలు

## పలువురు ప్రస్తుత కలెక్టర్లు జిఎడికి రిపోర్టు

## గుంటూరు జిల్లాకు నాగలక్ష్మి, అల్లూరి జిల్లాకు దినేష్ నాయక్ నియామకం

**విజయవాడ.జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఏస్ అధికారులు బదిలీ అయ్యారు.వారి బదిలీకి సంబంధించిన ఉత్తర్వులను శనివారం పొద్దుపోయిన తరువాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. గుంటూరుజిల్లా కలెక్టరుగా ఎస్.నాగలక్ష్మిని నియమించారు.ప్రస్తుత కలెక్టరు వేణుగోపాల్ రెడ్డిని జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించారు.విశాఖ జిల్లా కలెక్టర్‌గా ఉన్న మల్లి ఖార్జునను జీఏడీకి రిపోర్టు చేయమన్నారు. కలెక్టరుగా అక్కడి జెసీ అదరపు బాధ్యతలను ఇచ్చారు, ఏలూరే జిల్లా కలెక్టర్‌గా ఉన్న వెట్రిసెల్విని నియమించారు.అల్లూరి జిల్లా కలెక్టరుగా ఎం.విజయసునీతను బదిలి చేసారు.అక్కడ దినేష్ కుమార్‌ను కలెక్టరుగా నియమించారు. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగా పి.ప్రశాంతి, విజయనగరం జిల్లా కలెక్టరుగా బిఆర్ అంబేద్కర్, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరుగా >>2



స్పీకర్ స్థానంలో కూర్చున్న అనంతరం సభకు నమస్కరిస్తున్న అయ్యన్న పాత్రుడు

# స్పీకర్ అయ్యన్న

## శాసనసభాపతిగా ఏకగ్రీవ ఎన్నిక

టిడిపి ఆవిర్భావంనుంచి ఎమ్మెల్యేగా ఉన్న అయ్యన్న

ఏడుసార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపిగా అనుభవం

ఐదు ప్రభుత్వాల్లో మంత్రిగా బాధ్యతలు

అయ్యన్న ఎన్నికను ప్రకటించిన ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 16వ శాసనసభాపతిగా సీనియర్ ఎంఎల్‌ఏ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.శనివారం శాసనసభా సమావేశాల రెండవ రోజున ప్రొటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సభలో ఎంఎల్‌ఏల ప్రమాణం పూర్తి కాగానే ఈ విషయం వెల్లడించారు.నూతన స్పీకరు అయ్యన్న పాత్రుడు తెలుగుదేశం పార్టీ పుట్టిన దగ్గర నుంచి ఆ పార్టీలోనే ఉన్నారు.అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల్లో ఆయన సీనియర్ ఎంఎల్‌ఏగా ఆయన ఉన్నారు.టీడీపీని ఎన్టీఆర్ పెట్టిన కొత్తలో 1983 నుంచి నర్శీపట్టణం నుంచి ఎంఎల్‌ఏగా గెలుపొందారు.ఇప్పటి వరకు ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక పర్యాయం అనకాపల్లి నుంచి ఎంపీగా గెలుపొందారు. పలు శాఖలకు గతంలో మంత్రిగాచేసారు. ఉమ్మడి ఏపీలోను, తెలంగాణా లేని ఇప్పటికి ఏపీలోను కలిపి ఆయన ఐదు ప్రభుత్వాల్లో విద్య,క్రీడలు,రహదారులు-భవనాలు, అటవీ, పంచా >>2



పరీక్షల్లో సంస్కరణలకు

## కేంద్రం కమిటీ

ఇస్రో మాజీ చీఫ్ రాధాకృష్ణన్ నాయకత్వం

**న్యూఢిల్లీ, జూన్ 22:** నీట్ యుజి, యుజిసి నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలపై పెనుదుమారం కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఏడుగురు సభ్యులుండే ఈ కమిటీకి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహించనున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో ఎయిమ్స్ ఢిల్లీ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ >>2

## అమరావతి బ్రాండ్ అంబాసిడర్‌గా వైష్ణవి

2లో


అది కౌరవ సభ..

# ఇది గౌరవ సభ

## ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగంపట్ల గౌరవంగల నేత అయ్యన్న పాత్రుడు

సభలో నాకు కన్నీరు తెప్పించిన జగన్‌కు దేవుడే స్క్రిప్ట్ రాశాడు: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు భావోద్వేగం

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** శాసన సభా సంప్రదాయాలను వికృత పోకడలతో గత ప్రభుత్వం దెబ్బతీసిందని సిఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.అప్పటి సభలో సమస్యలపై మాట్లాడటానికి.ప్రశ్నించడానికి ప్రతిపక్ష సభ్యులకు మైక్ ఇవ్వలేదన్నారు. దూషణలు, బూతులు, వెకిలిచేష్టలతో సభ విలువలను దిగజార్చారన్నారు. ప్రభుత్వ విధానాల విఫలతపై మాట్లాడాలనుకుంటే దాడికి పాల్పడేవారన్నారు.అత్యంత నీచమైన మాటలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేసారన్నారు.పవన్ కల్యాణ్‌ను సభ గేటు దాటనివ్వమన్నారు. >>2



శనివారం అసెంబ్లీలో స్పీకర్‌కు అభివాదం చేస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

చట్టసభల్లో

# కొట్లాటలెందుకు?

## సభా గౌరవాన్ని కాపాడుదాం..

భాష మనసులను కలపడానికే.. విడగొట్టడానికి కాదు: డి.సిఎం పవన్



పవన్ అసెంబ్లీలో ప్రసంగిస్తున్న దృశ్యం

**విజయవాడ,జూన్21,ప్రభాతవార్తప్రతినిధి:** చట్ట సభలు కొట్లాటలకు, దాడులకు నిలయాలుగా ఉంటే ప్రజాస్వామ్య చులకనవుతుందని ఏపీ ఉపముఖ్యమంత్రి(డి.సీఎం) పవన్ కల్యాణ్ కొణిదెల వ్యాఖ్యానించారు.చట్టసభల్లో ఉపయోగించే భాష అనుచితంగా ఉండకూడన్నారు.మన భాషా ప్రయోక్తంగా దేశంలో ఏర్పడిన తొలి రాష్ట్రం ఏపీ అన్నారు.దీని వెనుక ఎన్నో త్యాగాలున్నాయన్నారు. మహా ద్రష్ట అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజలందరికి ప్రత్యేకంగా రాష్ట్రం కోసం 58 రోజుల వరకు పచ్చిమంచినీరు ముట్టకుండా ప్రాణ త్యాగం చేసారన్నారు.ఆ మహనీయుని త్యాగంతో ఏర్పడిన రాష్ట్రంలో చట్టసభల విలువలు పెంచుకోవాలన్నారు.
గతసభలో ఎన్ని అనుచిత మాటలు, చేష్టలు విన్నామో ఊహించుకుంటేనే ఇబ్బందిగా ఉందన్నారు. ఏపీ16వ శాసనసభ స్పీకరుగా నర్శీపట్టణం ఎంఎల్‌ఏ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఎన్నికయ్యారు.ఆయనకు అభినందనలు తెలుపుతూ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అయ్యన్న పాత్రుడు చాలా సీనియర్ నేతన్నారు. రాజకీయంగా సుదీర్ఘ అనుభవం కలిగిన నేత సభాపతి స్థానంలో కూర్చోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అయ్యన్న పాత్రుడి మాటా స్పీడు అన్నారు.చలోక్తులువ విసురుతూనే అయ్యన్న ఇకపై హుందాగా ఉంటారంటూ అభినందించారు. ఇకపైఅయ్యన్న సభలో స్పీడుగా >>4

## అసెంబ్లీకి రాని జగన్, వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభ స్పీకరుగా చింతకాయల అయ్యన్న పాత్రుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆయన శనివారం అసెంబ్లీ సమావేశాలు రెండవ రోజున బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో సహా 11 మంది వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏలు హాజరు కాలేదు. సభా సంప్రదాయాలను అనుసరించి స్పీకరుగా ఎన్నికైన వారిని సభలోని అన్ని రాజకీపక్షాల సభ్యులు పోడియంపై ఉన్న ఆయన సీటు వద్దకు తీసుకుని వెళ్లడం ఆనవాయితీ. వైకాంగ్రెస్ పార్టీకి శాసనసభలో లేకున్నా కూటమికి ప్రత్యర్ధిగా ఆ పార్టీనే ఉంది,రాజకీయాలకు అతీతంగా స్పీకరును పోడియం వద్దకు తీసుకుని వెళ్లడం మ్యాండెట్ కానున్న సంప్రదాయంగా మారింది. వివాదాలకతీతంగా రాజకీయ పక్షాలు ఈ ఆనవాయితీని పాటిస్తున్నాయి.అయితే స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడితో సభ వెలుపల వైకాంగ్రెస్ నేతలకు పలు వివాదాలున్నాయి.
మాజీ సీఎం జగన్ తన పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశంలో అయ్యన్న పాత్రుడి గురించి ప్రస్తావిస్తూ తనను ఉద్దేశపూ ర్వకంగా చచ్చేదాకా కొట్టండి అన్న వ్యక్తి స్పీకరుగా ఇచ్చారని ఆరోపించారు. నిన్ననే వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు సభకు హాజరుకావనే విషయాన్ని మీడియాతో ప్రస్తావించారు.ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో మాజీ సీఎం జగన్ కడపకు బయలు దేరి వెళ్లారు.ఆయన మూడు రోజుల పాటు అక్కడే ఉంటారు.



శనివారం రాత్రి సమావేశంలో సిఎం చంద్రబాబును సత్కరించిన పార్టీ ఎంపీలు

## టిడిపి పార్లమెంటరీ పార్టీ నేతగా కృష్ణదేవరాయలు

విభజన హామీల అమలుకు ఎంపీలు కృషి చేయాలి

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పార్లమెంట్ సభ్యులందరూ పనిచేయాలని, స్ఫూర్తిదాయకంగా నిలవాలని టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబు సూచించారు.. రాష్ట్ర ప్రయోజనాలే ఎంపీలప్రథమ కర్తవ్యం కావాలని దిశా నిర్దేశంచేశారు. శనివారంరాత్రి టిడిపి జాతీయ కార్యాలయంలో చంద్రబాబు అధ్యక్ష తనపార్లమెంటరీ పార్టీభేటీ అయ్యింది. >>4

గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా

## హరిజవహర్‌లాల్

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా హరిజవహర్‌లాల్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. కార్మిక, కర్మాగారాలు, బాయిలర్ల శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేసిన ఆయన్ని ప్రభుత్వం రెండు రోజుల కిందట బదిలీ చేసి తాజాగా పోస్టింగ్ ఇచ్చింది. 2012 బ్యాచ్‌కు చెందిన ఆయన సంయుక్త కలెక్టర్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నల్గొండ, విభజన తర్వాత ప్రకాశం జిల్లాల్లో పనిచేశారు.

# పాలక్యాన్‌లపై 12% జిఎస్టీ

## రైల్వే ప్లాట్‌ఫామ్ టెక్కెట్లపై జీఎస్టీ మినహాయింపు

రాష్ట్రాలు కలిసివస్తే జీఎస్టీ పరిధిలోకి పెట్రోలు, డిజిల్

బయటి హాస్టల్స్ వసతి చెల్లింపులకు రూ. 20 వేల వరకూ నోట్యాక్స్

**న్యూఢిల్లీ, జూన్ 22:** కేంద్ర బడ్జెట్‌రూపకలప్పనకు అభిప్రాయాల సేకరణతోపాటు 53వ జీఎస్టీ సమావేశం కూడా నిర్వహించిన ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ సమావేశం తర్వాత కీలక నిర్ణయాలనుప్రకటించారు. 53వ జీఎస్టీ మండలి సమావేశంలో ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉన్న ఉక్కు, ఇనుము, అల్యూమినియమ్ మిల్క్ క్యాన్‌లపై 12శాతం ఒకే జీఎస్టీ శ్లాబ్‌ను అమలుచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎక్కడ వినియోగించినా కూడా 12శాతం పన్నుశ్లాబ్‌మాత్రమే అమలవుతుందని అలాగే కార్టన్ బాక్సులపైనా 12శాతం పన్నువసూలుచేయాలనినిర్ణయించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ కొత్త నిర్ణయం వల్ల హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లోని యాపిల్ రైతులకు మేలు జరుగుతుందని జీఎస్టీ మండలి అభిప్రాయపడింది. అదేవిధంగా ఇకపై పెట్రోలు డీజిల్‌ను కూడా జీఎస్టీపరిధిలోనికి తీసుకు రావాలని యోచిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరించారు. మాజీఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ హయాంలోనే నిర్ణయం జరిగినా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేదని, ముందు రాష్ట్రాలు ఏకాభిప్రాయంతో వస్తే కేంద్రం జీఎస్టీపరిధిలోకి పెట్రోడీజిల్‌ను తెస్తుందని అన్నారు. అలాగే ఫైర్‌వాటర్ స్ప్రింక్లర్లు, అన్ని రకాల తుంపర్ల పరికరాలపైనా 12శాతం జీఎస్టీని అమలు చేయాలనిడ నిర్ణయించారు. ఇక ఇండియన్‌రైల్వేల్లోని ప్లాట్‌ఫామ్ టికెట్లపై జీఎస్టీనిమినహాయించినట్లు ఆర్థిక మంత్రి వివరించారు. బోగస్ ఇన్వాయిస్ దాఖలును కట్టడిచేసేందుకు దేశవ్యాప్తంగా బయోమెట్రిక్ ధృవీకరణను అమలులోకి తీసుకురావాలనినిర్ణయించారు. ఆధార్ సాయంతో బయోమెట్రిక్ ధృవీకరణ అమలుకు తెస్తామని తెలిపారు. బోగస్ ఇన్‌పుట్‌ట్యాక్స్ క్లెయిమ్‌లు, బోగస్ ఇన్వాయిస్‌లను నివారించవచ్చని తెలిపారు. అలాగే చిన్నమొత్తం పన్ను చెల్లింపుదారులకు గడువు తేదీని జూన్30వరకూ పొడిగించారు. జీఎస్టీఆర్4 దాఖలుకు 2024-25 ఆర్థిసంవత్సరం నుంచి ఈ పొడిగింపు అమలుకు వస్తుందన్నారు. పన్ను డిమాండ్ నోటీసులపై పెనాల్టీలు, వడ్డీలను కూడా రద్దు చేయాలని జీఎస్టీ మండలి సిఫారసు చేసింది. అలాగే విద్యాసంస్థలకు బయటఉన్న హాస్టల్ వసతి చెల్లింపులపై జీఎస్టీ పరిమితిని సేవా రుసుంల పరిమితి నెలసరి 20వేలవరకూ పెంచింది. అదేవిధంగా లిటిగేషన్‌ను తగ్గించేందుకు వ్యవస్థలకు మరింత పరిమితులు పెంచింది. జీఎస్టీ అప్పిలేట్ ట్యాక్స్ అథారిటీలకు 20 లక్షలవరకూ పెంచింది. హైకోర్టుల్లో కోటిరూపాయలు, సుప్రీంలో దాఖలు చేసే కేసులు రెండుకోట్లకుపైబడి ఉండాలని నిర్ణయించింది. అప్పీళ్ల దాఖలుకు ముందుగా చెల్లించే ధరవాత్తునుకూడాతగ్గించింది. సిజిఎస్టీకి 25 కోట్లు, ఎస్జీఎస్టీకి 25కోట్లుగా ఉన్న ధరావతు మొత్తం సిజిఎస్టీ,ఎస్జీఎస్టీలకు20కోట్లుగా నిర్ణయించింది.

# పరిశ్రమల కాలుష్యం ఎంతెంత?

## కృష్ణా, గోదావరి జలాల కలుషితాన్ని సమీక్షిస్తాం: డి.సిఎం పవన్

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక డ్రైవ్ చేయాలని, అందులో భాగంగా పొల్యూషన్ ఆడిట్ కచ్చితంగా చేపట్టాలని రాష్ట్ర డిప్యూటీ సిఎం, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించారు. ఏయే పరిశ్రమల నుంచి ఎంత కాలుష్యం విడుదలఅవుతోంద సమగ్ర నివేదిక ఇవ్వాలని స్పష్టం చేశారు.
వరుసగా సమీక్షలు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తున్న పవన్‌కళ్యాణ్ శాఖాపరమైన అంశాలపై దిశానిర్దేశం చేశారు. శనివారం సాయంత్రం డిప్యూటీ సిఎం తన నివాసంలో అటవీ శాఖాధికారులతో చర్చించారు. రాష్ట్రంలో పొల్యూషన్ ఆడిట్ విధానంపై చర్చించారు. ప్రతి జిల్లాలోని కాలుష్యం లెక్కలు తీయాలని, జల,వాయు కాలుష్యాల వివరాలు అందించాలని ఆదేశించారు. పరిశ్రమల వారీగా కాలుష్యం వివరాలు అందించి కాలుష్యనియంత్రణకు అనుసరించాల్సిన విధానాలు తెలపాలన్నారు. కృష్ణా, గోదావరి తీరాల్లో కాలుష్యం, కాగితపు పరిశ్రమల నుంచి వస్తున్న జల కాలుష్యంపైగా చర్చించారు. ఈ రెండు జీవనదులు శుద్ధీకరణపైనా దృష్టిపెట్టాలని, ఈ అంశంపై కూలకషంగా సమీక్షించాలని డిప్యూటీ సిఎం అధికారులు ఆదేశించారు.

**నేపాల్ దేశంలో 172 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం:** ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టటానికి టాస్క్‌ఫోర్స్‌నుబలోపేతం చేస్తామని తెలిపారు. ఇక్కడి నుంచి స్మగ్లర్లు తరలించిన ఎర్రచందనం నేపాల్ దేశంలోని భద్రతా సిబ్బందికి పట్టుబడిందని, ఆ ఎర్ర చందనం పరిమాణం, 172 మెట్రిక్ టన్నులు అని అధికారులు వివరించారు. అక్కడ ఉన్న మన ఎర్ర చందనాన్ని ఇక్కడికి తీసుకొచ్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని, దేశంలో ఇతర ప్రాంతాల్లో ఎక్కడెక్కడ ఎర్ర చందనం పట్టుబడి ఉందో కూడా తెలియజేయాలని డిప్యూటీ సిఎం ఆదేశించారు.



శనివారం వైఎస్సార్సీ భవనాల కూల్చివేత దృశ్యం

వైఎస్సార్సీ కార్యాలయ

# భవనం కూల్చివేత

## అనుమతిలేకుండా నిర్మిస్తున్నారని అధికారుల ఆరోపణ

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** తాడేపల్లి మండలం సీతానగరంలో వైకాంగ్రెస్‌పార్టీ కార్యాలయం కోసం నిర్మిస్తున్న భవనాన్ని అధికారులు కూల్చివేసారు.ఇవి అక్రమంగా నీటి పారుదల శాఖ కార్యాలయానికి చెందిన స్థలంలో వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టారు. బోట్ యార్డుగా ఉపయోగిస్తున్న స్థలాన్ని తక్కువ లీజుతో వైకాంగ్రెస్ కార్యాలయం కోసం >>2

23-6pg2exHMNWJQE.qxd:23-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:59 AM Page 1





స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడితో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ తదితరులు

# స్పీకర్ అయ్యన్న

>> యుఠీరాజ్ శాఖల మంత్రిగా పనిచేసారు. స్పీకరు పదవికి నిన్న నామినేషన్లు స్వీకరించగా ఆయన తరఫున కూటమి నేతలు నామినేషన్ పత్రాలను శాసనసభలో కార్యదర్శికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ పాల్గొన్నారు. స్పీకరు పదవికి అయ్యన్న ఒక్కరే నామినేషన్ వేసినందున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సభాపతిగా బాధ్య తలను స్వీకరించడానికి ముందు అయ్యన్న పాత్రుడు స్పీకరు కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్పీకరుగా బాధ్యతలు తీసుకున్నారు. గతంలో కొన్ని మీడియాలకు సభలో ప్రవేశం లేకుండా ఆంక్షలు చేసిన నిబంధనలను స్పీకరు కొట్టి వేసారు. చానళ్ళు,ప్రెస్‌పై ఆంక్షలు ఉండవని శాసనసభ్యుడు దూళిపాళ్ళనరేంద్ర ఇచ్చిన లేఖకు బదులిస్తూ స్పీకరు తెలిపారు. స్పీకరుగా బాధ్యతలను స్వీకరించే సందర్భంలో ఆయనను ప్రోటెం స్పీకరు బుచ్చయ్య చౌదరి, సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, సత్య కుమార్లు ఆనందంతో ఆలింగన చేసుకున్నారు.

స్పీకరుగా బాధ్యతలు స్వీకరించిన అయ్యన్న పాత్రుడు పార్లమెంటరీ సంప్రదాయాలు తెలిసిన వ్యక్తి అని అంటూ సీఎం చంద్రబాబు నాయుడు అభినందించారు. ఉన్నత విలువలు కలిగి చట్టసభ అంటే గౌరవం కలిగే రీతిలో సభను నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఆయన నిబద్ధత అందరికి ఆదర్శం కావాలన్నారు. మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు,అనిత వంగలపూడి, సత్యకుమార్ యాదవ్ తదితరులు అయ్యన్నను అభినందిస్తూ మాట్లాడారు.

## భవనం కూల్చివేత

>> గత ప్రభుత్వహయాంలో అనుమతిలేనిచోట. ఈ క్రమంలో ఇక్కడ కార్యాలయ నిర్మాణంపై సిఆర్‌డిఏ నోటీసులు జారీ చేసింది. శనివారం ఉదయం అధికారులు ఈ కట్టడాలను కూల్చివే సారు. ఇరిగేషన్ భూమి ఆక్రమించి ఎటువంటి అనుమతులు లేకుండా వైకాంగ్రెస్ పార్టీ నిర్మాణాలు చేపట్టిందని ఎంటీఎంసీ అధికారులు ఆరోపించారు. ఆ మేరకు నోటీసులు ఇచ్చి తాడేపల్లిలోని 202/ఏ1 సర్వే నెంబరులోని 2 ఎకరాల్లో భవనాలు కట్టి, మిగిలిన 15 ఎకరాలు మరో విధంగా వినియోగించుకోవాలనే దిశలో ఆలోచన జరిగిందనే ఆరోపణలున్నాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన పోతిన శ్రీనివాసరావు చేసి ఫిర్యాదు మేరకు స్పందించిన ఇరిగేషన్ శాఖ, సిఆర్‌డిఏ,ఎంటిఎంసి రెవెన్యూశాఖలు వైకాంగ్రెస్ పార్టీకి నోటీసులు ఇచ్చాయి. సిఆర్‌డిఏ ఈ ఆక్రమణలపై నాలుగు రోజుల కితం మళ్లీ వైకాంగ్రెస్ పార్టీ నోటీసులు ఇచ్చాయి.దాంతో ఆ పార్టీ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది.నిబంధనలను అనుసరించి వ్యవహరించాలని సీఆర్డీఏను కోర్టు ఆదేశించింది.ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున అనుమతి లేని కట్టడాలను కూల్చివేసింది.

# ఇది గౌరవ సభ

>> నన్ను సభలో తీవ్ర అవమానానికి గురిచేసారన్నారు.శాసనసభకు బాధ్యతతో కూడిన, ప్రజాస్వామం పట్ల సీనియర్ శాసనసభ్యుడు, బలహీన వర్గాలకు చెందిన అయ్యన్నపాత్రుడు స్పీకరు కావడం అభినందనీయమన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో నేడు ప్రజలు తమకు ఘనవిజయం అందించడంతో పాటు పెద్ద బాధ్యత అప్పగించారన్నారు. ప్రత్యర్థి పార్టీలను చెందిన ఎంఎల్ఎలను ఎగతాళిచేసి మాట్లాడారన్నారు.శనివారం శాసనసభ రెండవ రోజు సమావేశంలో స్పీకరు అయ్యన్న పాత్రుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను అభినందిస్తూ మాట్లాడిన సీఎం చంద్రబాబు గత సభలో అంశాలను ప్రస్తావిస్తూ 9సార్లు శాసనసభ్యునిగా గెలిచాను.నాకొచ్చినన్ని అవకాశాలు తెలుగురాష్ట్రాల్లో ఎవ్వరికి దక్కలేదన్నారు. 15ఏళ్ల ప్రతిపక్షనేతగా పనిచేసారు.14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసానన్నారు.తిరుపతిలో నాపై బాంబుదాడి జరిగింది.ఆ రోజు కూడా నా కంట్లో నీరు రాలేదన్నారు.కానీ గత సభలో నన్ను అత్యంత నీచంగా అవమానించారు.రాజకీయాలతో సంబంధంలేని నా సతీమణిపై నీచంగా మాట్లాడారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టింగ్‌లు పెట్టారు, రాష్ట్రంలో గౌరవంగా బతికే ప్రతి ఆడబిడ్డపై సోషల్ మీడియాలో నీచంగా పోస్టు పెట్టారు. ఎంతో మంది ఆడబిడ్డలు కన్నీరు పెట్టుకున్నారు.గత సభలో తనను కురు సభ కన్నా హీనమైన రీతిలో అవమానపరిచారు.ఇక సభలోకి రానని బయటకు వచ్చేసారు. మళ్లీ గౌరవ సభలోకి వస్తానన్నాను.ప్రజల ముందు తన బాధ,గోడు చెప్పుకునే సందర్భంలో ఉద్వేగానికి గురైన కన్నీరు పెట్టుకున్నాను. ప్రజలు నా ఆవేదనను తమదిగా స్వీకరించారు. దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దె దించారన్నారు. ప్రజలు ఇచ్చింది అధికారం కాదు బాధ్యత అన్నారు.అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్నపాత్రుడు ఒకరన్నారు.ఆయన ఎంపికకు సభలో అందరి ఆమోదం లభించడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయస్సులో అయ్యన్న రాజకీయాల్లో వచ్చారన్నారు. 7 సార్లు ఎంఎల్ఏగా,ఒక సారి ఎంపీగా ఎన్నికయ్యారన్నారు.మంత్రిగా సేవలు అందించారన్నారు.నీతి నిజాయితీ,నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేసారు.గత అయిదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆయనపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు.23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేసారన్నారు.ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలన్నారు.సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుంది.ఎంతో పవిత్రమైన అసెంబ్లీని గత ప్రభుత్వం దెబ్బతీసింది. 23 మంది గెలిచి అసెంబ్లీకి వస్తే చాలా ఇబ్బంది పెట్టారు.ప్రజలు అంతా గమనించి నన్ను గౌరవ సభకు పంపారు.భవిష్యత్తులో ఏ ఆడబిడ్డకు అవమానం జరగకుండా చూడాలన్నారు. నా గౌరవాన్ని కాపాడిన ప్రజానీకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు అన్నారు.మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలి.తెలుగుగడ్డ రుణం తీర్చుకోవాలన్నదే తన కోరిక అన్నారు.ఆ నాడు 23 సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని హేళన చేసారు.నేడు కూటమికి 164 సీట్లు వచ్చాయి. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్,పవన్‌ను అసెంబ్లీ గేటు తాకనివ్వమన్నారు 21 సీట్లుకు పోటీ చేసి 21 సీట్లు సాధించారు.పవన్ ఎక్కడ తగ్గాలో ,ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి అన్నారు. జగన్ వైకాంగ్రెస్ వైనాట్ 175 అని చెప్పి 11 సీట్లు తెచ్చుకున్న పరిస్థితిని చూసామన్నారు. ఆ రోజు జగన్ ,. ఆయన అనుచరగణం నాకంట కన్నీరు తెప్పించారు. ఆడబిడ్డలను ఊసురుపెట్టారు,దేవుడే వారి స్క్రిప్ట్ రాసారు.నా జీవితంలో ఎప్పుడు చూడని సభ 15వ శాసనసభ అన్నారు.15వ శాసనసభ కౌరవసభగా మనం భావించాలి, అత్యున్నత గౌరవ ప్రదమైన సభగా 16వ సభను తీర్చిదిద్దాలన్నారు. ప్రజాజీవితాన్ని మార్చే శక్తి ప్రభుత్వ విధానాలకు ఉంటాయన్నారు. ఆ విధానాలకు రూపకల్పన చేసేది మన చట్టసభలే అన్నారు.భారత దేశంలో పివి నరసింహారావు ఆర్థిక సంస్కరణలను చేపట్టారు.ఆయన ప్రవేశపెట్టిన సంస్కరణలను ఆదర్శంగా తీసుకుని ఏపీలో అనేక సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు. హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందంటే తాము తీసుకున్న నిర్ణయాలు కారణమన్నారు.వికసిత్ ఆంధ్రా మన లక్ష్యం అన్నారు.మనం రాజధానిని కట్టుకోవాలి,పోలవరం నిర్మించుకోవాలన్నారు. 16సభలను గమనిస్తే టంగుటూరి ప్రకాశంపంతులు,మోటూరి హనుమంతరావు, ఎంజీ రంగా, అయ్యదేవర కాళేశ్వరరావు, కాకాని వెంకటరత్నం,పుచ్చలపల్లి సుందరయ్య, నందమూరి తారక రామారావులు మనకు ఆదర్శం కావాలన్నారు.ఎన్టీఆర్ యుగపురుషుడన్నారు. ఆయన చరిత్రగతిని మార్చారన్నారు. ఎపి ప్రపంచంలో నెంబరు 1గా ఉండాలి.పేదరికం లేని రాష్ట్రంగా తయారు చేసేందుకు ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు అడుగులు పడాలన్నారు.ఆ తరహా చర్చలు శాసనసభలో జరగాలన్నారు.సభను సమర్ధవంతంగా నడిపే శక్తి దేవుడి అయ్యన్నకు ఇవ్వాలన్నారు.ఆయనకు మంచి ఆరోగ్యాన్ని దేవుడి ఇవ్వాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు నారా లోకేశ్, అయ్యన్నపాత్రుడు,అనిత వంగలపూడి తదితరులు ప్రసంగించారు.ఈ సభకు 11మంది వైఎస్సార్సీ ఎంఎల్ఏలు ఎవ్వరు హాజరు కాలేదు.



శనివారం అసెంబ్లీలో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత తదితరులు

# కేంద్రం కమిటీ

>> యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బిజెరావు, ఐఐటి మద్రాస్ ప్రొఫెసర్ కె.రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సల్, ఐఐటి ఢిల్లీ డీన్ ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ సభ్యులుగా ఉన్నారు. ప్రవేశపరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటుచేసినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో పురోగతి, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై ఈ కమిటీ తగిన సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా తన నివేదికను సమర్పిస్తుందని కేంద్రం తెలిపింది. ఇటీవల నీట్, నెట్ ప్రవేశపరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అవడం తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ యాక్ట్ 2024ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. బాధ్యులకు 5 నుంచి 10 యేళ్ల వరకు జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించే వీలుంది.

# బదలీలు

>> సి.నాగరాణి, చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా సుమిత్‌కుమార్, కాకినాడ జిల్లా కలెక్టర్‌గా సగలి షణ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుగా జి.సృజన,ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా రంజిత్ భాషా, బాపట్ల కలెక్టరుగా జిల్లా జేసికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.వీరిలో కొందరిని ఎన్నికల విధుల్లో ఇతర ప్రాంతాల్లో ఇతర జిల్లాలకు పంపి తిరిగి వెనక్కు తీసుకుని వస్తున్నారు.పలువురిని వివిద అభియోగాలతో బదిలీ చేసారు.ముగ్గురు కలెక్టర్లును జీఏడి బదిలీ చేసారు.

## హరిజవహర్‌లాల్

>> కార్యదర్శిగా, దేవాదాయ శాఖ కమిషనర్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా ఉన్న అనిల్‌కుమార్ సింఘాల్ పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ అయ్యారు.

# రేపు కేబినెట్ భేటీ

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రిమండలి సమావేశం ఈ నెల 24న జరుగుతుంది. ఆరోజు ఉదయం 10గం.లకు రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకులోని మంత్రి మండలి సమావేశ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మండలి సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలియజేశారు. రాష్ట్ర మంత్రి మండలి సమావేశానికి సంబంధించిన అజెండా అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఈ వెంటనే సమర్పించాలని అన్ని శాఖల కార్యదర్శులకు సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/06/24

DAY - SINGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 251123
2nd Prize Rs.7000/- 99175
3rd Prize Rs.3500/-
00459 04628 06555 23219 45158
58469 66406 66903 69962 84032
4th Prize Rs.200/-
2989 3139 5661 5886 6603 6803 7505
8236 8456 9387
5th Prize Rs.100/-
0309 0419 4495 5058 6259 6852 7201
8380 9061 9969
6th Prize Rs.50/-
0107 0955 2434 3665 4939 6848 8893
0111 1097 2516 3686 5090 7313 8912
0138 1110 2545 3712 5421 7772 9112
0228 1323 2892 3912 5553 7988 9124
0240 1397 2905 3914 5650 8005 9174
0466 1478 3206 4179 5789 8089 9329
0534 1632 3233 4261 5805 8231 9396
0560 1685 3261 4453 6171 8272 9431
0609 1865 3329 4465 6321 8291 9552
0648 1948 3354 4688 6448 8303 9607
0656 2014 3396 4695 6550 8310
0710 2073 3407 4736 6620 8520
0817 2251 3549 4817 6748 8651
0892 2350 3589 4884 6787 8660
0899 2415 3605 4892 6807 8797

DAY - KUIL SERIES Dr No:244
1st Prize Rs.100000/- 485640
2nd Prize Rs.7000/- 32547
3rd Prize Rs.3500/-
13592 16659 21182 21446 21618
23341 32977 42596 59896 83933
4th Prize Rs.200/-
0120 1594 3075 4722 4917 5314 5607
5968 7618 9987
5th Prize Rs.100/-
1477 3128 4222 4759 4928 6095 7605
8441 9220 9819
6th Prize Rs.50/-
0026 1486 2791 4877 6249 7747 8818
0069 1784 2792 4958 6261 7814 8990
0198 1804 2856 5065 6352 7821 9067
0241 1944 2922 5100 6731 7944 9351
0473 1959 3236 5292 6784 8003 9465
0541 2124 3330 5308 6892 8038 9548
0661 2200 3608 5386 7084 8052 9609
0672 2282 3772 5586 7187 8109 9951
0704 2412 3858 5624 7248 8128 9990
0749 2530 4394 5878 7344 8234 9996
0931 2536 4438 6038 7359 8320
0944 2541 4534 6040 7365 8578
1191 2663 4585 6173 7430 8593
1255 2680 4673 6231 7494 8720
1474 2759 4772 6234 7495 8737

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:22/06/24

DAY - ROSA SERIES Dr No:244
1st Prize Rs.100000/- 982221
2nd Prize Rs.7000/- 63593
3rd Prize Rs.3500/-
12135 24693 27740 31207 31760
45109 45290 72209 72514 74359
4th Prize Rs.200/-
2000 2104 3601 3690 4503 5902 6829
6973 6986 9168
5th Prize Rs.100/-
0546 1396 1450 3835 4225 4864 5370
5947 8535 9378
6th Prize Rs.50/-
0024 1401 3179 4490 6422 7299 9258
0039 1486 3207 4651 6457 7359 9259
0180 1509 3293 4764 6489 7413 9291
0207 1519 3531 5016 6494 7489 9315
0238 1574 3729 5122 6560 7499 9357
0553 1664 3885 5322 6562 7550 9383
0738 1853 3941 5381 6684 7636 9519
0757 1877 3971 5418 6753 8084 9680
0867 1882 4042 5435 6771 8423 9778
1146 2036 4133 5583 6784 8431 9831
1206 2160 4227 5613 6806 8439
1211 2532 4278 6050 6899 8870
1281 2806 4334 6074 6963 8958
1381 2820 4350 6168 7085 8981
1398 2850 4400 6212 7161 9137

DAY - DEAR SERIES Dr No:244
1st Prize Rs.100000/- 651447
2nd Prize Rs.7000/- 24724
3rd Prize Rs.3500/-
01440 03795 16111 32802 34104
46446 49583 58582 77198 90132
4th Prize Rs.200/-
0343 0839 2170 5792 5854 6304 8069
8291 8899 8911
5th Prize Rs.100/-
0465 1021 1683 2310 3638 4159 5644
6341 7291 9846
6th Prize Rs.50/-
0088 1621 2457 4131 5886 7477 9304
0091 1649 2490 4196 5947 7511 9376
0096 1867 2614 4208 6130 7582 9392
0100 1884 2759 4235 6168 7769 9412
0218 1893 2845 4251 6327 7978 9508
0240 2049 3079 4282 6373 8014 9594
0299 2069 3140 4438 6413 8046 9758
0754 2083 3147 4565 6525 8257 9818
0884 2101 3329 4774 6752 8686 9855
0949 2117 3515 4892 6782 8761 9920
1011 2178 3765 4897 6944 8817
1196 2183 3769 5031 6996 8955
1529 2190 3814 5780 7156 9087
1565 2196 4018 5812 7281 9185
1569 2347 4095 5860 7392 9204

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/06/24

DAY - THANGAM SERIES Dr No:244
1st Prize Rs.100000/- 343738
2nd Prize Rs.7000/- 01204
3rd Prize Rs.3500/-
12379 17416 23899 24860 26317
51540 69795 76500 77287 92756
4th Prize Rs.200/-
1359 1919 4159 5416 6492 7744 8021
8512 8629 9325
5th Prize Rs.100/-
0611 1390 2669 3280 3303 3915 5076
5652 6273 7281
6th Prize Rs.50/-
0030 1209 3574 4959 6580 7759 9395
0186 1297 3603 5241 6657 7879 9398
0218 1304 3688 5433 6723 8019 9516
0318 1578 3696 5552 6861 8055 9554
0326 1682 3817 5557 6982 8431 9635
0413 1751 3846 5633 6997 8655 9703
0479 1779 3869 5769 7117 8761 9730
0527 2065 3890 5822 7192 8885 9808
0556 2613 4350 5920 7209 8957 9949
0688 2940 4364 5937 7243 8972 9977
0726 2947 4667 6011 7306 9140
0772 3096 4813 6085 7358 9182
0805 3246 4819 6286 7459 9225
0977 3292 4840 6307 7711 9346
1047 3478 4884 6416 7748 9360

DAY - VAIRAM SERIES Dr No:103
1st Prize Rs.50000/- 831826
2nd Prize Rs.7000/- 58359
3rd Prize Rs.3500/-
11510 13342 24153 29137 36017
56870 59954 60685 74573 84481
4th Prize Rs.200/-
0447 0468 1709 1958 3123 4117 5721
6887 7587 7780
5th Prize Rs.100/-
0018 0488 3052 3190 3663 4721 4820
4822 8032 9798
6th Prize Rs.50/-
0228 2264 4430 5650 7126 8425 9536
0397 2395 4483 5655 7267 8429 9551
0567 2571 4581 5828 7269 8445 9574
0632 2700 4609 5902 7339 8503 9648
0761 3083 4643 6011 7486 8531 9651
1029 3171 4843 6052 7503 8582 9793
1053 3188 4846 6094 7682 8688 9838
1090 3285 5014 6111 7849 8696 9890
1142 3539 5329 6365 7877 8700 9905
1188 3680 5388 6474 8117 8735 9916
1263 3724 5390 6499 8139 8818
1284 3864 5431 6614 8224 8975
1294 3950 5451 6839 8320 8996
1437 4217 5618 6970 8349 9126
1520 4275 5620 7075 8419 9214

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/06/24

DAY - NALLANERAM SERIES Dr No:244
1st Prize Rs.50000/- 173342
2nd Prize Rs.7000/- 98061
3rd Prize Rs.3500/-
04557 08243 42032 44041 44614
55999 70942 85313 87511 89980
4th Prize Rs.200/-
1908 3200 5198 5208 5428 6552 6851
7347 8009 8381
5th Prize Rs.100/-
1166 1194 1299 2284 2693 5316 7129
7244 7572 7848
6th Prize Rs.50/-
0028 1550 2940 4211 5308 7209 8445
0041 1594 3116 4373 5435 7263 8817
0058 1796 3209 4374 5440 7346 8837
0260 1866 3331 4496 5568 7360 8894
0457 1918 3339 4521 5804 7513 9012
0494 2113 3459 4605 6219 7517 9035
0589 2426 3573 4668 6261 7540 9231
0606 2490 3633 4775 6359 7799 9237
0619 2514 3645 4911 6361 7810 9361
0801 2516 3670 4965 6608 7843 9524
0834 2586 3694 5003 6626 7885
0932 2786 3749 5065 6628 7900
1160 2790 3790 5161 6701 7934
1342 2813 3897 5229 7011 8145
1414 2824 4171 5271 7115 8371

DAY - MANI SERIES Dr No:103
1st Prize Rs.50000/- 218500
2nd Prize Rs.7000/- 34812
3rd Prize Rs.3500/-
00718 30102 37291 38176 45384
46944 51475 69027 73163 76068
4th Prize Rs.200/-
0892 2634 3604 3864 4326 4934 5627
7111 7758 9774
5th Prize Rs.100/-
0088 1378 1633 2527 2535 2552 4315
5552 8896 9718
6th Prize Rs.50/-
0008 1292 2783 5551 6679 7820 9202
0176 1297 3026 5658 6811 8066 9217
0601 1319 3494 5659 6838 8188 9257
0662 1555 4212 5683 6840 8227 9301
0785 1655 4225 5749 6925 8266 9371
0794 1734 4582 5797 6937 8362 9591
0852 1860 4745 5806 7030 8398 9652
0878 1889 4765 5823 7097 8462 9687
0913 2001 4780 5919 7335 8540 9801
0947 2174 5056 5937 7420 8865 9899
0981 2219 5079 6051 7422 8948
1010 2263 5087 6139 7520 9050
1108 2305 5118 6455 7540 9069
1117 2592 5128 6596 7564 9074
1126 2647 5350 6666 7713 9190

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/06/24

DAY - KUMARAN SERIES Dr No:244
1st Prize Rs.50000/- 149430
2nd Prize Rs.7000/- 84930
3rd Prize Rs.3500/-
10977 36330 46285 55388 69576
78013 86797 87871 94311 96711
4th Prize Rs.200/-
0170 1252 5165 5863 6441 7310 7808
8705 9108 9119
5th Prize Rs.100/-
0240 1999 2755 2933 3852 6093 6569
7874 9770 9774
6th Prize Rs.50/-
0102 2065 3199 4464 5687 7031 8224
0231 2068 3458 4480 5758 7266 8269
0298 2251 3501 4594 5799 7432 8589
0348 2271 3545 4759 5818 7461 8678
0391 2339 3573 4776 5881 7476 8767
0417 2365 3665 4808 5894 7479 9165
0534 2393 3692 4845 5954 7504 9357
0627 2565 3777 4893 6014 7525 9811
1023 2606 3815 4953 6015 7904 9885
1143 2643 4065 5082 6236 7973 9949
1162 2730 4102 5227 6306 8000
1283 2760 4212 5263 6371 8100
1543 2791 4310 5331 6422 8116
1872 2801 4325 5538 6722 8161
1911 3150 4428 5658 6870 8169

DAY - VISHNU SERIES Dr No:244
1st Prize Rs.50000/- 837183
2nd Prize Rs.7000/- 52741
3rd Prize Rs.3500/-
27630 53904 64437 65336 71995
72376 86360 89735 92869 99678
4th Prize Rs.200/-
1062 1275 3235 3848 4445 6032 6508
8950 9586 9673
5th Prize Rs.100/-
0130 1021 1913 2734 2890 3601 5425
6187 6561 8375
6th Prize Rs.50/-
0023 1630 3970 5938 6790 8053 8939
0100 1669 3997 5955 6819 8088 9011
0200 1925 4210 6013 6946 8243 9033
0219 2047 4406 6076 7056 8488 9177
0325 2311 4480 6143 7184 8515 9220
0327 2614 4545 6263 7361 8549 9230
0672 2624 4746 6332 7384 8581 9355
0709 2667 4832 6356 7542 8630 9580
0813 2811 5029 6358 7557 8680 9818
1009 2930 5128 6512 7562 8727 9894
1015 2943 5233 6524 7667 8764
1227 3032 5350 6565 7755 8774
1445 3310 5572 6598 7840 8800
1481 3391 5720 6628 7860 8864
1535 3565 5910 6682 8000 8865

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/06/24

SWARNALAXMI SERIES Dr No:244
1st Prize Rs.50000/- 454409
2nd Prize Rs.7000/- 65525
3rd Prize Rs.3500/-
19246 19975 21729 32957 43735
54136 54803 76341 87530 98410
4th Prize Rs.200/-
1431 1628 1757 4150 5247 7211 7356
8097 8875 9929
5th Prize Rs.100/-
0080 1668 1808 1976 2860 3788 4833
5592 6749 7240
6th Prize Rs.50/-
0015 1588 3305 5481 6622 8488 9516
0151 1661 3323 5550 6765 8552 9585
0311 1798 3430 5572 7242 8639 9608
0321 1890 3454 5698 7260 8781 9652
0348 1940 3590 5738 7432 8814 9675
0448 2370 3749 5840 7441 9085 9760
0508 2808 3891 5853 7578 9097 9822
0575 2839 4133 5916 7772 9137 9824
0689 2912 4289 5917 7776 9162 9896
0832 2940 4354 6188 7876 9168 9942
0981 3112 4493 6221 8176 9251
1065 3133 4516 6432 8180 9310
1083 3149 4559 6509 8187 9391
1088 3184 5103 6610 8223 9393
1261 3300 5393 6613 8246 9495

DAY - LION SERIES Dr No:103
1st Prize Rs.50000/- 742806
2nd Prize Rs.7000/- 97743
3rd Prize Rs.3500/-
18105 18927 29718 31249 31905
42457 53561 64576 75236 86734
4th Prize Rs.200/-
0436 1158 1481 1980 2363 5155 5428
7382 7420 7601
5th Prize Rs.100/-
0037 0102 0368 1534 2563 6276 8544
9277 9477 9852
6th Prize Rs.50/-
0121 2458 4359 5470 6937 8076 9206
0165 2561 4416 5744 7094 8197 9383
0206 2664 4434 5772 7128 8448 9389
0305 2768 4489 6179 7191 8453 9597
0342 2922 4600 6263 7406 8467 9667
0709 2993 4659 6295 7410 8640 9846
0781 3100 4746 6318 7460 8645 9874
0797 3106 4844 6380 7485 8674 9932
1122 3385 4892 6425 7509 8685 9961
1383 3447 4949 6494 7521 8713 9972
1771 3675 4961 6567 7524 8718
2026 3918 5134 6573 7537 8800
2095 4031 5401 6705 7582 8929
2286 4225 5434 6722 7708 9050
2437 4240 5468 6880 7910 9106



అమరావతికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టు రూ.లక్ష విరాళంగా చెక్కులను సిఎం చంద్రబాబుకు అందజేసిన వైష్ణవి, కుటుంబ సభ్యులు

# అమరావతి బ్రాండ్ అంబాసిడర్‌గా వైష్ణవి

### రాజధాని నిర్మాణానికి రూ.25లక్షలు, పోలవరం కోసం రూ.లక్ష విరాళం

### పొలం అమ్మి విరాళం ఇచ్చిన వైష్ణవి స్ఫూర్తికి సిఎం చంద్రబాబు అభినందన

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించింది. ఏలూరు జిల్లా ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు నివాసంలో ఆయన్ని కలిసి ఈమేరకు విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ.25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ.లక్ష చొప్పున విరాళం ఇస్తూ సిఎం చంద్రబాబుకు చెక్కలు అందజేశారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ.25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ.లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్టు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం. రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికిన తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్టు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వటం గొప్ప విషయం అని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న వైష్ణవి. తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వటం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటియువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు.

ఎటువంటి లాభాపేక్షలేకుండా, ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటిన వైష్ణవిని సిఎం శాలువాతో సత్కరించారు. స్ఫూర్తిదాయకంగా నిలిచిన వైష్ణవిని సిఎం అమరావతికి బ్రాండ్‌అంబాసిడర్‌గా నియమిస్తున్నట్టు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజీలో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతోంది. ఈసందర్భంగా వైష్ణవితోపాటు ఆమె తండ్రి అంబుల మనోజ్‌ను సిఎం చంద్రబాబు అభినందించారు.

### ఎపిఎస్‌బిసిఎల్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి

# నివాసంలో సిఐడి సోదాలు

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలో కీలక పాత్రధారిగా అభియోగాలు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌బిసిఎల్) మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవ రెడ్డి పై సీఐడీ ఉచ్చు బిగిస్తోంది. గుంటూరు జిల్లా కుంచనపల్లిలోని ఆయన విల్లాలో సీఐడీ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించి పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదలైన వెంటనే వాసుదేవరెడ్డి తన విల్లాకు తాళాలు వేసేసి హైదరాబాద్ వెళ్లిపోయారు. ఆ తాళాలు పగుల గొట్టి సోదాలు నిర్వహించేందుకు న్యాయస్థానం నుంచి సీఐడీ అధికరులు అనుమతి పొందారు. ఆ తర్వాత వేరే తాళాలు దొరకడంతో విల్లా తలుపులు తెరచి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ నానక్‌రాంగూడలో వాసుదేవరెడ్డి నివసించే విల్లాలోనూ ఇప్పటికే సీఐడీ బృందాలు తనిఖీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి చోరీ చేశారన్న ఫిర్యాదుపై ఆధారాల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర అభియోగాలతో ఈ నెల 6న కేసు నమోదైంది. అందులో భాగంగా ఈ సోదాలు జరుగుతున్నాయి. వాసుదేరెడ్డి గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏపీఎస్‌బీసీఎల్ ఎండీతో పాటు..డిస్టిలరీ, బ్రూవరీస్ విభాగం కమిషనర్‌గా కూడా కొనసాగారు. వైకాపా అధికారం చేపట్టినవెంటనేఇతరులయాజ మాన్యంలో ఉన్న డిస్టిలరీలను అప్పటి ప్రభు త్వంలో కీలకంగా వ్యవహరించిన నేతలకు వాసుదేవరెడ్డి కీలకంగా వ్యవహరించారన్న ఫిర్యాదులున్నాయి. ఆయాడిస్టిలరీల్లో తమ బ్రాండ్లు తయారీకి అనుమతులివ్వడంతో పాటు ఇతర అక్రమాలకు పాల్పడ్డారన్న విమర్శలున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 23-06-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.3.26,
పూర్వాషాఢ సా.5.03,
వర్జ్యం రా.12.40-2.11,
దు.సా.5.03-5.56,
శుభసమయం : ఉ.11.30-12.00,
సా.6.50-7.20
రాహుకాలం : సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** శ్రమాధికం. పనులలో ఎదురైనా ఆటంకాలు తొలగుతాయి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం.

**మిథునం:** అనుకోని అవకాశాలు మీ దగ్గరకు వస్తాయి. ముఖ్యవ్యక్తులను కలిసి సహాయం పొందుతారు.

**కర్కాటకం :** పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు ఫలిస్తాయి.

**సింహం:** ఇంటర్వ్యూలలో తొందరపాటు వద్దు. వృత్తి వ్యాపారాలలో సమస్యలు ఎదురై చికాకులు పెట్టిన అధిగమిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** కొత్త వ్యాపారాలు ప్రారంభించి విజయవంతంగా పూర్తి చేస్తారు. పోటీ పరిక్షలలో విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** బంధువుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది. నూతన వస్తుకొనుగోలు

**మకరం:** ఆర్థిక పరిస్థితి అంతత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.


**కుంభం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మీనం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోరాటమే అయ్యన్న ప్రస్థానం

- ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి
- 25వ యేట అసెంబ్లీలో అడుగు
- పిన్న వయస్సులోనే మంత్రిగా బాధ్యతలు
- విలువలు కలిగిన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్
- 40యేళ్ల నుంచి ఒకే పార్టీ.. ఒకే నియోజకవర్గం
- ఎమ్మెల్యే, ఎంపి, మంత్రిగా ఏపి రాజకీయాల్లో అయ్యన్న తనదైన ముద్ర
- నేడు స్పీకర్‌గా మరో రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం



**సచివాలయం,జూన్ 22,ప్రభాతవార్త :** చింతకాయల అయ్యన్న పాత్రుడు...రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కరలేని పేరు. 66ఏళ్ళ వయస్సులోనూ టిడిపి ఫైర్ బ్రాండ్‌గా తనకంటూ ఓ ఇమేజ్ సృష్టించుకున్నారు. కష్టమొచ్చిన ప్రతిసారీ నేనున్నాంటూ పార్టీకి అండగా ఉంటూ కరడుగట్టిన పసుపు యోధుడిగా పేరుగాంచారు. ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్నపాత్రులు ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సీనియర్ నాయకుల్లో ఒకరిగా చలామణి అవుతున్నారు. 40ఏళ్ళకు పైబడి రాజకీయాల్లో కొనసాగుతున్న అయ్యన్న పాత్రుడు అవినీతి మచ్చ ఎరుగని నేతగా గుర్తింపుపొందారు. యువకునిగా రాజకీయ పోరాటం ప్రారంభించిన అయ్యన్న ఆరవై ఏళ్ళు నిండినా అదే స్పూర్తి సాగిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేగా, ఎంపిగా, మంత్రిగా ప్రజాసేవలో తలమునకలైన అయ్యన్న పాత్రుడు నేడుఏపి అసెంబ్లీ స్పీకర్‌గా మరో ఉన్నతస్థానంలో ఆశీనులు కానున్నారు.

**- చిన్న వయస్సులో ఎమ్మెల్యేగా..**

యువత రాజకీయాల్లోకి 1983లో ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. ఆ పిలుపుతో చింతకాయల అయ్యన్న పాత్రుడు రాజకీయ రంగ ప్రవేశం చేశారు. నర్సీపట్నం నుంచి తెలుగుదేశం తరపున బరిలోనిలిచి విజయం సాధించారు. 25ఏళ్ళ వయసులో అసెంబ్లీలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీలో అడుగుపెట్టిన అతిపిన్న వయస్కునిగా గుర్తింపు పొందారు. ఆనాటి నుంచి చింతకాయల అయ్యన్నపాత్రుడు రాజకీయ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతూ వస్తుంది. ఆ తర్వాత 1985, 1994, 1999, 2004, 2009, 2014, 2024ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1996లో అనకాపల్లి ఎంపిగా గెలిపించారు.

**పిన్న వయస్సులో మంత్రిగా..**

ఎమ్మెల్యేగానే కాకుండా పిన్న వయస్సులో మంత్రిగా నియిమితులై అయ్యన్నపాత్రుడు చరిత్ర సృష్టించారు. 1985లో రెండో పర్యాయం ఎన్టీఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయ్యన్న మంత్రిగా నియమితులయ్యారు. రోడ్డు, భవనాల శాఖమంత్రిగా చిన్న వయస్సులో భాధ్యతలు చేపట్ని ఆయ్యన్న పాలనలో తనదైన ముద్రవేసి, ఎన్టీఆర్‌కు అభిమాన పాత్రుడయ్యారు. 1994లో ఏర్పాటైన ఎన్టీఆర్ ప్రభుత్వం మరోసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కెబినెట్‌లో పనిచేసే అరుదైన అవకాశం లభించిన వారిలో అయ్యన్న ఒకరు. 1985, 1994ఎన్టీఆర్ ప్రభుత్వంలో అయ్యాన్న పాత్రుడు మంత్రి బాధ్యతలు నిర్వహించారు. ఈ రెండు పర్యాయాలు ఆయన రోడ్డు, భవనాల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1995, 1999, 2014లో ఏర్పాటైన చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో అయ్యన్న పాత్రుడు కీలకశాఖలు నిర్వహించారు. రోడ్లు భవనాల శాఖ, అటవీ శాఖ, పంచాయతీ రాజ్ శాఖమంత్రిగా చంద్రబాబు ప్రభుత వ్యంలో ఆయ్యన్న బాధ్యతలు నిర్వర్తించారు.

**ఒకే నియోజకవర్గం.. ఒకే పార్టీ**

విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్న వారిలో అయ్యన్న పాత్రుడు ముందుంటారు. ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్న 40ఏళ్ళకు పైబడి తన భుజంపైన ఉన్న పసుపు కండువాను, భూజానికెత్తిని జెండాను తొలగించలేదు. కన్నతల్లి లాంటి టిడిపి వీడిపోలేదు, టిడిపి కరడుగట్టిన కార్యకర్తగా అయ్యన్న పార్టీ అభ్యున్నతిలో కీలకపాత్ర పోషిస్తూ వస్తున్నారు. పార్టీలాగే ఒకేనియోజకవర్గాన్ని నమ్ముకుంటూ రాజకీయాలు చేస్తున్నారు. మొదటి సారిగా 1983ఎన్నికల్లో నర్సీపట్నం నుంచి టిడిపి తరపున బరిలో నిలిచారు. ఆనాటి నుంచి నేటి వరకు అదే నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో దిగుతూ వచ్చారు. ముఖ్యంగా 2004ఎన్నికల్లో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హవాను తట్టుకొని నర్సిపట్నం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించి అయ్యన్న శహభాష్ అనిపించుకున్నారు. 1983లోరాజకీయల్లోకి వచ్చిన నాటి నుంచి అయ్యన్న సొంత నియోజకవర్గం నర్సీపట్నం నుంచే ఎన్నికల్లో పోటీచేస్తూ వచ్చారు. 1983నుంచి నేటి వరకు జరిగిన 10ఎన్నికల్లో నర్సీపట్నం నుంచే అయ్యన్న పోటీ చేశారు.

**పార్టీకోసం మంత్రి పదవి త్యాగం**

ఆది నుంచి పార్టీ విధేయునిగా చింతకాయల అయ్యన్నపాత్రుడు గుర్తింపు పొందారు. పార్టీకోసం ఎంతటి త్యాగానికైనా అయ్యన్న వెనుకాడరు. 1994లో చంద్రబాబు ప్రభుత్వం రోడ్లు, భవనాల శాఖమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 1996లో జరిగిన 11వ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదేశానుసారం అనకాపల్లి పార్లమెంట్ నుంచి టీడిపి తరపున పోటీచేశారు. పార్టీ కోసం మంత్రి పదవిని తృణప్రాయంగా త్యాగంచేసి ఆనాటి ఎన్నికల్లో బరిలో నిలిచి విజయం సాధించారు. టిడిపి కరుడుగట్టిన కార్యకర్తగా అయ్యన్న పాత్రుడు పార్టీ కష్టకాలంలో ఉన్నప్రతిసారి ముందువరుసలో నిల్చొని పార్టీ అభ్యున్నతికి తనవంతు పాత్ర పోషించారు.



## పేరు మారినా ఆలోచన మారలేదు!

**- తండ్రి ముద్రగడ పద్మనాభ రెడ్డిపై కుమార్తె విమర్శ**
**- జగన్‌ను ప్రశ్నంచని తన తండ్రికి పవన్‌ను ప్రశ్నించే అర్హత ఉందా అని నిలదీత - శేష జీవితంలో ఇంటికి పరిమితమై విశ్రాంతి తీసుకోవాలని సలహా**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 22, ప్రభాతవార్త :** తన తండ్రి పేరు మార్పుపై ముద్రగడ పద్మనాభరెడ్డి కుమార్తె క్రాంతి తాజాగా స్పందించారు. మా తండ్రి ముద్రగడ పద్మనాభం ఇటీవల తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకున్నారు. ఆయన ఆలోచనా విధానం మాత్రం మార్చు కోక పోవడం ఆందోళనగా ఉందని ఎక్స్ వేదికగా ఆమె పేర్కొన్నారు. మాజీ మంత్రి ముద్రగడ ఇటీవల జనసేనాని పవన్ కళ్యాణ్‌పై సవాలు విసిరి ఓటమి చెందిన నేపథ్యంలో తన పేరు మార్చుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా క్రాంతి స్పందిస్తూ మాజీ సీఎం జగన్ మోహనరెడ్డిని ఎప్పుడూ ప్రశ్నించని తన తండ్రికి పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించే అర్హత ఉందా అని నిలదీశారు. పేరు మార్చుకున్నాక కాపుల గురించి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి ఆయనకు ఎందుకని ప్రశ్నించారు. సమాజానికి ఏం చేయాలో పవన్ కళ్యాణ్‌కు స్పష్టత ఉందన్నారు. తన తండ్రికి మాత్రమే లేదని అనిపిస్తోందన్నారు. శేష జీవితాన్ని ఇంటికే పరిమితం చేసి విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇస్తున్నానని, మరో దఫా పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే గట్టిగా ప్రతిఘటిస్తానని క్రాంతి స్పష్టం చేశారు.

# తిరుపతిలో పోలీస్ కమిషనరేట్ ప్రతిపాదనలు

## - నూతన ప్రభుత్వంపై ఆశలు!



**తిరుపతి,జూన్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతినిత్యం లక్షమంది భక్తులతో.....ప్రముఖుల సందర్శనలతో బాటు ఆరులక్షలకుపైగా చేరిన తిరుపతి నగరజనాభాతో అటు ప్రపంచప్రసిద్దిగాంచిన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రత ఇటు లక్షలాదిమంది ప్రజల రక్షణ దిశగా పోలీసుశాఖ నూతన మార్పులు చేపట్టనుంది. ఇప్పటికే తిరుపతి పుణ్యక్షేత్ర ప్రాధాన్యత దృష్ట్యా పుష్కరకాలం క్రిందట చిత్తూరుజిల్లా పోలీసువిభాగాన్ని విడదీసి తిరుపతి అర్బన్ పోలీసుజిల్లాగా ఏర్పాటుచేశారు. ఐపిఎస్ అధికారి ఎస్‌పిగా ఒకరు, ఆయనకు చేదోడువాదోడుగా ముగ్గరు అదనపు ఎస్పీల క్రింద తిరుపతి, తిరుమలతోబాటు శ్రీకాళహస్తి, రేణిగుంట, చంద్రగిరి ప్రాంతాలను అర్బన్ పోలీసు జిల్లాక్రిందకు తీసుకువచ్చారు. మొత్తం ఎనిమిది సబ్‌డివిజన్లతో తిరుపతి తూర్పు, తిరుపతి పడమర, తిరుపతి నేరవిభాగం, ట్రాఫిక్, మహిళ, రేణిగుంట, శ్రీకాళహస్తి, తిరుమలతో బాటు 20వరకు సర్కిళ్ళతో ప్రతి పోలీసుస్టేషన్‌కు ముగ్గురు, నలుగురు ఎస్‌ఐలతో 2వేలమంది వరకు పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా తిరుమలను ఒక అదనపు ఎస్పీ క్రిందకుతీసుకువచ్చి పాలన సాగిస్తున్నారు. చిత్తూరు పోలీసుజిల్లాకు సంబంధించి ఐపిఎస్ అధికారి ఎస్పీతోబాటు ఇద్దరు అదనపు ఎస్పీలు, ఐదుమంది డిఎస్పీలు చిత్తూరు. చిత్తూరు ట్రాఫిక్, పలమనేరు, పుత్తూరు, మదనపల్లి సబ్‌డివిజన్‌లు 25వరకు సర్కిళ్ళు, 70మంది వరకు ఎస్‌ఐలు, 3వేలమంది వరకు పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా శాంతి భద్రతల పరిరక్షణతోబాటు నేరాలనియంత్రణ, ప్రముఖుల భద్రత, పుణ్యక్షేత్రాల రక్షణకు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారు. ఈ రెండు పోలీసు జిల్లాలు ప్రస్తుతం అనంతపురం రేంజి క్రింద పాలనసాగిస్తున్నాయి. డిఐజి స్థాయి అధికారి పోలీసువిభాగాన్ని పర్యవేక్షిస్తుంటారు. తిరుపతి జిల్లా కేంద్రం కూడా కావడంతో తిరుపతిలో పోలీసు కమిషనరేట్ ఏర్పాటు ఆవశ్యకతను తెరపైకి తీసుకువస్తున్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి చేరాయి. 2009-10లో తిరుపతి అర్బన్ పోలీసు జిల్లాగా రూపాంతరం చెందింది. తిరుపతి భౌగోళికంగా మరింత విస్తరించి ప్రాధాన్యతపెరిగే అవకాశం వుంది. ఈ నేపద్యంలో తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నీయోజకవర్గాలు ఉన్నాయి. ఈ కారణంగా జనాభా పెరిగి భద్రత దృష్ట్యా పోలీసుశాఖ విస్తరించనుంది. ఇప్పటికే ఓ దశలో నాలుగుసంవత్సరాల క్రిందట అనంతపురంలో ఉన్న డిఐజి కార్యాలయాన్ని చిత్తూరుకు మార్పుచేయాలని అప్పట్లోనే ప్రతిపాదనలు కూడా సిద్ధమయ్యాయి. అయితే కార్యాచరణకు మాత్రం నోచుకోలేదు.

**- పెరగనున్న సర్కిళ్ళు, మారనున్న కేడర్‌లు:** తిరుపతిజిల్లాగా ఏర్పాటైన తరువాత ఎస్‌పి స్థాయి అధికారి నియమితులవుతున్నారు. అదే కమిషనరేట్ అయితే డిఐజి/ఐజి హోదా ఐపిఎస్ అధికారిని కమిషనర్‌గా నియమించి పోలీసుశాఖ పాలన సాగించాలని ప్రభుత్వం, అధికారపార్టీ ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. తిరుపతి ప్రత్యేకతతో నగరపాలకసంస్థగా మార్పుచెంది మేయర్ హోదాలో పాలన సాగుతోంది.

## డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్ ఓఎస్‌డిగా యువ ఐఎఎస్ అధికారి కృష్ణతేజ



**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ(ఓఎస్‌డీ)గా కేరళలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ ఐఏఎస్ అధికారి మైలవరపు వీఆర్ కృష్ణతేజ రానున్నారు. సాధారణంగా ఆర్‌డీఓ స్థాయి అధికారులను మంత్రులకు ఓఎస్‌డీలుగా నియమిస్తారు. అయితే పవన్‌కల్యాణ్ కోసం ఐఏఎస్ అధికారి కృష్ణతేజ నియామకానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం కేరళలోని త్రిసూర్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను డిప్యుటేషన్‌పై రాష్ట్రానికి పంపాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. సూర్ జిల్లా కలెక్టర్‌గా కృష్ణతేజ అందించిన సేవలకు గాను జాతీయ బాలల రక్షణ కమిషన్ ఆయనను పురస్కారానికి ఎంపిక చేసింది. బాలల హక్కుల రక్షణలో త్రిసూర్ జిల్లాను ఆయన దేశంలోనే అగ్రగామిగా నిలిపారు. 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన 2023 మార్చిలో కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన 609 మంది విద్యార్థులను గుర్తించి, దాతల సహకారంతో ఉన్నత చదువులకు చేయూత అందించారు. కరోనా సమయంలో భర్తలు లేని వారికి ఇళ్లు నిర్మించారు.



మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న గొట్టిపాటి రవికుమార్

## రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ దస్త్రంపై తొలి సంతకం చేశారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆయన వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ మంత్రిగా మదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా 40వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తే దస్త్రంపై తొలి సంతకం చేశారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిని దస్త్రంపై రెండో సంతకం చేశారు. అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలో వాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబందించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్‌ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు.

# 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం పూర్తి

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారం రెండవ రోజున ఎంఎల్‌ఏల ప్రమాణ స్వీకారం జరిగింది. సభలో వివిధ రాజకీయ పక్షాలకు చెందిన 175 మంది ఎంఎల్‌ఏలుతో ప్రమాణ స్వీకారాన్ని ప్రోటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేయించారు. ఆ తరువాత ఆయన నూతన స్పీకరుగా ఎన్నికయిన చింతకాయల అయ్యన్న పాత్రుడుకు అప్పగించారు. అత్యంత ఉత్సాహ భరిత వాతావరణం ఆరంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే అసెంబ్లీ సమావేశాలు నిన్న అరంభమయ్యాయి. సభలో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నారా లోకేష్, నందమూరి బాలకృష్ణ తదితరలు ప్రవేశించిన సందర్భంలో పరస్పర పలకరింపులు, ఆలింగనాలు, కరచలనాలు వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. కచ్చితంగా నిర్దేశిత సమయం ఉదయం 9.45 గంటలకు ప్రోటెం స్పీకరు గోర్లంట్ల బుచ్చయ్య సభను ప్రారంభించారు. ఆయన సభలో రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాలు వివరించారు. స్పీకరు ఎన్నిక శనివారం జరుగుతుందని, రాని ఎంఎల్‌ఏల చేత ప్రమాణస్వీకారం చేయిస్తామని ప్రకటించారు. ఆ వెంటనే తొలుత సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లతో బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తరువాత మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని ఆయన అల్ఫాబెటికల్‌గా చేయించారు. దాంతో మంత్రులు వంగలపూడి అనిత, నారా లోకేష్, నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్, నాదెండ్ల మనోహర్, టీజీ భరత్, డోలా బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత, గుమ్మడి సంధ్యారాణి, కందుల దుర్గేష్, ఎన్ఎండి ఫరూఖ్, ప్రమాణం చేసారు. మంత్రులు పొంగూరు నారాయణ. కొలుసు పార్థసారధి, ఆనం రామనారాయణరెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్, అనగాని సత్యప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, వాసంసెట్టి సుభాష్‌లతో బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయించారు. వీరంతా బుచ్చయ్య చౌదరి ఉన్న పోడియం వద్దకు వెళ్ళి ధన్యవాదాలు తెలిపారు. కొందరు ఆయనకు పాదాభివందనం చేసారు. అనంతరం కూటమి శాసనసభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారంతా సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వద్దకు వెళ్ళి ధన్యవాదాలు తెలిపారు, కూటమి శాసనసభ్యులంతో చాలా హుషారుగా సభలో కన్పించారు. మాజీ సీఎం జగన్‌తో ప్రోటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సాధారణ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. వైకాంగ్రెస్ సభ్యులంతా సభలో చివరి కూర్చీల్లో కూర్చున్నారు. తొలి రోజు 172 మంది అసెంబ్లీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు.. రేపు వీరి ప్రమాణ స్వీకారం పూర్తయిన తరువాత స్పీకరు ఎన్నిక జరుగుతుందన్నారు. ఇక ఈ శాసనసభలో తొలి రోజు 81 మంది శాసనసభ్యులుగా ఎన్నికై సభకు హాజరయ్యారు.

వీరిలో మంత్రులు పవన్ కల్యాణ్, నారా లోకేష్‌లు ఉన్నారు.

ఇక ఎంపీలుగా చేసి ఎంఎల్‌ఏలు ఎన్నికయిన వారిలో యలమంచిలి సత్యనారాయణ(సుజనా) చౌదరి. కోట్ల ప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. ఇక శుక్రవారం మధ్నాహం తరువాత సభను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రోటెం స్పీకరు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** జ్యేష్టమాసం పౌర్ణమిఘడియల్లో శనివారం రాత్రి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి తనకెంతో ఇష్టమైన గరుడునిపై విహరించారు. నిండుపౌర్ణమివేళ విశేషాభరణాలు ధరించిన మలయప్పస్వామి వాహనమండపం వద్ద గరుడునిపై వేంచేశారు. ఇక్కడ జీయంగార్లు, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణలతో స్వామివారికి కర్పూర హారతులిచ్చారు. రాత్రి 7గంటలకు వాహన మండపం వద్దనుండి గరుడవాహనం ఆలయమాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులు పుకార్లు నమ్మొద్దు ప్రత్యేకదర్శనం, లడ్డూ ధరల్లో మార్పులేదు



**తిరుమల,జూన్ 22ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్స్ వెంకన్న దర్శనంలో అమలుచేస్తున్న 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ ధరలు, లడ్డూప్రసాదం ధర తగ్గించారంటూ వస్తున్న పుకార్లను భక్తులు నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. టిటిడి ధరలను సవరించిందని పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తమని తేల్చింది. దేవుని దర్శనాల్లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశదర్శనం టిక్కెట్ ధర 200 రూపాయలుగా, 50 రూపాయలు లడ్డూ ధర 25రూపాయలు చేశారని, ప్రభుత్వం మార్పుచేసిందని వస్తున్న ప్రసారంలో వాస్తవం లేదన్నారు.

ఈ ధరలు టిటిడి సవరించిందని చేస్తున్న వార్తలు అవాస్తవమని టిటిడి పేర్కొంది. భక్తులు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేసింది.

## తిరుమలలో హోంమంత్రి అనిత

**తిరుమల,జూన్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర హోమ్‌శాఖామంత్రి వంగలపూడి అనిత శనివారం రాత్రి తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలో ఆమెకు గాయత్రినిలయం అతిధిగృహం వద్ద టిటిడి వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఓఎస్‌డి నాయక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాత్రికి ఇక్కడే బసచేసి ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకోనున్నారు. హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా తిరుమలకు రావడంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, ఎఎస్పీ విమలకుమారి, డిఎస్పీ శ్రీనివాసాచారి, సిఐలు విజయకుమార్, సత్యనారాయణ సాదర స్వాగతం పలికారు.



## వెంకన్న ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఎన్విరాన్‌మెంట్ ఫారెస్టు కార్యదర్శి లీలానందన్, శాసనమండలి ఛైర్మన్ మోషన్ రాజు, తెలంగాణా ఎంఎల్‌ఎ రామ్మోహన్‌రెడ్డి, ఎంఎల్‌సి రగోతమ్మరెడ్డి తదితరులు తిరుమలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వారాంతంలో మళ్లీ కొండ కిటకిట

**- వెంకన్న సర్వదర్శనానికి 30గంటలు**



**తిరుమల,జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. వారాంతపు కావడం, శని ఆదివారాలు సెలవు రావడంతో ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. శనివారం సాయంత్రానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని 32 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి శనివారం మధ్యాహ్నానికి 30గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రం వరకు 52వేలమంది భక్తులు మహాలఘు దర్శనం చేసుకున్నారు. భక్తులకు శ్రీవారి సేవకులు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు, పాలు, కాఫీ, టీ అందిస్తున్నారు.

## డిజిపి తిరుమలరావుని సత్కరించిన జర్నలిస్టు నాయకులు

**విజయవాడ,జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** సాహిత్యాభిమాని, కార్టూనిష్టు, ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీ శ్రీ ద్వారకా తిరుమలరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్) నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్చానికి బదులుగా వినూత్నంగా 'మాట' పై ప్రసిద్ధ కవి చిన్ని నారాయణరావు రాసిన దీర్ఘకావ్యాన్ని, నవమల్లెతీగ తాజా సంచికను డీజీపీకి అందజేశారు. డీజీపీని కలిసిన వారిలో ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ ఫడరేషన్ నాయకులు సురేష్ బాబు కుర్రా, వై.డి.ఆనంద్ వున్నారు. ద్వారకా తిరుమలరావు గారి సారధ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు విలసిల్లుతాయని ఆశిద్దామని పాత్రికేయ సంఘ నాయకులు అన్నారు.

## కనెక్ట్ ఆంధ్రాకు సిఎస్ఆర్ కింద దేవీ సీఫుడ్స్ రూ.5 కోట్ల విరాళం

**విజయవాడ జూన్ 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కనెక్ట్ ఆంధ్రాకు దేవీ సీఫుడ్స్ సంస్థ రూ.5 కోట్లు విరాళాన్ని అందించింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిమిత్తం ఈ మొత్తాన్ని అందించినట్లు తెలిపింది. రూ.5 కోట్ల విరాళానికి సంబంధించిన చెక్కును సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పోట్రు బ్రహ్మానందం సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడును కలిసి అందించారు.

# యువతి అత్యాచారం, హత్య కేసులో నిందితుల అరెస్టు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్
## - 48 గంటల్లో కేసు ఛేధించిన చీరాల రూరల్ పోలీసులు



**చీరాల, జూన్ 22, ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన చీరాల మండలం ఈపురుపాలెంలో జరిగిన మహిళ అత్యాచారం హత్య ఘటనకు సంబంధించిన నిందితులను 48 గంటల్లో అరెస్టు చేసి కేసును ఛేధించారు. చీరాల రూరల్ పోలీసులు సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక చీరాల ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో బాపట్ల జిల్లా వకుల్ జిందాల్ విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జూన్ 21న శుక్రవారం ఉదయం చీరాల రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈపురుపాలెం గ్రామంలో సీతారాంపేట వద్ద జరిగిన యువత లైంగిక దాడి ఆపై హత్య కేసును సవాలుగా తీసుకొని మా పోలీసు వారు 48 గంటల్లో కేసును ఛేధించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హతురాలు ఇంటర్ వరకు చదువుకొని ఇంటి వద్ద కుట్టు మిషన్ కుట్టుకుంటూ తన కుటుంబంను పోషిస్తూ ఉన్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం సుమారు 5.45 గంటల సమయంలో హతురాలు తన ఇంటికి దగ్గరలో ఉన్న రైలు పట్టాల సమీపానికి బహిర్భూమికి వెళ్ళగా ఎంతకి తిరిగి రాకపోవడంతో ఆమె కోసం వెతకగా నేర స్థలంలో హతురాలు చనిపోయి శరీరంపై బట్టలు లేకుండా రక్తం ముక్కుల నుండి కారుతూ కనిపించింది. గుర్తు తెలియని వారు హతురాలిని మానభంగం చేసి చంపి ఉంటారని... మంజుల కామాక్షి తీసిన రిపోర్టు మేరకు చీరాల రూరల్ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. మత్తుకు బానిసైన నిందితులు జూన్ 21ఉదయం రైల్వే ట్రాక్ సమీపంలో బహిర్భూమికి వెళ్లిన యువతిని ఇద్దరు నిందితులు బలవంతంగా చెట్ల పొదలలోకి తీసుకొని వెళ్లి నోరు మూసి బలవంతంగా అత్యాచారం చేసి అనంతరం ముఖంపై దాడి చేసి నోరు ముక్కు మూసి హత్య చేశారని, వారికి మరొక వ్యక్తి సహకరించారని ఆయన అన్నారు. ఏ1 ముద్దాయి దేవరకొండ విజయ్ మీద చీరాల రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నాయని, ఇందులో ఒకటి మర్డర్ కేసు అతనిపై రూరల్ పోలీసు స్టేషన్‌లో రౌడీషీట్ నమోదైనట్లు చెప్పారు. ఏ3 ముద్దాయి దేవరకొండ శ్రీకాంత్ మీద చీరాల రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదై ఉన్నాయి. ఇందులో ఒకటి మర్డర్ కేసు ఇంకొకటి అటెంప్ట్ మర్డర్ కేసులు నయోదై ఉన్నాయని తెలియజేశారు. ఈ కేసులలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేకు కేరళ డీఎస్పీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో యువతపై జరిగిన హత్యాచారం మరియు హత్య కేసును దర్యాప్తు సాగించి చీరాలలో నిమ్మగడ్డ సత్యనారాయణ వారి తల్లిదండ్రులు ఇతర సాక్షులను చెప్పిన సమాచారం ఆధారంగా నేర స్థలాన్ని పరిశీలించి భౌతిక సాక్షాదారులను పరిగణలోకి తీసుకొని ముద్దాయి దేవరకొండ విజయ్ దేవరకొండ శ్రీకాంత్, కారంకి మహేష్‌లను నేరం చేసినట్లు నిర్ధారించుకొని 22వ తేదీ శనివారం సాయంత్రం 7గంటలకు అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.



డయేరియా సమస్య గురించి వెలగపూడి సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

# జగ్గయ్యపేటలో యాభై మందికి డయేరియా

## బాధితులను పరామర్శించిన వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి

**జగ్గయ్యపేట, జూన్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనాలతో ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొందుతుండటం, ఇప్పటికే ముగ్గురు అనారోగ్యంతో డయేరియా లక్షణాలతో మృతి చెందటంతో గ్రామీణప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఇండోర్ స్టేడియం సమీపంలో డయేరియా లక్షణాలతో శనివారం ఉమ్మినేని రంగయ్య మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. శాంతినగర్‌లో ఒక వాచ్‌మెన్, చిల్లకల్లు గ్రామంలో ఒక రిక్షా కార్మికుడు వాంతులు, విరోచనాల కారణంగా రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. ఇప్పటి వరకు దాదాపు 50 మంది డయోరియా బారినపడినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని డయోరియా బాధితులను ఇప్పటికే కలుసుకుని ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలపై సమీక్షించారు. శనివారం వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ పద్మావతి జగ్గయ్యపేట విచ్చేసి బాధితులను కలుసుకుని వైద్యాధికారుల బృందంతో సమీక్షించారు. ఈసందర్భంగా షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు పద్మావతిని ప్రభుత్వవైద్యశాలలో కలుసుకుని తమ గ్రామంలో విస్తరించిన డయోరియా గురించి విన్నవించారు. నియోజకవర్గంలో విస్తరించిన డయేరియా సమస్యల గురించి శనివారం వెలగపూడి సచివాలయంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను కలుసకున్న టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సమస్య తీవ్రత గురించి వివరించారు. దీంతో ఈనెల 23వ తేదీన జగ్గయ్యపేటకు మంత్రి సత్యకుమార్ యాదవ్ విచ్చేస్తానని రాజగోపాల్‌కు హామీ ఇచ్చినట్లు ఎంఎల్ఏ కార్యాలయ సిబ్బంది మీడియాకు తెలిపారు. కలుషిత నీరు సేవించటం వలన డయేరియా సోకినట్లు భావిస్తున్న వైద్యాధికారులు ప్రభుత్వవైద్యశాలలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం కొందరిని విజయవాడకు తరలించారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎంఎల్ఏ రాజగోపాల్, జిల్లా వైద్యాధికారిణి సుహాసిని ప్రభుత్వవైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి అందుతున్న వైద్యసేవలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. వైద్యాధికారులు డాక్టర్ హారీష్, డాక్టర్ నోముల అనిల్‌కుమార్, సూపర్‌వైజర్ వెంకట్రావు, రమేష్ డయోరియా బాధితులకు వైద్యసేవలు కొనసాగిస్తున్నారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన షేక్ రేష్మా, జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన నాగమణి డయేరియాతో తీవ్ర అస్వస్థతతకు గురికాగా విజయవాడ గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని సమాచారం.

## పామాయిల్‌కు టన్ను రూ.15 వేలు చేయాలి

### కేంద్ర వ్యవసాయ మంత్రికి తుమ్మల లేఖ

**హైదరాబాద్,జూన్ 22, ప్రభాతవార్త:** పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కనీస హామీ ధరగా టన్నుకు 15 వేల రూపాయలు చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కేంద్రానికి ఆయన లేఖ రాశారు. ఇందుకు గాను క్రూడ్ పామాయిలన ధర కనీసం టన్నుకు లక్ష రూపాయలు ఉండేలా చూడాలన్నారు. అంతేకాకుండా ముడి పామాయిల్ ధరలు స్థిరీకరించడానికి దిగుమతి సుంకాన్ని విధించాలని సూచించారు. ప్రస్తుతం పామాయిల్ గెల ధర టన్నుకు 13,438 రూపాయలుగా ఉందని, ఇది రైతులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందన్నారు. పామాయిల్ ధరలు తగ్గిపోవడంతో ఖమ్మం జిల్లాలో పలువురు రైతులు తమ తోటలను తొలగించి, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టిసారించారని చెప్పారు. రాష్టంలో ఏడాది కాలంలో 2 లక్షల ఎకరాలను పామాయిల్ సాగు కింద తీసుకు రావడం జరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం 31 జిల్లాల్లో ఈ సాగు విస్తరణ చేపట్టేందుకు 14 కంపెనీలకు అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. అంతేకాకుండా మొక్కలు పెంచేందుకు ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 44నర్సరీలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.

# నేతగా కృష్ణదేవరాయలు

>> ఈసమావేశంలో పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన అంశాలు, అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు,ప్రాజెక్టులు, పథకాలు తీసుకువచ్చేలా కృషిచేయాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పెట్టుకుని సభ్యులందరూ వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. ఈసారి లోక్ సభలో తెలుగుదేశంకు 16 ఎంపీల బలం ఉన్నందున రాష్ట్రానికి ఎక్కువ నిదులు, మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. దేశంలోనే టాప్ 10 విశ్వవిద్యాలయాలు, అసుపత్రులు, పరిశ్రమలకు రాష్ట్రానికితీసుకొచ్చేలా కృషిచేయాలని అన్నారు. ప్రతి ఎంపి కేంద్రంలో ఒక శాఖతో , అదేశాఖతో రాష్ట్రంలో కూడా సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కేంద్ర పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ఎంపీలు పనిచేయాలని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తికి సహకరించాలని అన్నారు. వీటితోపాటుగా విభజన చట్టంలోని హామీల అమలుకు కృషిచేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంలో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున సేంద్రియ వ్యవసాయం నిర్వహించి ప్రోత్సహించామనానరు. ఉపాధి హామీ కింద గతంలో రికార్డుస్థాయిలో రాష్ట్రంలో రహదారులు నిర్మించామని, కేంద్ర పథకాలతో ఇళ్ల నిర్మాణం చేపట్టామని గుర్తుచేశారు. ఇపుడుకూడా రహదారులు, ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేకదృష్టి సారించి మరింత లబ్ది చేకూర్చేలా కృషిచేయాలన్నారు.

రాష్ట్రంలో ఉన్న జాతీయ రహదారులు, పొరుగు రాష్ట్రాలతో అనుసంధానమై ఉన్న రహదారుల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తిచేసేలా కృషిచేయాలని చంద్రబాబు సూచించారు. ఈ భేటీలో టిడిపి పార్లమెంటరీ పార్టీ నేతగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లుగా చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాదరావు, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, కోశాధికారిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,పార్లమెంట్ పార్టీ విప్‌గా గంటి హరీష్‌ను నియమించారు. ఈ భేటీలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పార్టీ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# కొట్లాటలెందుకు?

>>ఉండాలనుకోకుండా గాంభీర్యంగా ఉండాలన్నారు.సభలో వివిధ అంశాలు చర్చకు వస్తాయన్నారు.వాదోపవాదులుంటాయి.అవి స్ఫూర్తిదాయకం ఉండాలన్నారు.ఒక అంశంపై చర్చ జరుగుతునే మంచి జరుగుతుందన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి స్పీకర్‌గా రావడం సంతోషంగా ఉందన్నారు.ఇన్ని దశాబ్దాల్లో ప్రజలు మీ వాడివేడి చూసారన్నారు.ఇన్నాళ్ల ప్రజలు మీ వాగ్దాటి చూసారు.ఇవాళ్టి నుంచి రాష్ట్ర ప్రజలు మీ హుందాతనం చూస్తారు. గత ప్రభుత్వం వ్యక్తిగత దూషణలతో రాష్ట్రపురోభివృద్ధిని ఆపేసింది.భాష మనసులను కలపడానికి,విడగొట్టడానికి కాదన్నారు.ఎంత జటిల సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు.రైతులు,కౌలు రైతులు,మహిళల,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చట్టసభలో చర్చ జరగాలన్నారు.పంచాయతీరాజ్ మంత్రిగా రెండు పర్యాయాలు మీరు తీసుకుని వచ్చిన సంస్కరణలపై అధ్యయనం చేస్తానన్నారు.సభలో ప్రసంగించడం తనకు ఇది మొదటి పర్యాయం,సభా గౌరవాన్ని చాలా చక్కగా నిర్వహించాలని అయ్యన్నపాత్రుడిని కోరారు.ఇక జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల నిన్న తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సభలకు హాజరైన పవన్‌కు జనసేన,టిడిపి, బిజెపి ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.ఆయన సభా ప్రాంగణంలోకి అడుగుపెడుతునూ ఒక రకమైన ఉద్విగ్నతకు లోనయ్యారు.కొద్ది సేపు తన శైలిలో మెడపై చేయివేసుకుని,ఆయన ప్రాంగణంలో నిలబడ్డారు.ఎంతో ఉత్సాహంగా ఆయన సభలోకి అడుగు పెట్టేందుకు ముందుకు అడుగులు వేసారు.అసెంబ్లీలో ఆయన చంద్రబాబుతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు,ఆయనతో ప్రోటెం స్పీకరు ప్రమాణ స్వీకారం చేయించారు.సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 70వేలకుపైగా మేజార్టీతో గెలుపుపొందారు.అసెంబ్లీలో పవన్ నేడు అడుగుపెట్టడానికి ఒక విశిష్టత ఉంది.పవన్ కల్యాణ్ టీడీపీ.బీజేపీలతో పొత్తులో భాగంగా 21 స్దానాలకు పోటీ చేసింది.ఈ స్దానాలన్నింటిని గెలుచుకున్నాయి.21 మంది ఎమ్మెల్యేలతో 21వ తేదిన అసెంబ్లీలో అడుగుపెట్టారు. పవన్ కల్యాణ్‌కు ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి హోదాతో పాటు పలు పంచాయతీరాజ్.సాంకేతిక విజ్ఞానం తదితర కీలక మంత్రిత్వశాఖలు లభించాయి,ఆయనతో పాటు జనసేన ఎంఎల్ఏలు నాదెండ్ల మనోహర్,కందుల దుర్గేష్‌కు మంత్రిపదవులు దక్కాయి. 2014 మార్చి14న జనసేన పార్టీని స్దాపిస్తున్నట్లుగా ఆ పార్టీ వ్యవస్దాపకుడు,సిని హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనసేన పార్టీని ప్రకటించారు.ఈ పార్టీ 2014 అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏకు మద్దతు ప్రకటించింది.2019లో జనసేన,వామపక్షాలు,బిఎస్పీతో కలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసింది. అయితే పవన్ గాజువాక,భీమవరం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు.తరువాత ఈ పర్యాయం ఎన్నికల్లో ఎన్డీఏ కూటమితో కలిసి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు.వాస్తవానికి కూటమి విజయంలో కీలకంగా పవన్ నిలిచారు.ఎన్నికల ప్రచారంలో ఆయన కూటమి కార్యకర్తల్లో కొత్త జోష్ నిలిపారు.చంద్రబాబును స్కిల్ స్కామ్‌లో అరెస్ట్ చేసినప్పుడు ఆయన మొత్తం జనసేన,టీడీపీ క్యాడర్‌లో సమరోత్సాహాన్ని కలిగించారు. పిఠాపురం నుంచి ఆయన అసెంబ్లీకి పోటీ చేసి, రాజకీయాల్లో కాకలు తీరిన వైకాంగ్రెస్‌పార్టీ అభ్యర్ది వంగా గీతపై ఆయన 70వేల ఓట్లుపైగా మెజార్టీతో గెలుపొందారు.అసెంబ్లీకి ఆయన అడుగుపెడుతున్న సన్నివేశం పట్ల ఆయన కుటుంబసభ్యులు ఆనందాన్ని ఉత్సాహంగా పంచుకున్నారు,ఆయన సోదరుడు నాగబాబు అసెంబ్లీ అడుగుపెట్టిన ఘటన, ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం చూస్తుంటే సంతోషంగా ఉందని ఎక్స్‌వేదికలో ట్వీట్ చేసారు.నాగబాబు గ్యాలరీలో ఉండి తమ్ముడి ప్రమాణ స్వీకారాన్ని స్వయంగా వీక్షించారు.ఇక పవన్ కల్యాణ్‌ను అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఆలింగనం చేసుకున్నారు. శాసనసభతొలిరోజున, మలిరోజున పవన్ కల్యాణ్ ఆకట్టుకున్నారు.

# పాలనను పరుగులు పెట్టించాలి

## విధులకు వన్నె తెచ్చేలా మెలగాలి
## గంజాయిపై ఉక్కుపాదం మోపాలి
## వర్షాకాలంలో అన్నిశాఖలు అప్రమత్తంగా ఉండాలి
## ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులదే
## సమీక్షా సమావేశంలో అధికారులకు సీతక్క దిశానిర్ధేశం



**మహబూబాబాద్,జూన్22,ప్రభాతవార్త:** మహబూబాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మహబూబాబాద్ జిల్లా అభివృద్ధిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడి ధరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్‌లో మంత్రికి కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీ నాయక్, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు ఘన స్వాగతం పలికారు. పంచాయతీరాజ్, విద్యా, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, రెవెన్యూ, సంక్షేమ శాఖలతో పాటు మొత్తం 14శాఖల పనితీరును సమీక్షించిన మంత్రి అధికారులకు దిశానిర్ధేశం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసినందున పాలనను పరుగులు పెట్టించాలని సూచించారు. రాజకీయ పరమైన కారణాలతో ఈ దఫా మూడు నెలల పాటు చాలా సమస్యలు పెండింగ్‌లో ఉండిపోయాయని గుర్తుచేశారు. ప్రభుత్వం అధికారులు పరుగులు పెట్టి పనిచేస్తే తప్పా సమస్యలు పరిష్కారం కావన్నారు. మహబూబాబాద్ జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ఉద్యోగులపైనే ఉందన్నారు. ఉద్యోగులుగా కాకుండా ప్రజా సేవకులుగా పనిచేస్తేనే ప్రజలు హర్షిస్తారని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు అందుతున్నందున వాటి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అధికారులకు, ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ చైర్మన్‌రామ్మోహన్‌రెడ్డి, డిఎఫ్ఓ విశాల్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సూపర్8 లో బంగ్లాపై భారత్ విజయం

## 50 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి

**న్యూయార్క్,జూన్ 22:** టి20 ప్రపంచకప్‌లో 47వ మ్యాచ్‌గా జరిగిన సూపర్8 మ్యాచ్ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తించింది. భారత్‌బంగ్లాదేశ్ జట్లమధ్య జరిగిన ఈమ్యాచ్‌లో భారత్ ఐదు వికెట్ల నష్టానికి 196 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన ఎనిమిది వికెట్ల నష్టానికి 146 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీనితో 50 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది. మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఓపెనర్లు శుభారంభం చేసారు. 21 బంతుల్లోనే 39 పరుగులు జోడించారు. అనంతరం రోహిత్‌శర్మ 11 బంతుల్లో 23పరుగులుచేసారు. తొలివికెట్‌గా క్రీజును వీడినా వన్‌డౌన్‌లో వచ్చిన రిషబ్‌పంత్ మరింతగా రెచ్చిపోయాడు. విరాట్‌కోహ్లితోకలిసి వేగంగా పరుగులుచేసాడు. ఈ టోర్నీలో ఇప్పటివరకూ చెప్పుకోదగినట్లుగా ఆడలేకపోయిన స్టార్‌బ్యాటర్ విరాట్‌కోహ్లీ 28 బంతుల్లో 37 పరుగులుచేసి టచ్‌లోకి వచ్చాడు. కోహ్లీ ఔట్ అయ్యాక క్రీజులో వచ్చిన సూర్యకుమార్ యాదవ్ విఫలం అయ్యాడు.తొలి బంతికే సిక్స్‌కొట్టిన సూర్యకుమార్ తర్వాత బంతికే పెవిలియన్‌చేరాడు. ఇక క్రీజులో ఉన్నంతసేపు బౌలర్లపై ఎదురుదాడికి దిగిన రిషబ్‌పంత్ 24 బంతుల్లో 36 పరుగులుచేసిన అనంతరం ఔట్ అయ్యాడు. తనను ఎందుకు తుదిజట్టులోకి తీసుకున్నారో నిరూపించేందుకు శివమ్‌దూబె సైతం మంచి ఇన్నింగ్స్ ఆడాడు. 24 బంతుల్లో 34 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. చివరిలో వైస్‌కెప్టెన్ హార్ధిక్ పాండ్యారెచ్చిపోయాడు. మిగిలిన బ్యాటర్లందరికంటే విధ్వంసం చేసాడు. 27 బంతుల్లో అర్ధసెంచరీచేసాడు. నాటౌట్‌గా నిలిచాడు. దీనితో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 196 పరుగులుచేసింది. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్‌హుసేన్, తంజిమ్ హసన్ షకిబ్ రెండేసి వికెట్లుతీసారు.సీనియర్ ఆల్‌రౌండర్ షాకిబ్ అల్‌హసన్ ఒక వికెట్‌తీసాడు. కాగా ఈమ్యాచ్ విజయంతో గ్రూప్‌వన్‌నుంచి దర్జాగా సెమీస్‌బెర్త్ సాధించింది. ఆంటిగ్వాలో విజయంతో బంగాదేశ్‌పై టీమిండియా విజయాలు రికార్డు 13కి పెరిగింది. కాగారోహిత్‌సేన ఈమ్యాచ్‌లో బంగ్లాను మట్టికరిపించింది. 197 పరుగులలక్ష్యఛేదనలో



బంగ్లాకు బోణీలేదు. ఓపెనర్ తంజిద్‌హసన్29 ఆడినాహార్ధిక్ ఎంట్రీతో సీన్‌మారింది. తన తొలి ఓవర్‌లోనే లిట్టన్‌దాస్‌ను పదిపరుగులవద్ద ఔట్‌చేసి మంచి బ్రేక్ ఇచ్చాడు. తర్వాతచైనామన్ కుల్దీప్‌యాదవ్ వికెట్లవేట కొనసాగించి బంగ్లాను ఒత్తిడిలోకి నెట్టాడు. వరుస ఓవర్లలో తంజిద్ తౌహిద్ హ్యదోయ్‌లను ఎల్బీగా ఔట్‌చేసి మ్యాజిక్ చూపించాడు. ఇక ఒంటరి యోధుడు కెప్టెన్ నజ్ముల్ హొసెన్ శాంటోను 40 పరుగులవద్ద ఔట్‌చేసిన బుమ్రా బంగ్లాపై మరింత వత్తిడిపెంచాడు. చివరిలో రిషద్ హొసెన్24, మహ్మదుల్లా 13లు పరుగులు తీయడంతో బంగ్లా 148కి పరిమితమై భారీ ఓటమిని తప్పించుకుంది.

# ఎకో టూరిజం అభివృద్ధికి కార్యాచరణ: మంత్రి సురేఖ

**హైదరాబాద్, జూన్ 22 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఏకో టూరిజం(ప్రకృతి పర్యాటకం) అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సమర్ధవంతమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని అటవీ, పర్యాటరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. పర్యావరణానికి, వన్యప్రాణు లకు ఏ మాత్రం హాని కలగకుండా, వాటి సహజ ఆవాసాలను పరిరక్షిస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ ఏకో టూరిజం పాలసీని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందన్నారు. శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ ఆధ్వర్యంలో అటవీశాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, పిసిసిఎఫ్ ఆర్‌ఎం డోబ్రి యాల్‌తో పాటు పిసిసిఎఫ్‌లు పర్గెయిన్, సువర్ణ, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా స్టేట్ డైరక్టర్ ఫరీదా తంపాల్, ఏకో టూరిజం డైరక్టర్ రంజిత్‌తో పాటు ఉన్నతాధికారులు శ్రీలక్ష్మి, క్షితిజ, ఇమ్రాన్‌సిద్ధి, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీదేవిరావు, శిఆశిష్‌సింగ్, నవీన్‌రెడ్డి, సిద్దార్ వి సింగ్, కృష్ణగౌడ్, రాహుల్ కె జాదవ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏకో టూరిజం అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సరికొత్తగా ఆవిష్కరించనున్నామని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 12 సర్క్యూట్‌లలో 40 ఏకో టూరిజం స్పాట్‌ను గుర్తించినట్లు తెలిపారు. అడ్వెంచర్, రిక్రీయేషన్, ఆధ్యాత్మిక, వారసత్వం, సినీ, వెడ్డింగ్, నేచర్



శనివారం సచివాలయం సమీక్ష నిర్వహించిన మంత్రి కొండా సురేఖకు మొక్కను బహూకరిస్తున్న అధికారులు

అండ్ వైల్డ్ లైఫ్ హెరిటేజ్ అండ్ కల్చర్ తదితర వాటికి ఆధారంగా మరిన్ని ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఒడిషా, కర్నాటక రాష్ట్రాలలో అమలవుతున్న వాటిని గమనించి అక్కడి పరిస్థితులను బేరిజు వేసుకుని ఇక్కడ అత్యుత్తమ ఏకో టూరిజం పాలసీకి రూపకల్పన చేయాలని ఆదేశించారు. ఏకో టూరిజం స్పాట్లను అభివృద్ధి చేసేందుకు పిపిపి పద్ధతిలో నిధులను సమీకరించాలన్నారు. రాష్ట్రంలో ప్రధాన నది అయిన గోదావరి నదీపరివాహక ప్రాంతంలోనూ, జల పాతాలు, నీటి వనరులున్న ప్రాంతాలలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏకో టూరిజంపాలసీని రూపొందించే దిశగా కన్సల్టేటివ్ కమిటీ ఒక అడుగు ముందుకు వేసిందన్నారు. ఈ సమావేశంలో క్రోడీకరించిన సమాచారాన్ని సిఎం దృష్టికి తీసుకుని పోయి విధి విధానాలు ఖరారు చేసిన తరువాత మరోసారి కన్సల్టేటివ్ కమిటీ సమావేశం అవుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# ఉప్పల్ భగాయత్‌లో శృతి మించుతున్న పోకిరీల ఆగడాలు

## ప్రేమికుల నుంచి డబ్బులు వసూలు : ఐదుగురి రిమాండ్

**హైదరాబాద్ (ఉప్పల్), జూన్ 22 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్‌లో పోకిరీల అగడాలు శృతి మించుతున్నాయి. సుమారు 870 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ లేఅవుట్‌లో చాలా ప్లాట్‌లలో ఖాళీ స్థలాలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్దంగా ఇక్కడ అనేక హోటల్స్, ఇతర వ్యాపార సంస్థలు ఏర్పాటు చేశారు. అయితే దీనిని అదునుగా తీసుకుని కొందరు పోకిరీలు రాత్రి వేళ ఇక్కడికి వచ్చే జంటలు, ఇతరులను బెదిరించి డబ్బులు వసూలు చేసినట్లు గత కొద్ది రోజులుగా ఫిర్యాదులు ఉన్నాయి. సిఐ ఎలక్షన్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో ఈనెల 16వ తేది రాత్రి నగరంలోని కొండాపూర్‌కు చెందిన ఒక జంట కారులో వచ్చి భగాయత్‌లో కామకలాపాలు చేస్తుండగా పీర్జాదిగూడకు చెందిన అమర్, మారుతీ, సాయిచరణ్, శేషావలీ, ఉదయ్ అనే వ్యక్తులు వీడియోలు తీసి వారిని బెదిరించినట్లు సమాచారం. ఐదుగురు యువకులు వీరిని బెదిరించి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. దీంతో కారులో వచ్చిన జంట వెంటనే 100కు ఫిర్యాదు చేయగా వీరిని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. కాగా కేసు విచారణ చేస్తున్న ఎస్ఐ శంకర్ ఇరువర్గాలకు రాజీ పడుతామని చెప్పడంతో మరుసటి రోజు రమ్మని పంపించినట్లు తెలిసింది. ఈ కేసులో ఓ కార్పొరేటర్ సోదరుడు మధ్యవర్తిగా ఉండి జంటకు, నిందితులకు మధ్య రాజీ కుదిర్చేం దుకు ప్రయత్నించినట్లు సమాచారం. కాగా నిందితులు తీసిన వీడియోలు డిలీట్ చేసేందుకు డబ్బులు డిమాండ్ చేయడంతో పోలీసులు ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి ఈనెల 19వ తేదిన అదుపులోకి తీసుకుని పిటీ కేసు పెట్టి రిమాండ్ చేశారు. ఇదే క్రమంలో నిందితుల నుంచిఎస్ఐ పేరు చెప్పి సంతోష్, శివ అనే మధ్యవర్తులు రూ.2లక్షల 70వేలు వసూలు చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు. విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు రావడంతో విచారణకు ఆదేశించారు. ఉప్పల్ భగాయత్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ శంకర్‌ను డిసిపి ఆఫీసుకు అటాచ్ చేసినట్లు మల్కాజిగిరి ఎసిపి చక్రపాణి తెలిపారు. నిందితుల నుంచి మధ్యవర్తులు డబ్బులు వసూలు చేసినట్లు చెబుతున్నారని, ఎస్ఐ పాత్ర గురించి విచారణ చేస్తున్నారని పోలీసులు తెలిపారు. గతంలో ఉప్పల్ భగాయత్‌లో ఒక రౌడీషీటర్ కత్తితో గాయపర్చుకున్న కేసుతోపాటు, ఉప్పల్ ఆదిత్య ఆసుపత్రి వద్ద ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ ప్రజల నుంచి డబ్బులు సేకరించి పరారీ అయిన కేసులో కూడా పోలీసులపై ఆరోపణలు ఉన్నాయి.

# కేంద్రానికి రూ.6,959 కోట్ల ఎస్‌బిఐ డివిడెండ్

**హైదరాబాద్, జూన్ 22, ప్రభాతవార్త:** దేశ బ్యాంకింగ్ రంగ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిడెండ్ కింద కేంద్రానికి భారీ మొత్తంలో 6,959.29 కోట్ల రూపాయలను చెల్లించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఈ మొత్తానికి గాను చెక్కును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్‌కుమార్ ఖారా అందించారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బిఐ కేంద్ర ప్రభుత్వానికి 5,740 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను చెల్లించింది. దీంతో దాని కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించడం విశేషం.
కాగా ఎస్‌బిఐతో పాటు,
ఈ ఏడాది మార్చి నెలాఖరుతో ముగిసిన ఆర్థిక సంవత్స రానికి
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర 857.16 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించింది.

# నీట్ లీకేజి సూత్రధారి సంజీవ్ ముఖియా






## పరారీలో ఉన్న ముఖియా కోసం ప్రత్యేక బృందాల గాలింపు

### బాయ్స్ హాస్టల్‌నుంచే మొత్తం లీకేజి వ్యవహారం

**పాట్నా,జూన్ 22:** నీట్‌ప్రశ్నాపత్రాల లీకేజిలో ప్రధానసూత్రధారి బీహార్‌లోని షాపూర్‌కు చెందిన సంజీవ్ ముఖియా పరారీలో ఉన్నాడు. వైద్యవిద్యాకోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన నీట్ యుజి ప్రవేశపరీక్ష ఎన్టీయే నిర్వహించింది. పరీక్ష నిర్వహణకు ముందు పేపర్ లీకేజి కావడం దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున దుమారమే చెలరేగింది. ఈ పేపర్ లీకేజి మొత్తం పాట్నాలోని ఒక బాలుర హాస్టల్ కేంద్రంగా జరిగిందని తేల్చారు. నాలుగో తేదీనే లీకేజి మాస్టర్‌మైండ్ బీహార్ నూర్స రాయ్‌లోని నలందా ఉద్యానవన కళాశాల టెక్నికల్ అసిస్టెంట్ సంజీవ్‌ముఖియా బాయ్స్ హాస్టల్‌లో నీట్‌రాసే 25 మంది విద్యార్థులకు వసతి కల్పించాడు. సంజీవ్‌ముఖియా నీట్ ప్రశ్నాపత్రం, జవాబుల పత్రాన్ని అదే హాస్టల్‌లో విద్యార్థులకు అందించాడని సమాచారం. ఇందుకోసం ఆ హాస్టల్‌ను ప్రభాత్‌రంజన్ అనే వ్యక్తినుంచి తీసుకున్నాడు. బీహార్‌పోలీసుల ఆర్థికనేరాల విభాగం ప్రభాత్ రంజన్‌ను కూడా ప్రశ్నించింది. రంజన్ నీట్‌పేపర్లను ప్రొఫెసర్ నుంచి తీసుకుని సంజీవ్‌ముఖియాకు వచ్చినట్లు తేలింది. పరీక్షకు ముందురోజేపేపర్లు విద్యార్థులకు వచ్చినా సమయం లేకపోవడంవల్ల పూర్తిగా చదవలేదని సమాచారం.

ఇక పోలీసులు దర్యాప్తుచేస్తున్న పేపర్‌లీక్ కేసులో ముఖియాతో పరిచయం ఉన్న రవి అత్రిపేరు కూడా బయటికి వచ్చింది. ఇపుడు ముఖియా అరెస్టుకోసం పోలీస్‌బృందాలు గాలిస్తున్నాయి. ముఖ్యంగా ఈఓయూ, నలంద, గయా నవాడా జిల్లాల్లో ఎక్కువ గాలింపుజరుగుతోంది. లీకయిన పేపర్లు యూపీనుంచి జార్ఖండ్ మీదుగా బీహార్‌కు చేరినట్లు అనుమానిస్తున్నారు. జార్ఖండ్‌లో కూడా పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. నీట్ లీకేజి కేసులో ముఖియా పేరు మారుమోగింది. బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహా అనేక పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజికి సూత్రధారి అని ముఖియాను అనుమానిస్తున్నారు. పేపర్ లీకులకోసం ఒక ప్రత్యేక గ్యాంగ్‌నే ఏర్పాటుచేసాడు. సంజీవ్ కుమారుడు శివకుమార్ గతంలో బిపిఎస్ఇ పరీక్ష లీక్‌వ్యవహారంలో అరెస్టు అయ్యాడు. ఇప్పటికీ జైలులోనే ఉన్నాడు. సంజీవ్ ముఖియా భార్య మమతా దేవి గతంలో రామ్‌విలాస్ పాశ్వాన్‌కు చెందిన లోక్‌జనశక్తినుంచి పోటీచేసారు. వరుస పేపర్ లీకులతో సతమతం అవుతున్న కేంద్రం బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వపరీక్షలు, చట్టవిరుద్ధ వ్యవహారాల నిరోధక చట్టం 2024ను అమలులోకి తెచ్చారు. ఈ ప్రకారం ఎవరైనాచట్టవిరుద్ధంగా పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్‌చేసినా పరీక్షరాసేవారికి అనుచితంగా సాయంచేసినా, కంప్యూటర్ నెట్‌వర్క్‌ను ట్యాంపరింగ్‌చేసినా నకిలీపరీక్షలు నిర్వహించినా, నకిలీ ప్రవేశపరీక్ష కార్డులు జారీచేసినా నేరం కిందకు వస్తుంది. ఇందుకు బాధ్యులైనవారికి ఐదునుంచి పదేళ్లవరకూ జైలుశిక్షతోపాటు కోటిరూపాయలవరకూ జరిమానా కూడా విధించే అవకాశం ఉంది.



శనివారం రాజ్‌ఘాట్‌లో గాంధీజీ సమాధివద్ద పుష్పాంజలి ఘటిస్తున్న బంగ్లా ప్రధాని షేక్ హసీనా బేగం

## యూరిలో చొరబాటుకు యత్నం..

### ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన సైన్యం..




**శ్రీనగర్, జూన్ 22:** ఉత్తర కశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో చొరబాటు ప్రయత్నాలను భద్రతా బలగాలు తిప్పికొట్టాయి. ఉరీలోని గోహ్లాన్ ప్రాంతంలో శనివారం ఉగ్రవాదులు చొరబాటుకు ప్రయత్నించగా ఇద్దరిని భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో ఇంకా ఉగ్రవాదులు, సైన్యం మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఉగ్రవాదుల ఆచూకీ తెలియరాలేదు.

వారిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇంతకు ముందు ఈ నెల 21న భద్రతా దళాలు ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు పాకిస్తానీ ఉగ్రవాదులను హతమార్చాయి. ఇద్దరికీ లష్కరే తోయిబాతో సంబంధాలను ఉన్నట్లుగా గుర్తించారు. ఉత్తర కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచేందుకు పాక్ కుట్ర పన్నుట్లుగా గుర్తించారు. 2005 నుంచి 2015 వరకు ఈ ప్రాంతంలో ఉగ్రవాదం వ్యాపించింది. అయితే 2019లో జమ్మూకశ్మీర్ పోలీసులు ప్రచారంలో బారాముల్లా జిల్లాను ఉగ్రవాద రహితంగా ప్రకటించారు. భద్రతా సంస్థల ప్రకారం, స్థానిక ఉగ్రవాదుల కంటే పాకిస్తాన్ మూలాలు ఉన్న విదేశీ ఉగ్రవాదుల సంఖ్య ఇప్పటికీ ఎక్కువగా ఉంది. అయితే వారిని క్రమంగా నిర్మూలిస్తూ వస్తున్నారు. అమర్‌నాథ్ యాత్ర కోసం జమ్మూకశ్మీర్‌లో పారామిలిటరీ బలగాలను మోహరించారు. ఈసారి జమ్మూ జిల్లాకు 24 కంపెనీల అదనపు పారామిలిటరీ బలగాలను తరలించారు. ఇది గతేడాది కంటే అయిదు నుంచి ఆరు కంపెనీల కంటే ఎక్కు. అమర్‌నాథ్ యాత్ర మార్గం, యాత్రికుల బస స్థలాలు, లంగర్లు తదితర ప్రాంతాల్లో మోహరించడంతో పాటు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో తొలిసారిగా పారామిలిటరీ బలగాలను కేంద్రం మోహరిస్తున్నది.

### హిందూజా కుటుంబ సభ్యులు

## నలుగురికి జైలు శిక్ష!

### ఇంటి పనివాళ్లను వేధించిన కేసులో స్విట్జర్లాండ్ కోర్టు తీర్పు



**బెర్న్, జూన్ 22:** భారతీయ మూలాలున్న సంపన్న హిందూజా గ్రూప్ కుటుంబ సభ్యులు నలుగురికి స్విట్జర్లాండ్‌లోని జెనీవా కోర్టు జైలు శిక్ష విధించింది. ఇంటి పనివారికి తక్కువ వేతనాలు ఇవ్వడంతో పాటు వేధింపులకు గురిచేశారనే ఆరోపణలపై విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే తీవ్రమైన నేరారోపణను తోసిపుచ్చింది. నాలుగు నుంచి నాలుగున్నర ఏళ్ల పాటు జైలు శిక్షపడిన వారిలో ప్రకాశ్ హిందూజా, ఆయన కమల్, కుమారుడు అజయ్, కోడలు నమ్రత ఉన్నారు.

నిరక్షరాస్యులైన భారతీయులను తీసుకొచ్చి జెనీవాలోని తమ విలాసవంతమైన విల్లాలో సేవకులుగా నియమించుకున్నారని, వారి పాస్‌పోర్టులను ప్రకాశ్ హిందూజా కుటుంబం తీసేసుకుందని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. వేతనాలను స్విస్ కరెన్సీలో కాకుండా రూపాయల్లో చెల్లిస్తున్నారని, అదీ కూడా సేవకుల చేతికి ఇవ్వకుండా భారత్‌లోని వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తున్నారనితెలిపింది. రోజుకు 18 గంటలకు పైగా పనిచేయించుకోవడం, తగు విశ్రాంత సమయాన్ని ఇవ్వకపోవడం, విల్లాను వదిలి వెళ్లటానికి అనుమతించకపోవడం తదితర నేరారోపణలను మోపింది. స్విట్జర్లాండ్ చట్టాలను ఉల్లంఘించారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. తీర్పు వెలువడే సమయంలో నిందితులు నలుగురు కోర్టులో లేరు. వారి మేనేజర్ ఒకరు హాజరయ్యారు. అతనికి కోర్టు 18 నెలల జైలు శిక్ష విధించినప్పటికీ అమలు చేయకుండా నిలిపివేసింది. ఈ తీర్పును ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తామని ప్రకాశ్ హిందూజా తరఫు న్యాయవాది తెలిపారు. 2007లోనూ ఇవే తరహా నేరాలకు కోర్టు ప్రకాశ్ హిందూజాను దోషిగా తేల్చింది. రెండు దశాబ్దాల కిందట స్విస్ పౌరసత్వాన్ని పొందిన ఈ కుటుంబం పన్నులకు సంబంధించిన కేసును కూడా ఎదుర్కొంటోంది.

## అసెంబ్లీ ఎన్నికలకు మహారాష్ట్ర బిజెపి సమాయత్తం




### వరుసవెంబడి సమీక్షలతో బిజెపి నేతలు బిజీబిజీ

**ముంబయి, జూన్ 22:** రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి మహారాష్ట్ర విభాగం వరుసవెంబడి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తోంది. ముందురోజు రాత్రినుంచి సమావేశాలుప్రారంభం అయ్యాయి. శనివారం ఐదు గంటలపాటు జరిగిన సమావేశంలో ఎన్నికల ప్రచారం ప్రణాళికను ఖరారు చేసారు. 288 మంది సభ్యుల రాష్ట్ర అసెంబ్లీకి అక్టోబరులో ఎన్నికలు జరగనున్నాయి. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాషాయం పార్టీకి మహారాష్ట్రలో షాక్ తగిలింది. 23స్థానాలనుంచి తొమ్మిదికి పడిపోయింది. అధికారంలో ఉన్న మహాయుతి బిజెపి, షిండేశివసేన, అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 48 స్థానాల్లో 17స్థానాలు మాత్రమే గెలిచాయి. అదే మహావికాస్ అగాఢి ఎంవిఎ ప్రభుత్వం ఈసారి 30 స్థానాలను గెలిచింది. కాంగ్రెస్, ఎన్సీపీ, శివసేన థాకరే వర్గాలకే ఎక్కువస్థానాలు రావడంతో బిజెపి ఒక్కసారిగా ఖంగుతిన్నది. కేంద్రమంత్రి పియూష్‌గోయల్, బిజెపిప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, ముంబయి యునిట్‌చీఫ్ ఆశిష్ షేలార్,సీనియర్ నాయకులు రావ్‌సాహెబ్ దన్వే, పంకజా ముండే ఇతర కీలక నేతలు హాజరయ్యారు. అసెంబ్లీఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాలు మిత్రులతో పొత్తులపైనా చర్చలు జరిగాయి. మరోసారి కీలకసమావేశం నిర్వహించి పొత్తులు కూడా ఖరారు చేస్తారని సమావేశంలో పాల్గొన్న బిజెపి సీనియర్‌నేత ఒకరు వెల్లడించారు. బిజెపికి ప్రస్తుతం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 104 మంది ఎమ్మెల్యేలున్నారు. విభజనకుముందు శివసేన 56 స్థానాల్లోగెలిచింది.

అయితే ఉద్ధవ్‌థాకరే ఆధ్వ ర్యంలోని పార్టీ తర్వాత బిజెపితో తెగతెంపులు చేసుకుని ఎంవిఎభాగస్వామిగాచేరి థాకరే ముఖ్య మంత్రి అయ్యేందుకు వెసులుబాటు కలిగింది. అటు శివసేన, ఇటు ఎన్సీపీలో చీలికలు వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లోప్రజలు ఈ చీలిక పార్టీలకు గుణపాఠమే చెప్పారు. మొత్తంగా కలతిసి 17 స్థానాలు మాత్రమేగెలిస్తే శరద్‌పవార్ ఎన్సీపీ, థాకరే శివసేన, కాంగ్రెస్ పార్టీలు మూడు కలిసి 30 స్థానాలు గెలుచుకోవడం పార్టీకి రాజకీయంగా పెద్దషాక్ అనే చెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఈ ఓటమి పునరావృతం కాకుండా గట్టిచర్యలు తీసుకునేందుకువీలుగా ఇప్పటినుంచే ముంబయిలో బిజెపి కసరత్తులు ప్రారంభించింది.

## తిరుగు ప్రయాణంలోనూ సునీతకు తిప్పలు



**వాషింగ్టన్, జూన్ 22 :** సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా పడిన తర్వాత ఎట్టకేలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగు పెట్టారు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్. ఆమెతో పాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్‌లు ప్రయాణించిన బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక జూన్ 5న ఐఎస్ఎస్ చేరుకున్న సంగతి తెలిసిందే.ఇప్పుడు వారి తిరుగుప్రయాణానికీ సమస్యలు తలెత్తాయి. దీంతో ల్యాండింగ్ వాయిదా పడింది. 10 రోజుల మిషన్‌లో భాగంగా సునీత, విల్‌మోర్ ఈ రోదసి యాత్ర చేపట్టారు. జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావల్సి ఉండగా.. స్టార్‌లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతోభూమిపై ల్యాండింగ్‌ను వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 26న వీరు తిరుగు ప్రయాణం కానున్నట్లు నాసా ప్రకటించగా.. ఇప్పుడు మరోసారి వాయిదా పడింది. కొత్త తేదీని ఇంకా వెల్లడించలేదు. అన్నీ అనుకూలిస్తే జులై 2న వీరి రిటర్న్ జర్నీ ఉండొచ్చని నాసా అంచనా వేస్తోంది. అమెరికా అంతరిక్ష సంస్థ – నాసా వాణిజ్య కార్యక్రమంలో భాగంగా బోయింగ్ సంస్థ రూపొందించిన స్టార్‌లైనర్ ఇది. ఈ వ్యోమనౌకకు ఇదే తొలి మానవసహిత యాత్ర. ప్రయోగం సమయంలోనూ దీనికి పలు సాంకేతిక సమస్యలు తలెత్తాయి. హీలియం లీకేజీ కారణంగా గైడెన్స్– కంట్రోల్ థ్రస్టర్లలో ఇబ్బందులు ఎదురై వీరి అంతరిక్ష యానం పలుమార్లు వాయిదా పడింది. చివరకు జూన్ 5న ప్రయోగం విజయవంతంగా చేపట్టారు. అయితే, రోదసిలోకి వెళ్లిన తర్వాత కూడా కాస్త ఆలస్యంగా ఐఎస్ఎస్‌తో అనుసంధానం కాగలిగింది.

సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర, గతంలో ఆమె 2006, 2012లో ఐఎస్ఎస్ వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్క్‌లో ఓసారి మారథాన్ కూడా చేశారు. ఈ సారి అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్ చేసిన వీడియో వైరల్ అయ్యింది.

## బాల్టిమోర్ బ్రిడ్జి ఘటనలో నౌకలోని 8 మంది సిబ్బంది భారత్‌కు!

**వాషింగ్టన్, జూన్ 22:** అమెరికాలోని బాల్టిమోర్ బ్రిడ్జిని ఢీకొట్టిని కంటెయినర్ నౌకలోని భారతీయ సిబ్బందిలో 8 మంది స్వదేశం బయలుదేరారు. మీరు ఇండియా రావడానికి కోర్టు అనుమతిచ్చింది. నౌక బాల్టిమోర్ బ్రిడ్జిని ఢీకొట్టి మూడు నెలలు కావస్తోంది. నౌకలోని మొత్తం 21 మంది సిబ్బందిలో ఇంకా నలుగురు నౌకలోనే ఉన్నారని బాల్టిమోర్ మారిటైమ్ ఎక్స్చేంజ్ తెలిపింది. మిగిలిన సిబ్బంది మాత్రం బాల్టిమోర్ లోని ఓ సర్వీస్ రెస్టారెంట్‌లో ఉంచారు. నౌక బ్రిడ్జిని ఢీకొన్న ఘటనకు సంబంధించి దర్యాప్తు జరుగుతున్నందునే వీరిని ఇంకా అక్కడే ఉంచినట్లు సమాచారం. నౌకలోని 21 మంది సిబ్బందిలో 20 మంది భారతీయులే. నౌక బాల్టిమోర్ నుంచి శుక్రవారం వర్జీనియాలోని నార్‌ఫోక్ బయలుదేరింది. అక్కడి దానిని రిపేర్ చేస్తారు. ఏఈ ఏడాది మార్చిలో అమెరికా బాల్టిమోర్ ఫ్రాన్సిస్ స్కాట్‌కి బ్రిడ్జి కంటెయినర్ నౌక ఢీకొనడంతో బ్రిడ్జి కుప్పకూలింది. ఈ ఘటనలో బ్రిడ్జిపై పనిచేస్తున్న ఆరుగురు నిర్మాణ కార్మికులు మృతిచెందారు.

## జోధ్‌పూర్ మత ఘర్షణల్లో ఇద్దరు పోలీసులకు గాయాలు

### -51 మంది అరెస్ట్

**జైపూర్, జూన్ 22:** రాజస్థాన్‌లో మత ఘర్షణలు జరిగాయి. ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఒక షాపు, రెండు కార్లు, పోలీస్ వాహనానికి నిప్పుపెట్టారు. పోలీసులు లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. ఈ ఘర్షణల్లో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జోధ్‌పూర్ సుర్‌సాగర్ ప్రాంతంలోని రాజారాం సర్కిల్ సమీపంలోని ఈద్గా వద్ద కొత్తగా రెండు గేట్లను ముస్లింలు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్నది. కాగా, ఈద్గా గేట్ల ప్రారంభంపై స్థానిక హిందువులు అభ్యంతరకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత ఘర్షణలు జరిగాయి. రెండు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఉద్రిక్తతలు పెరగడంతో ఒక సమూహం స్థానిక దుకాణాన్ని తగులబెట్టింది. పోలీస్ వ్యాన్‌తో సహా రెండు కార్లను ధ్వంసం చేశారు. మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జి చేశారు. అలాగే నాలుగైదు రౌండ్ల టియర్‌గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. రాళ్ల దాడిలో ఒక పోలీస్ అధికారి, కానిస్టేబుల్ గాయపడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘర్షణకు సంబంధించి 51 మందిని అరెస్ట్ చేసినట్లు శనివారం వెల్లడించారు.

## ఉత్తరకొరియాకు చెక్‌పెడుతున్న దక్షిణకొరియా




**సియోల్, జూన్ 22:** ఉత్తరకొరియా కవ్వింపు చర్యలు, సరిహద్దుల్లో నిర్మాణాలు, తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియాలో పర్యటన వంటి అంశాలతో అప్రమత్తం అయిన దక్షిణకొరియా తనమిత్రదేశం అమెరికా సైనిక బలగాలను మోహరింపచేసింది. అమెరికాలో అత్యాధునిక అణు ఇంధన సామర్థ్యం ఉన్న విమానాల క్యారియర్‌నౌక దక్షిణకొరియా జలాల్లోకి ప్రవేశించింది. ఉత్తరకొరియా హెచ్చరికలకు ధీటుగా తమ సైనిక బలగాలకు శిక్షణ ఇచ్చేందుకుగాను యుద్ధవిమానాల వాహక నౌకను తరలించింది. యుఎస్ఎస్ థియోడోర్ రూజ్‌వెల్ట్ స్ట్రైక్‌గ్రూప్ యుద్ధనౌక జలాల్లోకి వచ్చింది. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు పరస్పరం రక్షణరంగంలో మరింతగా సాయం చేసుకునేందుకు జరిగిన ఒప్పందంపై దక్షిణ కొరియా తీవ్రంగా పరిగణించింది. తమ దేశంలోని రష్యా రాయబారిని పిలిచి ఈ ఒప్పందంపై తమ అభ్యంతరాలు, నిరసనను తెలిపింది.

ఈ ఒప్పందం తమ దేశభద్రతకు ముప్పు తెస్తుందని ఇదే జరిగితే తమ దేశం ఉక్రెయిన్‌కు ఆయుధాలను పంపిణీచేస్తుందని, రష్యా దండయాత్రను కట్టడిచేసేందుకు ఉక్రెయిన్‌కు సహకరించాల్సి ఉంటుందని స్పష్టంచేసింది. అంతే కాకుండా రష్యాతో తమ సంబంధాలను పూర్తిగా తెంచేసుకునే పరిస్థితులు వస్తాయని హెచ్చరించింది. ఈనెల మొదటివారంలోనే యుఎస్, దక్షిణకొరియా,జపాన్ దేశాల రక్షణరంగ చీఫ్‌లు సింగపూర్‌లో భేటీ అయ్యారు. వైమానిక, నావికా, సైబర్‌స్పేస్‌రంగాల్లో జరిగే దాడులను ముప్పేట ఎదుర్కొనేవిధంగా కసరత్తులు చేసేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసమే థియోడోర్ రూజ్‌వెల్ట్ వైమానిక వాహిక నౌకను తీసుకు వచ్చినట్లు చెపుతున్నారు. ఉత్తరకొరియా హెచ్చరికలను ధీటుగా ఎదుర్కొనేందుకు వీలుగా ఈ శిక్షణ కసరత్తులు ఉండాలని నిర్ణయించారు.

అమెరికాకు చెందిన కార్ల్‌విన్సన్‌దక్షిణకొరియాకు ఏడునెలలక్రితమే వచ్చింది. ఇపుడు కొత్తగా థియోడర్ రూజ్‌వెల్ట్ రావడంతో ఉత్తరకొరియాకు తమ మిత్రదేశం సైనికబలగాలతో తమ రక్షణరంగ పటిష్టతను చాటిచెప్పే ప్రయత్నాలను చేసినట్లయింది. గత ఏప్రిల్‌లోనే థియోడర్ రూజ్‌వెల్ట్ మూడు కోణాల్లో దాడులుచేసే కసరత్తుల్లో పాల్గొంది. దక్షిణకొరియా, జపాన్ నావికాదళాలతో కలిసి విన్యాసాల్లో పాల్గొంది. అదికూడా వివాదాస్పదమైన తూర్పు చైనా సముద్రంలోనే ఈవిన్యాసాలుచేసాయి. ఉత్తర కొరియా హెచ్చరికలు రానురాను మరింత మితిమీరుతుండటంతో జపాన్, అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్త యుద్ధప్రణాళికలకు సన్నద్ధం అవుతున్నాయి. ఒకవేళ ఉత్తరకొరియా అణువ్యవస్థలతో దాడులకు ఉపక్రమిస్తే తమ మిత్రదేశం దక్షిణకొరియాకు అణువ్యవస్థలతోనే బుద్ధిచెప్పేవిధంగా అమెరికాజపాన్ దేశాలు కూడా సిద్ధం అవుతున్నాయి.

### రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట చేసిన

## ప్రధాన పూజారి కన్నుమూత



**లక్నో, జూన్22:** అయోధ్యలో రామ్‌లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ట వేడుకకు ప్రధాన పూజారిగా వ్యవహరించిన ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ (86) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శనివారం తుదిశ్వాస విడిచినట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు. కాశీలో పేరొందిన పండితుల్లో ఒకరిగా గుర్తింపు పొందిన లక్ష్మీకాంత్ స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. అయితే ఆయన కుటుంబం తరతరాలుగా కాశీలోనే నివసిస్తోంది. మణికర్ణిక ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. లక్ష్మీకాంత్ మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన్ను దేశంలోని గొప్ప పండితుల్లో ఒకరిగా పేర్కొన్న ప్రధాని మోడీ కాశీవిశ్వనాథ్ ధామ్, అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని సిఎం ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. జనవరి 22న ప్రధాని మోడీ చేతులమీదుగా అయోధ్య ఆలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట జరిగిన విషయం తెలిసిందే.

## సవాళ్లు, సంక్షోభంలో ప్రపంచ దేశాలు

### ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటెరస్



**న్యూయార్క్, జూన్ 22:** ప్రపంచం తీవ్రస్థాయిలో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, ఓవైపు వివాదాలు, మరోవైపు వాతావరణ మార్పుల్లో అత్యవసర పరిస్థితులు, ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయసంక్షోభాలు పెరిగిపోయాయయని వీటిని అరికట్టేందుకు ముందు దేశాలు దృష్టిసారించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గ్యుటెరెస్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత సంక్షోభం వల్లనే దేశాల్లో దశాబ్దాలుగా జరిగిన అభివృద్ధి ప్రయోజనాలు ప్రతికూలదిశలోకి వెళుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. అనేక దేశాలు 2030 అజెండా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో కూడా సతమతం అవుతున్నాయని చెప్పారు. ఇకప్రపంచ స్థాయిలో జీవనప్రమాణాలు గతంలో ఎన్నడూలేనంతగా పెరిగిపోయాయని, ప్రతి ఏడుగురిలో ఆరుగురు అభద్రతా భావంతో ఉన్నట్లు తేలిందన్నారు. దీనివల్ల వ్యవస్థలపై నమ్మకం తగ్గుతుందని,తద్వారా అస్థిరత పెరుగుతున్నదన్నారు. ముందు ప్రజల్లో వ్యవస్థలపై నమ్మకం పెంపొందించాలని, ప్రపంచ స్థాయిలో ఇప్పటికే భవిష్యత్తుపై ఒక సదస్సును కూడా నిర్వహించామన్నారు. మానవాళి భద్రత, 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన వంటి వాటితోపాటు భూగోళంపై వాతావరణపరిరక్షణ, సమానత్వం నమ్మకాలను పెంపొందించే లక్ష్యాలతో ముందుకు పోవాల్సి ఉంటుందన్నారు. మానవాళి భద్రతకు అంతర్జాతీయ స్థాయితో పాటు సభ్యదేశాలు, అంతర్ ప్రభుత్వాల సంస్థలు, ఐక్యరాజ్యసమితి కేంద్ర కార్యాలయం మొత్తం సమిష్టికృషితో ముందుకుపోవాల్సి ఉంటుందన్నారు. జాతీయస్థాయిలో శాంతిసామరస్యం, అభివృద్ధి లక్ష్యాలతో ప్రాంతీయ సహకారం మరింతగా పెంపొందించుకోవాల్సి ఉంటుందని సమితి సభ్యదేశాల్లో ఈ కార్యాచరణ అనివార్యమని అన్నారు.

ఇక సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన ప్రస్తుతం సమస్యల్లో ఉందని, 2030నాటికి సగం కాలం పూర్తయినా ఇప్పటికీ లక్ష్యసాధనలో అనేక దేశాలు వెనుకబడే ఉన్నాయన్నారు. ఇప్పటికీ కొన్నిదేశాలు పేదరికం నిర్మూలన, ఆకలి బాధల నిర్మూలనను అధిగమించలేకపోతున్నాయన్నారు. లెబనాన్‌నుంచి ఆగ్నేయాసియాప్రాంతం మొత్తం ఆహారభద్రత, ఉపాధికల్పన, సామాజికభద్రత, మహమ్మారులనుంచి రికవరీలపై సమిష్టి కృషి జరగాల్సి ఉందన్నారు. ప్రపంచ దేశాలకు ప్రధాన సంక్షోభం ఇపుడు మానవాళి భద్రత మాత్రమేనని, సామాజికభద్రత, ఆహారభద్రత వంటి సమస్యలను అధిగమించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆంటోనియో గ్యుటరెస్ పేర్కొన్నారు.

## ఈతకొట్టి పైకిరాగానే కుప్పకూలిన బాలుడు!

**మీరట్, జూన్ 22:** స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టి పైకి వచ్చిన కొద్దిసేపటికే కుప్పకూలి పడిపోయిన యువకుడి ఉదంతం మీరట్‌లో వెలుగులోకి వచ్చింది. 17 ఏళ్ల శివల్కాస్‌కు చెందిన యువకుడు స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకొట్టేందుకు వచ్చాడు. కొద్దిసేపు ఈతకొట్టి స్విమ్మింగ్‌పైల్ గట్టుపైకి వస్తుండగానే కుప్పకూలిపడిపోయాడు., వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లినా అప్పటికే చనిపోయాడని వైద్యులు ధృవీకరించారు. మృతుడిపేరు ఇస్లామ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ యువకుడు తన స్నేహితులతోకలిసి స్కూలునుంచి వచ్చినతర్వాత స్విమ్మింగ్‌పూల్‌కు వచ్చాడు. సిసిటివి కేమేరాల్లో ఈదృశ్యాలు రికార్డు అయ్యాయి. ఈ ఘటనకు సంబంధించి స్విమ్మింగ్‌పూల్ నిర్వాహకుడు పరారీలో ఉండగా అధికారులు వెంటనే ఆ కేంద్రాన్ని మూసివేసారు. బాలుడి ఆకస్మిక మృతికి కారణం గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తుప్రారంభించారు.

## రంపచోడవరం, చింతూరు కేంద్రాలుగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

### గిరిజన సంఘం జిల్లా నేత పులి సంతోష్ కుమార్



వి.ఆర్.పురం, జూన్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం, పేద గిరిజనులను దృష్టిలో పెట్టుకొని, ఐటిడిఏ కేంద్రాలైన రంపచోడవరం, చింతూరులలో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సంతోష్ కుమార్ విలేఖరులతో మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే ఈ రెండు కేంద్రాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ కార్యాలయాలకు వివిధ పనుల కొరకు సుదూర ప్రాంతాల నుండి నిత్యం వందలాది మంది ఆదివాసీ గిరిజనులు, కొండరెడ్లు, ఉద్యోగులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు వస్తుంటారన్నారు. వీరిలో చాలా మంది హొటళ్ళలో డబ్బులు వెచ్చించి భోజనాలు కొని తినలేక, ఉదయం నుండి సాయంత్రం వరకు పస్తులుండి వెళ్తుంటారని సంతోష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అమాయక, నిరుపేద ఆదివాసీ గిరిజనుల ఉన్న ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తే, ఆ పథకానికి సార్థకత నూరుపాళ్లు న్యాయం చేసినవారవుతారని సంతోష్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రజలకు అందుబాటులో ఉండండి

### సేవలందిద్దాం.. కూటమి నాయకులు ఎంపీ సీఎం రమేష్ పిలుపు



నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

మనపై నమ్మకంతో కూటమి అభ్యర్థు లందరినీ అత్యధిక మెజార్టీలతో గెలిపించిన ప్రజలకు సేవలు అందించే విషయంలో ఏ ఒక్కరోజు కూడా నిర్లక్ష్యం ఉండకుండా వారికి అందుబాటులో ఉంటూ ఈ ఐదేళ్ల పాటు సేవలందించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ కూటమి నాయ కులకు సూచించారు. అనకాపల్లి ఎంపీ కార్యాలయంలో నక్కపల్లి మండలానికి చెందిన బిజెపి, జనసేన, టిడిపి నాయకులు కోసూరు శ్రీనివాసరావు, దేవవరపు లోవరాజు, నడిగట్ల అప్పన్న తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం రమేష్ వారితో పాయకరావుపేట నియోజకవర్గంలో పాటు నక్కపల్లి మండలానికి సంబంధించిన పలు సమస్యలపై మాట్లాడారు ప్రజల్లోకి వెళ్లి దీర్ఘకాలిక సమస్యలు తెలుసుకుని తన దృష్టికి తెచ్చినట్లు మండల బిజెపి అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు. కొద్ది రోజుల్లో నక్కపల్లి మండలంతో పాటు మిగతా మండలాల్లో పర్యటిస్తానని చెప్పినట్లు శ్రీను తెలిపారు.

## గిన్నెలకోట పంచాయితీ పరిధిలో రహదారి ఏర్పాటుకు ప్రతిపాదనలు

### రెండు రోజుల్లో రేషన్ సరఫరా జరగాల్సిందే : జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత



పాడేరు, జూన్22,ప్రభాతవార్త

పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయితీ పరిధిలోని తమలం, గబ్బర మామిడి, కురుజంగి, కంచరాయి గ్రామా లలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత ఆయా గ్రామాలను కలుపుతూ సుమారు ఎనిమిది కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి అంచనాలు తయారు చేసి ప్రతిపాదించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు అక్కడి చెక్ డ్యాం పరిశీలించి వెంటనే మర మ్మత్తులకు అంచనాలు తయారు చేయాలని, అదనపు చెక్ డ్యాం నిర్మాణానికి అంచనాలు తయారు చేసి ప్రతి పాదనలు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా త్రాగు నీటి సమస్య ఉందని గ్రామస్తుల కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా సమస్య పరిష్కారానికి చేపట్టవలసిన చర్యల గూర్చి ఆర్డబ్ల్యుఎస్ అధికారులకు సూచనలు జారీ చేశారు. గత నెలలో రేషన్ సరఫరా జరగలేదని, ఈ నెలలో కూడా ఇంతవరకు రేషన్ అందలేదని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ రెండు రోజుల్లో గ్రామస్తులకు రేషన్ సరఫరా చేసి నివేదిక సమర్పించాలని మండల తహశీల్దార్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా తమలం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ వారికి అందుతున్న మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, పాఠ్యాంశాల బోధనపై విద్యార్థులతో ఆరా తీశారు. టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ వెంటనే విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు.

### జీపులో పర్యటించిన కలెక్టర్...

గిన్నెలకోట పంచాయితీ పరిధిలోని తమలం, గబ్బర మామిడి, కురుజంగి, కంచరాయి గ్రామాలలో పర్యటనలో భాగంగా సరియాపల్లి నుండి తమలం వరకు సుమారు 03.50 కిలోమీటర్ల మేర రహదారి బాగు లేక కారు వెళ్లలేని పరిస్థితిలో కలెక్టర్ కారు దిగి ఒక ప్రైవేట్ జీపులో ప్రయాణించి తమలం చేరు కున్నారు. తమలంలో సన్నని రాళ్ళ బాటపై అతికష్టం మీద నడక సాగించి గ్రామానికి చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో కూడా జీపులో ప్రయాణించి సరియాపల్లి చేరుకొని అక్కడి నుండి జిల్లాకు వెళ్ళారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పిహెచ్ సి వైద్యాధికారి డా.సునీత, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శివయ్య, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ పూర్ణయ్య, తహశీల్దార్, ఎంఇఓ కృష్ణమూర్తి, గిరిజన సంక్షేమ ఎఇ రాముడు, జామిగూడ సర్పంచ్ అచ్చయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేట రైతులకు వరి విత్తనాలు పంపిణీ



మునగపాక, జూన్ 22 ప్రభాతవార్త

మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్వేతా మీనన్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు సమక్షంలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము బి.వి రమణ, జనసేన అధ్యక్షులు దొడ్డి భాస్కర్, సూపర్ సర్పంచ్ బి.వి కృష్ణారావు, పచ్చికోరు సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## యోగా డే సందర్భంగా వర్క్‌షాప్



మాధవధార, జూన్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం విశాఖ పట్నంలోని మధురవాడలోని తన కార్యాలయ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పుర స్కరించుకుని హాఫ్-డే యోగా వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈవెంట్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలలో విశ్వాంజలి ఎం.గ్రెవాల్, ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి, ప్రస్తుత రోజు ఒత్తిడితో కూడిన, గాడ్జెట్-ఇంటెన్సివ్ లైఫ్ ద్వారా ఎదురయ్యే జీవనశైలి సంబంధిత ఆరోగ్య సమస్యలను అధిగమించడానికి రోజువారీ జీవితంలో యోగా ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. యోగాలోని వివిధ అం శాలను కవర్ చేసే ప్రశ్న-జవాబు సెషన్‌ను తీసుకున్నారు, ఇది యోగా గురించి చాలా కొత్త, ఉప యోగ కరమైన సమాచారాన్ని అందించడం ద్వారా, దాని చుట్టూ ఉన్న కొన్ని అపోహలను తొలగించడం ద్వారా పాల్గొనేవారికి అత్యంత ప్రయోజనకరంగా ఉందని నిరూపించింది. వారి మనస్సు నుండి యోగా నృత్యం జలి స్పిరిట్ ఆఫ్ ఆర్ట్ అకాడమీకి చెందిన విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమం కూడా నిర్వహించారు.

## వివాహ, వేసవి కాలాలకు భారతీయ చేనేతల సందడి



విశాఖపట్నం, జూన్22, ప్రభాతవార్త

వివాహాలు, వేసవి కాలం కొరకు విభిన్న రూపాల్లో వినూత్న వస్త్రాలతో నగరవాసులకు పండుగ వాతావరణ అనుభూతిని కలిగించుటకు అద్భుతమైన వస్త్రాలను నగరంలో చేనేత సిల్క్ ఎక్స్‌పో - ఎగ్జిబిషన్ కమ్ సేల్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ ఎక్స్ పో 22 జూన్ నుండి 26 జూన్ వరకు హొటల్ గ్రీన్ పార్క్, వాల్తేరు మెయిన్ రోడ్, విశాఖపట్నం నందు నిర్వ హిస్తున్నారు. దేశంలోని అనేక ప్రాంతాల విభిన్న సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించు మగ్గాలపై నేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ఈ ఎక్స్‌పో నందు భారతదేశం అంతటా ఉన్న నేత కార్మికులు 50% వరకు తగ్గింపుతో వేలాది రకాల సిల్క్స్, కాటన్ డిజైన్ వస్త్రాలు, డిజైనర్ బ్లౌజ్‌లు, కుర్తీలు మొదలైన వాటిని అన్నింటిని ఒకచోట అమ్మకాలకు అందుబాటులో ఉంచారు. వీటిలో మహా రాష్ట్ర నుండి సొగసైన పైథాని సిల్క్ చీరలు, కర్నాటక బెంగుళూరు సిల్క్, సాఫ్ట్ సిల్క్, కాషిదా సిల్క్, మధ్యప్రదేశ్‌లోని ప్రసిద్ధ చందేరి %డ% మహేశ్వరి సిల్క్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన బలూచారి, జమ్దానీ, టాంగైల్, ధకాయ్ సిల్క్ లినెన్ శారీ కాంతా వర్క్ చీరలు వంటి వాటిని ఒకే చోట ప్రదర్శించబడు తున్నాయి. ఇవన్నీ దేశంలోని వివిధ ప్రాంతాల తయారీదారుల నుండి నేరుగా సేకరించి తెచ్చి ప్రదర్శన లో ఉంచారు. ఈ ఎక్స్‌పో నందు విస్తృత శ్రేణిలో చీరలు తోపాటు దుప్పట్లు, సల్వార్ మెటీరియల్‌ల వివిధ డిజైన్‌ల వస్త్రాలు ఉన్నాయి. ఈ ప్రదర్శనలో భీహార్‌కి చెందిన టస్సార్, మట్కా భాగల్పూర్ సిల్క్స్, గుజరాత్‌కి చెందిన సాంప్రదాయ బంధిని, కచ్ ఎంబ్రాయిడరీ, పటోలా, తమిళనాడు నుండి కంజీ వరం,ఎంబ్రాయిడరీ సిల్క్ మరియు జమ్మూ, తాని కాశ్మీర్ సిల్క్ చీరలు సాంప్రదాయం అత్యాకర్షణీయంగా ఆకట్టుకుంటాయి. అంతేకాక బనారస్ పట్టు చీరలు, జమదాని సిఫాన్ చీరలు, ఉత్తర ప్రదేశ్ అక్కో చికన్ వర్క్, రాజస్థాన్ బంధిని, బంధేజ్, హ్యాండ్-బ్లాక్ ప్రింట్లు కూడ ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శనలో ఉంచారు.

### కార్మిక శాఖ ఈఎస్ఐ శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కలిసిన

## యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..



యలమంచిలి, జూన్22, ప్రభాతవార్త

యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సెక్రటేరియట్లో శనివారం రాష్ట్ర కార్మిక శాఖ ఈఎస్ఐ శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తొలిసారిగా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సుభాష్‌ను మంత్రి చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ పరిధిలో ఎస్సీ జెడ్ నందు కార్మిక సమస్యలు వారి ఆరోగ్యం కొరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈఎస్ఐ హాస్పిటల్ పూర్తిగా నిర్మాణం చేపట్టాలని మంత్రిని విజయ్ కుమార్ కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఈఎస్ఐ హాస్పిటల్‌కి సంబంధించిన వివరాలు వెంటనే ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు తెలియ పరచాలని వారి సిబ్బందికి సూచనలు చేశారు.

## సుందరపు విజయ్‌కు భారీ స్వాగత ఏర్పాట్లు..



యలమంచిలి, జూన్22, ప్రభాతవార్త

సుందరపు విజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం అనంతరం మొట్టమొదటిసారిగా నియోజక వర్గానికి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం భారీ స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు కూటమి నాయకులు తెలిపారు. యలమంచిలి మేజర్ పంచాయితీ ఏటికొప్పాక బండిమాంబ అమ్మవారి ఆలయం వద్ద నుండి భారీ బైక్ ర్యాలీగా బయలుదేరి జాతీయ రహదారి పులపర్తి వద్దకు చేరుకొనగానే అక్కడికి విజయవాడ నుండి నేరుగా సుందర విజయకుమార్ పులపర్తికి చేరుకుంటారు అక్కడ నుండి భారీ ర్యాలీ మధ్య యలమంచిలి పట్టణ మీదుగా అచ్చుతాపురానికి చేరుకుని అచ్యుతాపురంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా రావాలని కోరారు.

## మండల విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశం



అనకాపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మండల విద్యాశాఖ అధికారు లతో విశాఖపట్నం ప్రాంతీయ సంయుక్త సంచా లకులు బి.విజయ్ భాస్కర్ శనివారం అనకాపల్లి టౌన్ గర్ల్స్ హైస్కూల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమీక్ష జరిపారు. విద్యార్థుల కిట్లకు సంబంధించి అన్ని మండలాల్లో ఇప్పటివరకు వచ్చిన అచ్చుపుస్తకా లను, నోటు పుస్తకములు వెంటవెంటనే పిల్లలకు పంపిణీ జరిగేలా మండల విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. అప్పటి వరకు బడిలో చేరని పిల్లల వివరాలను మధ్యలో బడిమానివేసిన పిల్లలను అన్ని ఆవాస ప్రాంతాల్లో ఇంటి ఇంటికి వెళ్ళి సర్వే చేసి వారిని బడిలో చేర్పించాలని తెలిపారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో కిట్లకు సంబం ధించి ప్రతీ ఐటమ్ ఒక్కొక్క ఇంచార్జీలను నియమించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన అన్ని ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు ఖచ్చితంగా ప్రభుత్వం నిర్దేశించిన అచ్చు పుస్తకాలను కొనుగోలు చేయుటకు ఇండెంట్లు పెట్టాలని, ఆ మేరకు మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. 2023-24 సంవత్సరం పాఠశాలలో వున్న అందరి పిల్లల ప్రోగ్రషన్ ప్రక్రియ ను ఖచ్చితంగా 2024-25 సంవత్సరానికి పూర్తి చేయాలని తెలిపారు. అధికంగా పెండింగ్ వున్న మండలాల విద్యాశాఖ అధికారులకు మెమోలు జారీ చేయవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారిణికి తెలియజేసారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఖచ్చితంగా సమయానుకూలంగా రైస్, చిక్కలు, గ్రుడ్ల ఇండెంటులను సమర్పించాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు అందరు మండలాల్లో నిర్వహించే సమావేశాలకు విధిగా సమయానికి హాజరు కావాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు 1,2లు జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ప్రతీ నెలా ఖచ్చితంగా వారి నెలవారీ పాఠశాలల పర్యటన షెడ్యూల్ సమర్పించాలని, ఆ ప్రాప్తికి సందర్శనలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షా కార్యక్రమానికి ఎం.వెంకట లక్ష్మమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారిణి వారు, అప్పారావు, జిల్లా ఉప విద్యాశాఖాధికారి, సెక్టోరల్ అధికారులు హాజరైయ్యారు.

## మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన

### నార్త్ డివిజన్ ఏసిపి సునీల్

భీమునిపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

భీమునిపట్నం మండలం సంగివలస ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీలో నార్త్ ఏసిపి సునీల్ మాట్లాడుతూ విద్యార్థుల కు గంజాయి, అనేకమైన డ్రగ్స్‌పై కలుగు నష్టాలను తెలిపారు. అంతే కాకుండా దీనిపై చట్టపరంగా తీసుకున్న చర్యలు గురించి, ట్రాఫిక్ నిబంధనలు గురించి మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి స్టేషన్ ఎస్ఐ హరీష్, మెడికల్ కాలేజ్ సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్..!

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

ఏపీలో అధికారం కోల్పోయిన బాధలో ఉన్న వైసీపీకి కూటమి ప్రభుత్వం వరుస షాకులిస్తోంది. విశాఖ ఎండాడలో అత్యంత విలాసవంతంగా నిర్మించిన వైసీపీ కార్యాలయానికి ఎటువంటి అనుమతులు లేనందున జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చారు. వారం రోజుల్లో దీనిపై వివరణ ఇవ్వాలని గడువు ఇచ్చారు. ఎండాడలోని సర్వే నంబర్ 175/4లో 2ఎకరాల స్థలంలో వైసీపీ కార్యాల యాన్ని నిర్మించింది. దీనికి ఎలాంటి అనుమతులు లేవని అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ అధికారులను స్కిప్ చేసి నేరుగా వీఎంఆర్డీఏకు దరఖాస్తు చేశారు. అక్కడ కూడా సరైన అనుమతులు రాకుండానే నిర్మాణాలు పూర్తి చేశారు. దీనిపైనే జీవీఎంపీ అధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నుంచి అనుమతు లేకుండా భవనాలు ఎలా నిర్మించారని ప్రశ్నిస్తున్నారు. ఈ నోటీసులు తీసుకునేందుకు ఆ కార్యాలయంలో ఎవరూ లేకవపోవడంతో జివిఎంసి జోన్ 2 ప్లానింగ్ అధికారులు అక్కడ గోడకు అతికించి వెళ్లిపోయారు. నిర్ణీత గడువులోగా సమాధానం యివ్వకపోతే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ నోటీసులో హెచ్చరించారు.

## ప్రజల నుంచి ఎంపి సిఎం రమేష్ వినతులు స్వీకరణ

అనకాపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ శనివారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో ప్రజలనుంచి వినతులు స్వీకరించారు.పార్లమెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చి వారి వారి ప్రాంతాల సమస్యలను,వ్యక్తిగత సమస్యలను కూడా వినతిపత్రం ద్వారా అందించారు.సిఎం రమేష్ చాలా సహనంతో ప్రజలనుంచి వినతులు స్వీకరించడమే కాకుండా, సావధానంగా విని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, తాను ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని కూడా సిఎం రమేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం పరిరక్షించాలని గుర్తింపు సంఘం అధ్యక్షులు కె.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ స్టీల్ ప్లాంట్ నాయకులు బయ్యా మల్లయ్య, విల్లారామోహన్ కుమారు, కామేశ్వరరావు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

నక్కపల్లి, జూన్22 ప్రభాతవార్త

2024 - 2025 విద్యా సంవత్సరానికిగాను డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికలు), నక్కపల్లి, అనకాపల్లి జిల్లా నందు 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలి వున్న సీట్లకు (ప్రవేశం కొరకు ఈ నెల 22 నుండి 26వ తేదీ సాయంత్రం 5గం.ల వరకు అర్హులైన బాలికలు నుండి దరఖాస్తులు స్వీకరించబడునని కావున అర్హులైన వారు, ఈనెల 26న సాయంత్రం 5 గం.ల లోపు సంబంధిత స్కూల్ నందు దిగువన తెలిపిన ఖాళీలు ప్రకారం దరఖాస్తులు సమర్పించవలెను. దరఖాస్తు చేయదలచిన విద్యార్థులు స్కూల్ నందు లభ్యమయ్యే దరఖాస్తు ఫారం నకు ఆధార్, కులము, ఆదాయం, స్టడీ సర్టిఫికేట్ (ప్రస్తుతం చదువుచున్న తరగతి - 2024-2025) జత చేయవలెను. ప్రవేశ పరీక్ష తేది 28న ఉదయం 10గం.ల నుండి 12గం.ల వరకు ప్రవేశపరీక్ష నిర్వహించబడును. ఫలితాలను అదే రోజు లేదా మరుసటి రోజు వెల్లడించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ కె.సువర్ణరత్నకుమారి తెలిపారు. ఈ సందర్భగా నక్కపల్లి పరీక్షా కేంద్రంగా గల విద్యార్థులు డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం (బాలికలు), నక్కపల్లి (జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదురుగా) 'కేంద్రమునకు పరీక్ష సమయమనుకు నిర్దేశించిన సమయానికి ఒక గంట ముందుగా హాజరు కావలెను. విద్యార్థులు తమ వెంట ఆధార్ కార్డ్ జెరాక్స్ బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తీసుకొని రావలెను. ఎటువంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు అనుమతించ బడవని తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడను.. మర్యాదపూర్వకంగా కలిసిన కర్రిసాయికృష్ణ

మునగపాక, జూన్ 22, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడును విజయవాడ స్పీకర్ నివాసంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహఖ కార్యదర్శి కర్రి సాయికృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కర్రి సాయికృష్ణ వెంట యలమంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్‌సీనియర్ టీడీపీ నాయకులు పెంటకోట శ్రీరామమూర్తి ఆడారి కన్నబాబు వేగి దేవతనాయుడు విల్లూరిసాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీవీ "పీక్" వెంచర్‌కు బ్రేకులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణకు జీవీఎంసీ షాక్ ఇచ్చింది. సిరిపురం రహదారిలో జీవీఎంసీ కమిషనర్ క్యాంపు కార్యాలయానికి ఆనుకుని మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సీబీసీఎన్సీ (ది కన్వెన్షన్ బాప్టిస్ట్ చర్చ్ ఆఫ్ ది నార్తన్ సర్కార్స్) స్థలంలో చేపట్టిన భారీ ప్రాజెక్టు పనులను జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు స్టాప్ వర్క్ ఆర్డర్ ఇచ్చి నిలిపివేశారు. ఎంవీవీ పీక్ వెంచర్ పేరిట నగర నడిబొడ్డున వందల కోట్ల రూపాయలు విలువ చేసే 4.5 ఎకరాలలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపడు తున్నారు. ఆ స్థలంలో ఉన్న రాళ్లను తొలగించేందుకు నిర్మాణ సంస్థ పేలుడు పదార్థాలను వినియోగించి బ్లాస్టింగ్ చేస్తోంది. రాత్రి, పగలు తేడా లేకుండా ఇష్టానుసారం శబ్దాలు చేస్తూ ప్రమాదకరంగా లారీలతో గ్రావెల్ తరలింపు పనులు జరుగుతుండేవి. ఎంవీవీ "పీక్" వెంచర్ వల్ల ఇబ్బంది పడుతున్నట్లు ప్రజా ప్రతినిధులు, స్థానికులు జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ సురేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన జివిఎంసిఏ కమిషనర్ సాయికాంత్ వర్మ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ మేరకు ఎంవీవీ "పీక్" వెంచర్ పనులు నిలిపివేయాలని జివిఎంసి కమిషనర్ స్టాప్ వర్క్ ఆర్డర్ ఇచ్చారు.దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి దిగి ఎంవీవీ "పీక్" వెంచర్‌లో నిర్మాణ పనులు చేపడుతున్న యంత్రాలను, వాహనాలను అక్కడి నుండి పంపించి వేశారు. ఎంవీవీతో పాటు 17మందికి నోటీసులు అందజేశారు. 1955 చట్టం ప్రకారం 417, 422, 423,461 ఆఫ్ ఏపీఎంసీ యాక్టు ప్రకారం నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే వంద కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఓటమి పాలైన ఎంవీవీ సత్యనారాయణకు ఈ షాక్‌తో కష్టాలు పీక్ స్థాయికి చేరాయి. జగన్‌కు అత్యంత సన్నిహితుడనే ముద్ర వేసుకున్న ఎంవీవీ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు విమర్శలు వస్తూనే ఉన్నాయి. కానీ అధికారంలో ఉండడంతో ఎంవీవీ ని ఎవరూ కూడా టచ్ చేసే సాహసానికి ప్రయత్నించలేదు. కూటమి అధికారంలోకి రావడంతో అటు వైసీపీ భవనాలతో పాటు ఇటు ఎంవీవీ లాంటి నిర్మాణాల పైనే నేతలు దృష్టి సారించి, నిబంధనలు అతిక్రమణను తెరపైకి తెచ్చారు.ఇదిలా ఉండగా సీబీసీఎన్సీ (ది కన్వెన్షన్ బాప్టిస్ట్ చర్చ్ ఆఫ్ ది నార్తన్ సర్కార్స్)లో ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ చేపడుతున్న ఎంవీవీ "పీక్" వెంచర్‌లో ఫ్లాట్స్ ,గృహాలు, ఇతర ఆస్తులను కొనుగోలు చేసి మోసపోవద్దని గతంలో సీబీసీఎన్సీ ప్రతినిధులు ప్రకటనల ద్వారా ప్రజలకు తెలిపారు. సీబీసీఎన్ సీ స్థలానికి రిసీవర్‌గా కలెక్టర్ ఉండాలని న్యాయస్థానాలు పేర్కొన్నాయని, యాజమాన్య హక్కులపై పదికి పైగా కేసులు న్యాయస్థానంలో నడుస్తున్నాయన్నాని కూడా ప్రజలకు స్పష్టం చేసిన సందర్భాలు కోకొల్లలు. ప్లాను మంజూరు నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారని ప్రారంభ దశలోనే సీబీసీఎన్సీ ప్రతినిధులు చెప్పారు కూడా. కేసులు పెండింగ్లో ఉన్నా జీవీఎంసీ అధికారులు టీడీఆర్. ప్లాను మంజూరు చేయడం తీవ్ర విమర్శలకు దారి తీసిన కనీసం అప్పట్లో జీవీఎంసీ అధికారులు పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి రావడంతో సీబీసీఎన్సీ స్థలంలో నిర్మితమవుతున్న ఎంవివి పీక్ వెంచర్‌కు బ్రేకులు పడ్డాయి.

## సెంచరీకి చెరువులో టమోటా

### కొనలేం తినలేం అంటున్న సామాన్య మధ్య తరగతి కుటుంబీకులు

నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

పెరిగిన కూరగాయ ధరలు మధ్యతరగతి సామాన్య కుటుంబీకులకు భారంగా మారాయి. కొండెక్కిన ధరలతో ప్రాంత వాసులు బెంబేలెత్తిపోతున్నారు. చుక్కలంటిన కూరగాయల ధరలతో ఏం కొనాలి ఏం తినాలి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే.. మొన్న నిన్నటి వరకు ఎండలతో సతమతమై పోయిన ప్రజానీకానికి పెరిగిన కూరగాయ ధరలు మరింత తలపోటుగా మారాయి. రైతు బజార్లో సైతం ధరలు మండిపోతుంటే ఏం చేయాలో పాలు పోని పరిస్థితులలో అతి తక్కువ మోతాదులో కొను గోలు చేసే పరిస్థితి ఏర్పడింది. మొన్నటి వరకు కిలో రూ.25గా ఉండే ఉల్లి ప్రస్తుతం ఉల్లిపాయలు కిలో 50రూపాయలు, అలాగే కిలో రూ.30 ఉండే టమోటాలు అంచలంచలుగా సెంచరీకి చేరువుగా నిలకడలేని ధరలు గా ఉన్నాయి. వంకాయల కిలో 80, బెండకాయలు కిలో 70, బంగాళాదుంపలు కిలో 60, అల్లం కిలో 150, క్యాప్సికం కిలో 80, గతంలో 15 రూపాయలు ఉంటే ఆనపకాయ ప్రస్తుతం మోస్తరు సైజు 50, దొండకాయలు కిలో 50, ఒక మూలం కాడ 20, పచ్చిమిర్చి కిలో 150 వెనక నిలకడగా లేని ధరలుఈ విధంగా ఉన్నాయి. కూరగాయ ధరలు ఇలా ఉంటే కిలో మేక మాంసం 1200 రూపాయలు చేరింది. బాయిలర్ మాంసం కిలో 250గా ధరలు పెరిగిపోయాయి. చేపలు కూడా మమ్మల్ని తక్కువ అంచనా వేయకండి అంటూ ధరలు ఎక్కువగా పలుకుతున్నాయి.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి..



నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఈవో కె.నరేశ్ చెప్పారు. శని వారం నక్కపల్లి మండలం చినదొడ్డి గల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో హెచ్ఎంబీ కవిత ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన తరుణంలో ప్రతీ ఒక్కరూ తమ ఇంటి వద్ద విధిగా ఆరో గ్యాన్ని, స్వచ్ఛమైన గాలిని పొందేందుకు మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ అధ్య క్షుడు యేడిద వెంకట రమణ మాస్టారు, పీఈటీ ఆదిలక్ష్మి, వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ చంద్రరావు, మాజీ సర్పంచ్ వెలగా శ్రీను, జనసేన నాయకుడు వెలగా సుధాకర్, పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ విజయ సునీత బదిలీ

### కొత్త జిల్లా కలెక్టర్ గా దినేష్ కుమార్ నియామకం





పాడేరు, జూన్22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.విజయ సునీత బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అల్లూరి జిల్లా కలెక్టర్‌గా దినేష్ కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అల్లూరి జిల్లాకు కొత్తగా నియమి తులైన దినేష్‌కుమార్ ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ బదిలీపై అల్లూరి జిల్లాకు బదిలీపై వస్తున్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టర్ విజయ సునీత ను జనరల్ అడ్మినిస్ట్రేట్ డిపార్ట్‌మెంట్‌లో అటాచ్ చేశారు. అల్లూరి జిల్లా కలెక్టర్‌గా ఫిబ్రవరి 17న విజయసునీతా బాధ్యతలు చేపట్టారు. నాలుగు నెలలు వ్యవధిలో కలెక్టర్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది.

## భజగోవిందం శ్లోకాలు ప్రజల్లో మానసిక వికాసాన్ని కలిగిస్తాయి



జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త

భజగోవిందం శ్లోకాలు ప్రజల్లో మానసిక వికాసాన్ని కలిగిస్తాయని ఆంధ్రాయూనివర్శిటి విసి ప్రొఫెసర్ పివిజిడి ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎయు వైవియస్ మూర్తి ఆడిటోరి యంలో నిష్కమా ఫౌండేషన్ వ్యవస్థాపకులు అరుణాజీ భజగోవిందంపై ప్రవచన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భజగోవిందం శ్లోకాల సారాంశం అనుసర ణీయం అన్నారు. ఇటువంటి క్యాక్రమాన్ని ఎయు ఆడిటోరియం లోలో నిర్వహించడంవలన ఈప్రాంతంలో ఆధ్యాత్మిక పరిమళాలు వికసిస్తాయన్నారు. భజగోవిందం శ్లోకాల ప్రాముఖ్యను, మనిషిలో మంచి మార్పునకు తోడ్పడే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో అన్నమాచార్య భజనలు ఆలపించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, నారాయణ ఇనిస్టిట్యూట్స్ డీన్ రామలింగేశ్వరరావు, నిష్రమా ఫౌండేషన్ కోశాధికారి కె.భారతి పాల్గొన్నారు.

## ఉచిత సంగీత శిక్షకుడు బ్రహ్మశ్రీ అకొండ వెంకటరావుకు ఘనసత్కారం



జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త

జిల్లాకోర్టు దరి ఐవిఎల్ శాస్త్రి సంగీత సమితి కార్యాలయ ప్రాంగణంలో శృతిలయ, మెలోడి క్రియేటర్‌స, రసరాగ మాధురి సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినో త్సవం సందర్భంగా సంగీతజనకులం ద్వారా గత 23 సంవత్సరాలకు పైగా శాస్త్రీయ సంగీత వైభవానికి తనవంతుగా నిస్వార్థమైన సేవలం దిస్తు ఒక్క విశాఖలోనే కాకుండా జిల్లాయేతర ప్రాంతాల్లో కూడ ఉచితంగా సంగీత శిక్షణ ఇస్తున్న బ్రహ్మశ్రీ ఆకోండ వెంకటరావు నిప్రముఖ న్యాయవాదిఎంబర్ మన్నార్ దేవ స్థానం మాజీచైర్మన్ పి.జగన్‌మోహన్‌రావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాలరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్,వి.ప్రభాకర్, సిహెచ్‌విసత్య నారాయణ, ఎంఎస్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 23 జూన్, 2024


# ఎమ్మెల్యే వెలగపూడి జన్మదిన వేడుకలు







విశాఖ ఎండాడ వైసీపీ కార్యాలయానికి జీవీఎంసీ సిబ్బంది అంటించిన నోటీసులను చించివేసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ (విశాఖపట్నం, ప్రభాతవార్త)



శనివారం అమరావతిలో తెదేపా పార్టీ అధినేత సీఎం చంద్రబాబునాయుడిని జిల్లా తెదేపా పార్టీ అధ్యక్షులు గండి బాబ్జీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. (విశాఖపట్నం -ప్రభాతవార్త)

## పోరాట యోధుడు..
# రాజీపడని నాయకుడు




అనకాపల్లి, జూన్ 22, ప్రభాతవార్త

పోరాట యెధుడు రాజీపడని నాయకుడు కరడు గట్టిన పసుపు యోదుడు అంటూ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్ పొగడ్తలతో ముంచెత్తారు. శనివారం శాసనసభలో స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే సభను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడాలని అయ్యన్న కోరారు. ముఖ్యమంత్రి లేచి మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం 7సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అనుభవజ్ఞుడు స్పీకర్ కావడం ఆనందంగా ఉందని అన్నారు. గత శాసనసభ తమకు చేదు అఉభవం మిగిల్చిందని ప్రతిపక్ష నాయకుడు హోదా ఉన్నప్పటికీ తనకు మైకు కూడా ఇవ్వలేదని మిగతా 8లో

## దెబ్బతిన్న వ్యవస్థలను
# గాడిలో పెడతాం..

### -ఫిల్మ్‌నగర్ సొసైటీ, ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ కమిటీలు తక్షణమే తప్పుకోవాలి : భీమిలి ఎమ్మెల్యే గంటా అల్టిమేటం



విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వ సర్వనాశనం చేసిన వ్యవస్థలను గాడిలో పెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సొసైటీ ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్‌లలో తిష్ట వేసిన కమిటీలు జనరల్ బాడి సమావేశాలు ఏర్పాటు మిగతా 8లో

## ఐటి అభివృద్ధి కోసం మంత్రి లోకేష్‌కు
# సింబోసిస్ నరేష్ విజ్ఞప్తి



విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

కొత్తరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఐటి రంగాన్ని అప్-గ్రేడేషన్ చేయడానికి మీ దయంతోకూడిన మద్దతును అభ్యర్థించాలని సమాచార సాంకేతి కత, కమ్యూనికేషన్ అండ్ పరిశ్రమల మంత్రి నారాలోకేష్‌కు విన్నపం... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో హైదరాబాద్ మొదటి నుండి ఒక ప్రదాన ఐటి హబ్‌గా మార్చబడింది. అతని విన్నూత్న విధానాలు, వ్యూహాత్మక ప్రణాలిక హైదరాబాద్‌ను సమాచార సాంకేతికతకు అభి వృద్ధి చెందుతున్న కేంద్రంగా మార్చింది. అనేక ప్రపంచ ఐటి కంపెనీలను ఆకర్షించింది, స్థానిక ఆర్థిక వ్యవస్థను మిగతా 8లో

# ఎంవీవీ పీక్ వెంచర్‌కు బ్రేకులు




# ప్రజల నుంచి ఎంపీ సీఎం రమేష్ వినతులు స్వీకరణ




# వైసీపీకి షాక్...!







# ఉత్తరాంధ్రలో కలెక్టర్ల బదిలీ

### జీఏడీకి విశాఖ కలెక్టర్



విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలువురు కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయినవారిలో విశాఖ కలెక్టర్ డా.ఎ.మల్లికార్జునను సాధారణ పరిపాలన శాఖ (జిఎడి)లో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆయన స్థానంలో విశాఖ జేసీ మయూర్ అశోక్ కలెక్టర్ (ఎఫ్ఎసి)గా వ్యవహరించనున్నారు. విజయనగరం జిల్లా కలెక్టర్ మిగతా 8లో

# సెంచరీకీ చేరువులో టమోటా

### కొనలేం తినలేం అంటున్న సామాన్య మధ్య తరగతి కుటుంబీకులు










## శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడను
# మర్యాదపూర్వకంగా కలిసిన కర్రిసాయికృష్ణ






## ఎమ్మెల్యే వెలగపూడి జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు జన్మదిన సందర్భంగా 20వ వార్డు గాంధీ సెంటర్ వద్ద ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావుకి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అర్గ నైజింగ్ కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరాం చేతులు మీదుగా పూలదండల కార్యక్రమం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన్నరెడ్డి మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం లో ఉన్నటువంటి అన్ని వార్డుల్లో అన్నదాన కార్యక్రమం రక్తదాన శిబిరం మెడికల్ క్యాంప్‌లు పలు సేవా కార్యక్రమాలు చయడం జరిగిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బోడే వెంకటపట్టాభిరాం, ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన్నరెడ్డి పార్టీ టిఎన్ఎస్ఎఫ్ అద్యక్షులు ప్రణవ్‌గోపాల్ బిజెపీ ఈస్ట్ ఇంచార్జి మురళీమోహన్ రాజు, బీజేపీ నాయకులు శ్రీరామ్ ఆనంద్ అనిల్ జనసేన వార్డు అధ్యక్షుడు రాధేశ్యామ్ నాయకులు శివారెడ్డి సీతన్న జ్యోతి రాజ్యలక్ష్మీ, మురళి పిట్ట శ్రీను పాల్గొన్నారు.



## పోరాట యోధుడు..

7వ పేజీ తరువాయి..

వ్యక్తిత్వ వాహననానికి పాల్పడ్డారని అటువంటి కార్యకలాపాలు అడ్డుకట్ట పడిందని అన్నారు. శాసనసభను అయ్యన్న సమర్ధవంతంగా నడపగలరనే నమ్మకం తనకుందని అన్నారు. 1983, 85, 94, 99, 2004, 2014, 2024 ఎన్నికల్లో నరీ స్పట్నం నియోజకవర్గం నుంచి 7సార్లు గెలిచారని 1996లో ఎంపీగా గెలుపొందారని రోడ్లు భవనాలు పంచాయితీ రాజ్, అటవీశాఖల మంత్రిగా పని చేసిన అనుభవం ఉందని సేవలు మరవలేనవని గత ప్రభుత్వ పాలనపై ఆయన కరుడు గట్టిన పసుపు యోధునిగా చేసిన పోరాటం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. గత ప్రభుత్వం ఆయనపై 23కేసులు పెట్టిందని 62ఏళ్ల వయసుగల ఆయనపై అత్యాచారం కేసు కూడా పెట్టారని ఇందులో పదికేసులు సీఐడీ వారు పెట్టినవేనని అన్నారు. ఉత్తరాంధ్ర సమస్యలపై ముఖ్యంగా విశాఖ పట్నం అభివృద్ధిపై ఆయన గట్టిగా కృషి చేసారని అన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కి శ్రీకారం చుట్టింది. అయ య్యన్న అని కొనియాడారు. ఉపముఖ్యమంత్రవి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజ కీయ అనుభవం ఉన్న అయ్యన్న స్పీకరల్ కావడం ఆనందంగా ఉందని అన్నారు. అయ్యన్నకు కోపం వస్త వైసీపీ నాయకులు రుషికొండ ను నున్నగా చెక్కేసినట్లు తన వాడి వేడి ఘాటు వ్యాఖ్యలతో వైసీపీ ని చెక్కేయడం చూడటానికి ఆనందంగా ఉండేదని అన్నారు. దురదృష్ట ఏమిటంటే అయ్యన్న కోపాన్ని చూసే అవకాశం మనకి లేదని పైగా సభలో ఆవేశంతో అరిచేవారిని కంట్రోల్ చేసే బృహత్తరమైన బాధ్యతను అయ్యన్నకు అప్పగించారని అనందంతో సభలో నవ్వులు విరిసాయి ఇకపై అయ్యన్న లో హుందాతనం చూడనున్నామని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఈ సభను తీర్చిదిద్దుతారనే నమ్మకం తనకుందని అన్నారు. మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గం నుంచి 7సార్లు గెలుపొందడం గొప్ప విషయమని అలాగే పుసుపు జెండా భుజాన వేసుకుని తగ్గేదలే అంటూ వైసీపీ ప్రభుత్వంపై అయ్యన్న సాగించిన పోరు పార్టీ శ్రేణులకు ఎంతో స్ఫూర్తి నిచ్చిందని ఆయన అనుభవాలు తనలాంటి వారికి మార్గదర్శనమని అన్నారు.

## దెబ్బతిన్న వ్యవస్థలను..

7వ పేజీ తరువాయి..

చేసుకుని స్వచ్ఛందంగా తప్పుకోవాలని ఆయన సూచించారు. ఇలాంటి ఏకపక్ష కమిటీల విషయంలో ప్రభుత్వం సీనియస్‌గా ఉందన్నారు. మొండికేసిన వారిపై చర్యలు తీసుకురాడానికి అనేక మార్గాలు న్నాయని దానికి సంబందించిన విచక్షణాధికారులు ప్రభుత్వానికి ఉంటాయని తెలిపారు. తిమ్మాపురంలోని ఫిల్ మ్నగర్ కల్చరల్ సొసైటీలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరులుసమావేశం లో సినీ నిర్మాతలు కె ఎస్ రామారావు అశోక్‌కుమార్ లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత విశాఖలో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మొదటి అడుగుగ ఫిల మ్నగర్ సొసైటీ కోసం ప్రభుత్వ భూమిని ఇచ్చామన్నారువంద కోట్ల రూపాయలతో సినీ కళాకారుల శిక్షణ కేంద్రం డ్రామా ధియేటర్ వంటి వసతులు కల్పించి విశాఖలో పరిశ్రమ అభివృద్ధి చేయడానికి సొసైటీ బాధ్యులు ముందుకు వచ్చారని వెల్లడించారు. మొదట తొట్లకొండపై 15 ఎకరాల కేటాయించామని బుద్ధి స్తు సంఘాల నుంచి వయతిరేకత రావడంతో రామానాయుడు స్టూడియో దగ్గర 5ఎకరాల ఇచ్చామని వివరించారు. ఈ భూమి కోసం సొసైటీ ప్రభుత్వానికి రూ. 22లక్షలు చెల్లించిందని చెప్పారు. 2019లో వచ్చిన వైసీపీప్రభుత్వం ప్రధానమైన సినీ పరిశ్రమ అభివృద్ధి అంశాన్ని పక్కన పెట్టేసి ఫిల్మ్ నగర్ సొసైటీని రాజకీయ జోక్యంతో అస్తవ్యస్తం చేశారని విమర్శించారు నిర్ణీత రుసుము చెల్లించని తమ వారికి కూడా సభ్యత్వాలు ఇచ్చుకున్నారని ఆరోపణలు ఉన్నారన్నారు

### ఫిల్మ్‌నగర్ సొసైటీ శాశ్వత కమిటీ నియమావళి ప్రపంచ వింత

ప్రపంచలో ఎక్కడ లేని విధంగా శాశ్వత కమిటీ ఏర్పాటు చేసుకుని తమ తదనంతరం తమ వారసులే ఆ శాశ్వత కమిటీలో ఉండేలా సొంత నియమావళి రాసుకున్నారని గంటా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019లో 1,154మంది సభ్యులతో ఉన్న సొసైటీ సభ్యుల సంఖ్య 1,630కి చేరిందన్నారు. నిబంధనలను తుంగలోకి తొక్కిప్రస్తుత ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న కాయల వెంకటరెడ్డి ఇతర వైసీపీ నాయకులు తమ డ్రైవర్లు వాచ్‌మెన్లు వారి ఆఫీసుల్లో పనిచేసే సిబ్బందికి సభ్యత్వాలు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ఎస్ఆర్ గోపీనాథ్ రెడ్డి ఆంధ్రయూనివర్సిటీ వీసీ ప్రసాదరెడ్డి లాంటి వారిని కోర్‌కమిటీల్లో సభ్యులుగా తీసుకున్నారని చెప్పారు. సొసైటీ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయకుండా భయపెట్టి ఏకగ్రీవం చేసుకున్నారు. 2019నాటికే సొసైటీకి రూ. 32కోట్ల నిధులున్నాయని నిదులు దుర్వినియోగం ఆరోపణలపై విచారణ చేయిస్తామన్నారు. సినిమా ఇండస్ట్రీకి ఏమాత్రం సంబంధం లేని వైఎస్సార్ పేరును ఫిల్మ్ నగర్ సొసైటీలోని లాన్స్‌కు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. విశాఖలో సినీ పరిశ్రమ అభివృద్ధి చేయాలన్న ఫిల్మ్‌నగర్ సొసైటీ లక్ష్యానికి అనుగుణంగా పని చేసే కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని సూచించారు.

### ఇంచార్జీల పేరుతో వాటాలు

వైసీపీ ఇంచార్జిల పేరుతో విశాఖ వచ్చిన వైసీపీ నేతలు ఈ ప్రాంతాన్ని దోపిడీ చేశారని అన్ని వర్గాలను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. రాడిసన్ బ్లూ హోటల్ లో 50శాతం వాటా రాయించుకున్నారని బే పార్కులోనూ బలవంతంగా వాటా తీరుకున్నారని గంటా తెలిపారు. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యనాయకులు ఇతరుల వ్యాపారాల్లో చోరబడి వాటినిహస్తగతం చేసుకోవడం ఎప ్పుడూ వినలేదన్నారు. అనుమతులు లేని పనులు విషయంలో శాఖాపరమైన చర్యలు సర్వసాధారణమని చెప్పారు. అనుమతులు ఉంటే వైసీపీ కార్యాలయాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. వైసీపీ ప్రభుత్వంలా కక్ష సధింపు వ్యవహారాలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## లబ్ధిదారులందరికి సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ

### జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట్ ఆదేశం



పాడేరు,జూన్22,ప్రభాతవార్త

అర్హులైన లబ్దిదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులు, జిసిసి డివిజనల్ మేనేజర్లు, ఎంఎల్.ఎస్.పాయింట్ ఇన్‌చార్జిలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా 30వ తేదీ నాటికి నిత్యావసర సరుకులు సంబంధిత స్టాక్ పాయింట్లకు చేరవేయాలని సూచించారు. బియ్యం నిల్వలలో చీడ పీడలు లేకుండా కార్డుదారులకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్లను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. ప్యాక్ చేయబడిన వస్తువుల బరువులు ఖచ్చితత్వాన్ని ధృవీకరించడానికి తగిన యంత్ర పరికరాలను కొనుగోలు చేయాలని అన్నారు. ఎం.ఎల్.ఎస్ పాయింట్ల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యావసర సరకులు అన్లోడ్ చేస్తున్నప్పుడు అలాగే పంపిణీ చేసే సమయంలో సరుకులు గడువు తేదీని నోట్ చేసుకోవాలని పేర్కొన్నారు. వస్తువులు నిల్వ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. లబ్దిదారులకు సరుకులు పంపిణీలో తూకం సక్రమంగా ఉండాలని అన్నారు. పంపిణీ చేసిన సరుకుల్లో వ్యత్యాసాలు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిత్యావసర సరుకులు వృధా చేయకూడదని అన్నారు. జి.పి.ఎస్ సిస్టం ఉన్న వాహనాలలో సరుకులు రవాణా చేయాలని చెప్పారు. నిత్యావసర సరుకులు పంపిణీకి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఐసిడి ఎస్కు, ఎం.డి.యు వాహనాలకు సరుకులు పంపిణీ చేసేటప్పుడు స్టెన్సిలింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సి. శ్రీహరి, డి.ఎం. గణేష్ జి.సిసి డి.ఎంలు, ఎంఎల్.ఎస్ పాయింట్లు ఇన్‌చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పట్ల సంతృప్తి..

నక్కపల్లి, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలోని వేంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఆ గ్రామం ఎంపిటిసి కుంచె మధు శనివారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి ఎంపీటీసీ మధు భోజనం చేశారు. భోజన నిర్వాహకులను అభినందించారు. ఆయనతోపాటు కార్యక్ర మంలో గ్రామం పెద్దలు పల్లా రాంబాబు, కె.అమ్మిల, శివరామకృష్ణన్ రాజు, కాంద్రకోట చిన్న అప్పన్న, కళ్ళేపల్లి వరహాల రాజు, ఉపాధ్యాయులు, హెడ్ మాస్టర్ మూర్తి రాజు, జయ నాయక్, రాజేష్, మోహన్ మాస్టర్, తదితరులు ఉన్నారు.

## ఐటి అభివృద్ధి కోసం మంత్రి లోకేష్‌కు..

7వ పేజీ తరువాయి..

గణనీయంగా పెంచుతుంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఇదేవిధమైన అభివృద్ధి యాత్రను ప్రారంబి స్తున్నందున, ఆయన పాలనలో అదే పరివర్తనాత్మక పురోగతిని మేము ఆశిస్తున్నామన్నారు. మీ మద్దతుతో పాటు అతని నిరూపితమైన ట్రాక్ రికార్డ్‌తో, కొత్తరాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ఐటి రంగంలో విశేష మైన వృద్ధిని సాధించగలమని మేము విశ్వసిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐటి రంగాన్ని అప్‌గ్రేడ్ చేయడానికి మీ మద్దతును మేము దయతో అభ్యర్థిస్తున్నాము. బలమైన ఐటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఉద్యోగావకాశాలను సృష్టించడమే కాకుండా ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధి, ఆవిష్కరణ, సాంకేతిక పురోగతులను కూడా పెంచుతుంది. ఈ దృష్టిని సులభతరం చేయడానికి దయచేసి మీ పరిశీలనకోసం మా సూచనల లో కొన్నింటిని కనుగొనండన్నారు.

### ఐటి పార్క్ అబివృద్ధి...

పిపిపి మోడ్‌ని ఉపయోగించి ఐబిఎంకి ఎదురుగా హిల్ నంబర్3లో 23 ఎకరాల్లో కొత్త ఐటి పార్క్‌ను అభివృద్ధి చేయండి, రిజిస్ట్రేషన్ లేకుండా జీరో కాస్ట్ ఎంట్రీ, ల్యాండ్ కన్వర్షన్, మున్సిపల్ అప్రూవల్ చార్జీలు, విఎల్‌టి చార్జీలు మొదలైనవి, ప్రైవేట్ సెక్టార్‌లో కొత్త కన్వెన్షన్ సెంటర్‌లను మరియు హెచ్ఐటిఇఎక్స్ నగర రకం అభివృద్ధిని అనుమతించండి. జీరా కాస్ట్ ఎంట్రీ, బ్రేక్ ఈవెన్ వరకు మూడు సంవత్సరాలపాటు ఆస్తిపన్నుల మినహాయింపు.

### గమనిక..

ఒరిస్సా అన్ని కొత్త ప్రాజెక్ట్‌లపై 30 శాతం మూలధన రాయితీ, 5శాతం వడ్డీ రాయితీని అందిస్తుంది. డేటా సెంటర్ ప్రారంభం, ఐదేళ్ళక్రితం కేటాయించిన భూమిపై డేటా సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని అదానీని అభ్యర్థించండి.

### మిలీనియం టవర్ వినియోగం..

కొత్త మిలీనియం టవర్, 3.5 లక్షల చదరపు అడుగుల ఖాళీగా ఉంది, ఒక్కొక్కటి 1,000 మంది ఉద్యోగులతో తక్షనమే కార్యకలాపాలు ప్రారంభించేందుకు భారతదేశంలోని అగ్రశ్రేణి 10 ఐటి కంపెనీ లకు మూడేళ్ళపాటు అద్దెకు ఒక్కోదానికి 25,000 దరపు అడుగుల స్థలాన్ని ఉచితంగా కేటాయించాలి.

### ఖాళీ స్థలాల కేటాయింపు..

హిల్2 మరియు హిల్3లొ 10 లక్షల చదరపు అడుగుల ఖాళీ స్థలాన్ని కొత్త కంపెనీలకు కేటాయించండి.ప్రభుత్వం 50శాతం అద్దెరాయితీని అందిస్తుంది.

### కొత్త ఐటి పాలసీ..

ఐటి రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి అమలు చేయగల నిబంధనలు, అనుకూలమైన విధానాలతో కొత్త ఐటి విధానాన్ని అమలు చేయండని, రాయితీలను అందించండని విజ్ఞప్తిచేసారు.గత బయాయిలు/ప్రోత్సాహకాలను క్రియర్ చేయండి.ప్రతి త్రైమాసికంలో ఒకసారి స్థానిక పరిశ్రమను కలవండి.

### ఫినిషింగ్ స్కూల్‌ట్రైనింగ్ క్యాంపస్..

ఇన్ఫోసిస్ ఐటి మైసూర్ క్యాంపస్ మాదిరిగానే ఫినిషింగ్‌స్కూల్/ట్రైనింగ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయమని ఒక ప్రధాన ఆటగాడిని అభ్యర్థించండి.

### కొత్త నైపుణ్యాభివృద్ధి కేంద్రం..

భోధించడానికి కేంద్రప్రభుత్వ సహాయంతో కొత్త నైపుణ్యఅభివృద్ధి కేంద్రాన్ని అభివృద్ధిచేయండని, ఓ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఓ సైబర్ సెక్యూరిటీ, యానిమేషన్(గేమింగ్/విఎఫ్ఎక్స్ విదేశీ భాషా ప్రయోగశాలలు,ఈ కేంద్రం దేశం నలుమూలల నుండి విశాఖపట్నం ప్రజలను ఆకర్షిస్తుంది. భోగాపురం విమానాశ్రయం/శ్రీకాకుళం కొత్తపోరుట సమీపంలో శ్రీసిటీ తరహా కొత్త ఎలక్ట్రానిక్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయండి. శ్రీకాకుళం భోగాపురం విమానాశ్రయంలో రెండుకొత్త పోర్టుల అభివృద్ధిని వేగంగా ట్రాక్ చేయండని, ముఖ్యమంత్రి ప్రతినెలా ప్రగతిని సమీక్షించాలన్నారు.

### పౌరవిమానయాన విశ్వవిద్యాలయం..

భోగాపురంలో సివిల్, డిఫెన్స ఎయిర్‌క్రాఫ్ట్ రెండింటికి సంబంధించిన పౌరవిమానయాన విశ్వవిద్యాలయం, ఎమ్మార్వో (నిర్వహణ, మరమ్మతు మరియు మరమ్మత్తు) ఏర్పాటు చేయండని విజ్ఞప్తి చేసారు. ఫ్లైట్ సిమ్యులేషన్/పైలట్ ట్రైనింగ్ స్కూల్, డ్రోన్ రిపేర్/మెయింటెనెన్స్ సదుపాయాన్ని అభివృద్ధి చేయండన్నారు. మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీర్‌లకు ఉద్యోగాల పర్యావరణ వ్యవస్థను అందించడం ద్వారా కొత్త సమగ్ర రక్షణ పారిశ్రామిక ఎస్టేట్‌ను సృష్టించండి.

### డేటా సెంటర్ ప్రారంభం..

ఐదేళ్ళక్రితం కేటాయించిన భూమిపై డేటా సెంటర్‌ను వెంటనే ప్రారంభించాలని అదానీని అభ్యర్థించండం

### మిలీనియం టవర్ వినియోగం

కొత్త మిలీనియం టవర్, 3.5లక్షల చదరపు అడుగుల ఖాళీగా ఉంది. ఒక్కొక్కటి 1,000 మంది ఉద్యోగులతో తక్షణమే కార్యకలాపాలు ప్రారంభించేందుకు భారతదేశంలోని అగ్రశ్రేణి 10ఐటి కంపెనీలకు మూడేళ్ళపాటు అద్దెకు ఒక్కోదానికి 25,000 చదరపు అడుగుల స్థలాన్ని ఉచితంగా కేటాయించాలి.

### ఖాళీ స్థలం కేటాయింపు..

హిల్2 మరియు హిల్3లో పది లక్షల చదరపు అడుగుల ఖాళీ స్థలాన్ని కొత్తకంపెనీలకు కేటాయించండని, ప్రభుత్వం 50శాతం అద్దెరాయితీని అందిస్తుంది.

### కొత్త పాలసీ..

ఐటి రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి అమలు చేయగల నిబంధనలు మరియు అనుకూలమైన విధానాలతో కొత్త ఐటి విధానాన్ని అమలు చేయండి మరియు రాయితీలను అందించండన్నారు. గత బకాయిలు/ప్రోత్సాహకాలను క్లియర్ చేయండి.

### ఎఫ్ఎబి పెట్టుబడి..

పోర్ట్‌లు, విమానాశ్రయం రెండింటికి సమీపంలో చిప్ తయారీకోసం లక్ష కోట్ల పెట్టుబడితో ఎఫ్ఎబిని ఏర్పాటు చేయండి. సౌర,గాలి పంప్ చేయబడిన నిల్వ వంటి పునరుత్పాదక ఇంధన వనరులను ఉపయోగించి ఎఫ్ఎబి కోసం భారీ క్యాప్టివ్ పవర్ పెట్టుబడిని నిర్ధారించుకోండి. ఐటి ఇంక్యుబేషన్ సెంటర్‌కోసం కేంద్రప్రభుత్వ ఎస్‌టిపిఎన్‌ని అభ్యర్థించండి, సూపర్‌కంప్యూటర్‌ల ను తీసుకురావడానికి విశాఖపట్నంలో సిడిఎసి సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్డ్ కంప్యూటింగ్‌ని ఏర్పాటు చేయండి.వేగవంతమైన ఇంటర్నెట్ వేగంకోసం సింగపూర్ నుండి జలాంతర్గామి ల్యాండింగ్ కేబుల్‌ను అమలు చేయండి. ఐటి కాన్సెప్ట్ నగరాలు: రుషికొండ మరియు భోగాపురంలో ప్రతిపాదించబడిన రెండు కొత్త ఐటి కాన్సెప్ట్ సిటీలను ప్రారంభించండి.

### రవాణా మెరుగుదల

మరిన్ని ఐటి పెట్టుబడులను ఆకర్షించడానికి, తక్కువ ప్రయాణ ఖర్చులు మరియు వేగవంతమైన ప్రయాణాన్ని నిర్ధారించడానికి రాబోయే 30నెలల్లో వైజాగ్‌లో మెట్రోరైలు,12 ఫ్లైఓవర్‌లను పూర్తిచేయాలని అభ్యర్థించండి.

### విద్యామౌళిక సదుపాయాలు

ఐటి రంగ ఉద్యోగుల పిల్లలు చదువుకోవడానికి అంతర్జాతీయ/జాతీయ ఖ్యాతి ఉన్న రెండు నుంచిపాఠశాలలను నెలకొల్పడం, తద్వారా విద్యకు అధిక ప్రాధాన్యత ఉన్నందున ఆ ప్రాంతానికి మకాం మార్చేలా ఉద్యోగులను ప్రేరేపించడం.

### టూరిజం పాలసీ మరియు వివబిలిటి..

విశాఖపట్నంను ఆకర్షనీయమైన గమ్యస్థానంగా మరియు అత్యంత ఉన్నతమైన నివాసయోగ్యమైన నగరంగా మార్చడానికి బీచ్లు, అటవీ మార్గాలు, పర్వత మార్గాలు, సాహసక్రీడలు, హెచ్ఐటిక్స్ సమావేశాలు, ఆయుర్వేద రిసార్ట్‌లు, బహుళస్థాయి పార్కింగ్ స్థలాల అభివృద్ధితో సహా సమగ్ర పర్యాటక విధానాన్ని అభివృద్ధి చేయండని విజ్ఞప్తి చేసారు. మీ మద్దతు మరియు మా నాయకత్వం యొక్క నిరంతర దృష్టితో, ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో తదుపరి ప్రధాన ఐటి హబ్‌గా మారగలదని మేము నమ్ముతున్నాము.మా అభ్యర్థన, సూచనలను పరిగణలోకి తీసుకున్నందుకు ఐటి పార్క్ అసోయేషన్ (రుషికొండ) ఉపాధ్యక్షుడు ఒ.నరేష్‌కుమార్ నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.


## ఉత్తరాంధ్రలో కలెక్టర్ల బదిలీ

7వ పేజీ తరువాయి..

ఎస్.నాగలక్ష్మిని గుంటూరు కలెక్టర్‌గా నియమించారు. విశాఖ కలెక్టర్ మల్లికార్జునను జీఎడికి రిపోర్టు చేయాలని ఆదేశాలు, జాయింట్ కలెక్టర్‌కు ఎఫ్ఎసిగా అవకాశం అల్లూరి కలెక్టర్ ఎం.విజయసునీతను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశం మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ డా.బిఆర్ అంబేద్కర్‌ను విజయనగరం జిల్లా కలెక్టర్‌గా నియమించారు. శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ ఎ.తమీమ్ అన్సారియాను ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా వేశారు.

## మూడు మలేరియా పాజిటివ్ కేసులు నమోదు : సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలో రెండు గ్రామాల్లో మూడు మలేరియా పాజిటివ్ కేసులు నమోదైనట్లు రాజవొమ్మంగి మండల మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ తెలిపారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో గల తెల్ల కొండలో ఒకరు, జెడ్డంగి పిహెచ్‌సిలో గల పూదేడు గ్రామంలో రెండు పాజి టివ్ కేసులు నమోదయ్యాయని శని వారం ప్రకటనలో పేర్కొన్నారు. యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, పిహెచ్‌సి వైద్యులు పర్యవేక్షణలో మలేరియా సోకినవ్యక్తి ఇంటిలో వారి నుండి రక్తపూత సేకరణ, చుట్టుప్రక్కల వారి నుండి రక్తపూత సేకరణ చేసామన్నారు. యాంటీలార్వా ఆపురేషన్, దోమలు మందు పిచికారీ చేసామన్నారు. ఇంటింటా జ్వరాలుపై సర్వే చేసినట్లు ప్రసాద్ వెల్లడించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులుపై ప్రజలకు అవగాహన నిర్వహించినట్లు వెల్లడించారు. దోమతెరలను ప్రతీ ఒక్కరూ నిద్రించే సమయంలో ప్రతీ ఒక్కరూ వినియోగించాలని ప్రసాద్ వివరించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్. యాదగిరేశ్వర రావు, పిహెచ్‌సి వైద్యులు యామినిప్రియ, సుష్మ, సచివాలయ ఉద్యోగులు, ఎఎన్ఎమ్‌లు, హెల్త్ అసిస్టెంట్లు చింతల నానిబాబు, కంచెం శ్యామూల్, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## మంత్రులను మర్యాధపూర్వకంగా కలిసిన కొట్టగుల్లి సుబ్బారావు

పాడేరు,జూన్22,ప్రభాతవార్త



రాష్ట్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత,రాష్ట్ర గిరిజనసంక్షేమశాఖ మరియు మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి బాధంమతలు స్వీకరించిన గుమ్మడి సంధ్యా రాణి, గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించినపల్లా శ్రీనివాస్‌లను అమరావతిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు మర్యాధ పూర్వకంగా కలిసి పూలగుచ్ఛాలను అంద జేసి శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాడేరు అసెంబ్లీ నియోజక వర్గంలో నెల కొని ఉన్న పలు సమస్యలను హోంమంత్రి అనిత, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి,టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లకు కొట్టగుల్లి సుబ్బారావు వివరించినట్టు స్థానిక విలేకరులకు తెలియజేసారు.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాధపూర్వకంగా కలిసిన జనసేన ఇన్‌చార్జి డా.గంగులయ్య

పాడేరు,జూన్22,ప్రభాతవార్త:



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, అటవీ, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొణిదల పవన్‌కళ్యాణ్‌ను మంగళగిరిలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ మరియు పాడేరు అసెంబ్లీ ఇన్‌చార్జి డాక్టర్ వంపూరు గుంగులయ్య శనివారం మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో మర్యాధపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు మూడు సింహాలజాతీయ చిహ్నంను గంగులయ్య బహుమతిగా అందజేసి పవన్‌కళ్యాన్‌కు శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే అరకు పార్లమెంట్,పాడేరు నియోజకవర్గాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్టు గంగులయ్య తెలిపారు.

## రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడుకి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి శ్రావణ్‌కుమార్

పాడేరు,జూన్22,ప్రభాతవార్త:



రాష్ట్ర శాసనసభా అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన నర్సీపట్నం ఎమ్మెల్యే,మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును అమరావతిలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ శనివారం మర్యాధ పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడుకి పూలబొకెను అందజేసి శుభాకాంక్షలు మాజీ మంత్రి శ్రావణ్‌కుమార్ తెలియజేసారు.

## బకాయి వేతనాలు చెల్లించకపోతే సమ్మెలోకి వెళ్తాం..

కశింకోట,జూన్ 22 ,ప్రభాతవార్త




కశింకోట మేజర్ పంచాయతీ వద్ద ఏ.పీ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటీయు అనుబంధం) కశింకోట పారిశుద్ధ్య కార్మికులు ఐదు నెలల బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని లేనిచో సమ్మెలోకి వెళ్తామని ధర్నా చేసి సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కే.రామాజీ,జి.వెంకటరమణ,కోశాధికారి కే.దేవుడు,సి.ఐ.టి.యు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు 2024 జనవరి నుండి చెల్లించవలసిన బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓ.అప్పారావు,ఈ.అర్జునమ్మ,ఈ.ఆదిలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## భూముల రి సర్వే రిపోర్టును అప్డేట్ చేయాలంటూ ఉగ్గినపాలెం రైతుల ఆందోళన

కశింకోట,జూన్ 22 ,ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గినపాలెం రెవెన్యూ రీ సర్వే చేసిన భూములను రెవెన్యూ అధి కారులు ఈ సర్వే రిపోర్ట్ ను అప్డెట్ చేయా లని ఉగ్గిన పాలెం రైతులు మట్టా సత్య నారాయణ రైతులు నివారం రెవె న్యూ అధికారులను కోరారు.మీ సర్వే చేసిన భూములను ఆన్లైన్లో అప్డెట్ చేయకపోవడం వల్ల భూములను అమ్మకము కొనుగోలు వంటి లావాదేవీలు ఆగిపోయామని వాపోయారు.దీనివలన భూముల రిజిస్ట్రేషన్లు గత మూడు నెలల నుండి జరగలేదని తెలిపారు.

### కొత్త ప్రభుత్వం నిర్ణయం మేరకు రెవెన్యూ సేవలు..

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిల్ చట్టం ను కొత్త ప్రభుత్వం రద్దు చేయడంతో రెవెన్యూ సేవలు ఆగిపోయాయని,కొత్త ప్రభుత్వం నిర్ణయం మేరకు తిరిగి రెవెన్యూ సేవలు ప్రారంభమవుతాయి.

-ఎల్.సుధాకర్,కశింకోట తహసిల్దార్

## విద్యుత్ సమస్య రాకుండా మూడో సరఫరా లైనులో పనులు

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త



మండలంలో విద్యుత్ సమస్య ఏర్పడినప్పుడు అంతరాయం లేకుండా వెంటనే విద్యుత్ సేవలను అందించడానికి మూడో లైనులో జంగిల్ క్లియిరెన్‌సపనులను చేయడం పూర్తి అయ్యిందని ఏఇ చిన్నబాబు అన్నారు. రాజవొమ్మంగి మండల కేంద్రానికి విద్యుత్ సరఫరా రంపచోడవరం నుండి వచ్చే 33/11 కె.వి. ద్వారా సబ్‌స్టేషన్‌కు వచ్చి అక్కడ నుండి గ్రామాలకు 11 కె.వి. ద్వారా అందుతోంది. ఈసమస్య ఏర్పడినప్పుడు కాకరపాడు నుండి విద్యుత్‌ను తీసుకోవడం జరుగుతుంది. ఈరెండు ప్రాంతాల్లో విద్యుత్‌సమస్య వచ్చినప్పుడు కాకినాడ జిల్లా ఏలేశ్వరం నుండి జె.అన్నవరం గ్రామం మీదుగా రాజవొమ్మంగి మండల కేంద్రానికి వచ్చే విద్యుత్ లైన్‌లో జంగిల్ క్లియిరెన్స్ పనులు చేయడం జరిగిందని ఏఇ చిన్నబాబు, సబ్ ఇంజనీర్ సురేష్‌కుమార్ తెలిపారు. 16 కి.మీ. అటవీప్రాంతం ప్రక్కనుండివిద్యుత్ సరఫరా లైన్లుపై చెట్టు కొమ్మలను తొలగించి, స్థంబాలు చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తీసివేసారన్నారు. ఈకార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, రాజవొమ్మంగి లైన్‌ఇన్‌స్పెక్టర్ డి.వీరబాబు, రాజేష్, బాపూజీ, కన్నపురాజుదొర, కొంగర చిన్న, కె.తమ్మయ్యలు ఈపనులను చేసారు.

## గిరిజన ఆశ్రమ విద్యార్థినుల ఆరోగ్య జాగ్రత్తలపై వైద్యసిబ్బంది అవగాహన కార్యక్రమం

రాజవొమ్మంగి, జూన్ 22, ప్రభాతవార్త



అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని జెడ్డంగి పిహెచ్‌సి వైద్యసిబ్బంది శనివారం హెచ్ఎం కొప్పు విక్టోరియా ప్రమీలారాణి అధ్యక్షతన నిర్వ హించారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రం చేసుకోవడానికి పాటించాల్సినపద్ధతులు, ఋతుక్రమణలో జాగ్రత్తలు, గుడ్ టచ్ బ్యాడ్‌టచ్, దోమతెరలు వినియోగం వంటి అంశాలను యం.యల్.హెచ్.పి. కుమారి, హెచ్‌విలు రమణ, చిన్నయ్యమ్మలు అవగాహన కల్పించారు. కుమారి, రమణ, చిన్నయ్యమ్మ, ఎఎన్ఎమ్ మల్లేశ్వరి, హెల్త్‌అసిస్టెంట్ పద్దరాజు, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్‌స్క్రైబ్ రేటింగ్‌ను అందుకున్నస్టాన్లీ లైఫ్‌స్టైల్స్ ఐపిఓ

జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త

దేశీయంగా అభివృద్ధి చెందిన సూపర్‌ప్రీమియం లగ్జరీ ఫర్నిచర్‌బ్రాండ్ స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఓ) కోసం ప్రముఖ బ్రోకరేజ్‌ల నుండి 'సబ్‌స్క్రైబ్' రేటింగ్‌ను అందుకుంది. ఇది బిడ్డింగ్ మొదటిరోజున పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయబడటానికి దారితీసింది. ఇది కంపెనీ బ్రాండ్ మరియు లగ్జరీ ఫర్నిచర్ మార్కెట్లో దాని వృద్ధిసామర్థ్యంపై పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని సూచిస్తుంది.విశ్లేషకులు ప్రదానంగా ఈ ఐపిఓట గురించి వెల్లడించిన ప్రధాన అంశాలలో స్టాన్లీలైఫ్‌స్టైల్స్ యొక్క బలమైన వ్యాపార నమూనా ఒకటికాగా విభిన్న ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియో మరొకటిగా నిలిచింది.

## ఐప్రొటెక్ట్ స్మార్ట్ టర్మ్ ప్లాన్‌పై మహిళలకు 15శాతం లైఫ్‌టైమ్ డిస్కౌంట్

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త

అత్యధిక అమ్ముడవుతున్న తమ టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఐప్రొటెక్ట్ స్మార్ట్ కోసం చెల్లించే మొత్తం ప్రీమియం లపై మహిళలకు ప్రత్యేకంగా 15శాతం లైఫ్‌టైమ్ డిస్కౌంటు ను అందిస్తున్నట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. అంతేగాకుండా ఉద్యోగం చేసే మహిళలకు తొలి ఏడాది ప్రీమియం పై అదనంగా 15శాతం డిస్కౌంటు ను అందిస్తున్నట్లు తెలిపింది తమకు తాము ఎంతగానో ప్రీమియంచే కుటుంబ సభ్యులకు ఆర్థిక భద్రతను అందించడంలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ఇది తోడ్పడగలదని సంస్థ పేర్కొంది. ఒక్కసారి ఆసుపత్రిలో చేరితే పట్టణ ప్రాంతాల్లోని ప్రవేటు ఆసుపత్రిల్లో ఖర్చులు రూ. 1లక్ష పైగానే ఉంటున్నాయి కాబట్టే ఇటువంటి తీవ్ర అనారోగ్య సమస్యలకు చికితస పొందేందుకు అవసరమైన ఆర్థిక వనరుల గురించి మహిళలు ముందుగానే ప్లాన్ చేసుకోవడం కీలకంగా ఉంటోంది. కుటుంబ శ్రేయస్సు కొసం జాగ్రత్తలు తీసుకుంటూ సంరక్షకులుగా ఉంటూ మహిళలు అనేక త్యాగాలు చేస్తారు. అలా స్ఫూర్తిమంతగా నిల్చే మహిళలకు గుర్తింపుగా మేము అత్యధిక ప్రజాదరణ పొందిన మా బీమా పాలసీకి సంబంధించి అన్ని ప్రీమియంపై 15శాతం లైఫ్‌టైమ్ డిస్కౌంటు నుప్రకటించడం గర్వకారణంగా భావిస్తున్నాం కుటుంబ ఆర్థిక వయ్యావహారాల్లో వర్కింగ్ ఉమెన్ కూడా సమాన బాధ్యతలు తీసుకుంటున్నారు. ఒక ప్రకటనలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పల్టా తెలిపారు.

## కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ యోగా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త




విశాఖపట్నంలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ పత్రీజీ పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్‌తో కలిసి మింది లోని జెడ్పి హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించింది. ఈవేడుకల్లో 150మంది విద్యార్థులుపాల్గొన్నారు. దీంతోపాటు పిలకవానిపాలెం సంఘంలో కోరమాండల్ నిర్వహించిన యోగ వేడుకల్లో 78మంది మహిళలు పాల్గొన్నారు. రెండు ఈవెంట్‌లు యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన పెంచడం ఆరోగ్యం శ్రేయస్సు కోసం దాని సమగ్ర విధానాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

## అనుమానిత వాహనాల తనిఖీలు

ఆనందపురం, జూన్ 22, ప్రభాతవార్త



ఆనందపురం మండలంలో ఇటీవల పేకాట ఆడుతూ పట్టుబడిన ప్రాంతాలలో శనివారం అనుమా నితుల వాహనాలను విస్తృతంగా తనిఖీ చేసినటు సీఐ తిరుపతిరావు చెప్పారు. ఇటీవల మండలంలోని గిడిజాల పంచాయితీ దిబ్బడి పాలెం సమీపంలో ఘట్టమనేని సుభాష్‌చంద్రబోస్ లేఔట్ దగ్గర గల బ్బడి పాలెం రోడ్డులోనూ రోడ్డులోనూ వాహనాలను తనిఖీ చేశామన్నారు. ఈ మేరకు ప్రతి ఒక్క వాహనం వివరాలను నమోదు చేశామని చెప్పారు. ఎస్ఐలు సంతోష్ శివలు రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని సీఐ తిరుపతిరావు ఈ సందర్భంగా చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరంలో 120మందికి పరీక్షలు

ఆనందపురం, జూన్ 22, ప్రభాతవార్త




జిల్లా అంధత్వ నివారణ సంస్థ స్థానిక అయ్యప్ప స్వామి సేవా సంఘ సంయుక్త ఆధ్వర్యంలో ఆనందపురంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో 120మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. 45మందికి శస్త్ర చకిత్సలు అవసరమని గుర్తించి సింహాచలంలోని శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఉచితంగా శ్కా చికిత్సలు చేయడానికి తరలించారు. అలాగే మరో ఎనిమిది మందికి వివిధ రకాల కంటి ఆపరేషన్లు చేయవలసి ఉందని గుర్తించారు. కార్యక్రమంలో సర్పంచ్ చందక లక్ష్మి, మాజీ సర్పంచ్ శ్రీనాథ్ సుశీల డాక్టర్లు వినయ్ వివేకవర్మ క్యాంప్ కోఆర్డినేటర్ వై రాజు ప్రసాద్ పాల్గొన్నారు.

## అతిసార వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

ఆనందపురం, జూన్ 22, ప్రభాతవార్త



వర్షాకాలంలో నీటి నిల్వలు ఉంటే అతి సార వ్యాధి ప్రభలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసికోవాలని జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాస్ ఆదేశించారు. స్దానిక మంలపరిషత్ కార్యాల యంలో శనివారం ఆయన పంచాయితీ కార్యదర్శులు అధికారులతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మంచి నీటి ట్యాంకులు బోర్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. మంచినీటి బోర్ల ఫ్లాట్ ఫామ్ లు శిధిలమైతే వాడుక నీరు బోర్లులోకి ఇంకి భూగర్భ జలం కలుషితం అవుతుందని చెప్పారు. అలాగే మంచినీటి పైపులు మురుగు కాలువల్లో ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచినీటి పథకం ట్యంకులలో క్లోరినేషన్ తప్పకుండా చేయాలన్నారు. మంచినీటి సమస్య ఏ ప్రాంతంలో కూడా ఉండకుండా అధి కారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా డిపిఓ శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంపీడీవో ఎం అప్పలనాయుడు ఈఓపిఆర్‌డి కే రామారావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ మూర్తి , పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీజగన్నాధస్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకం

అగనంపూడి, జూన్ 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 79వ వార్డు పరిధిలో అగనంపూడి సత్రం నందు కొలువైయున్న శ్రీ జగన్నాధ స్వామి ఆలయంలో శ్రీ జగన్నాధ స్వామి రధయాత్ర ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి స్థిరవారం ఉదయం 10 గంటలకు జేష్టాభిషేకం సందర్భంగా స్వామి వారికి 108కొబ్బరి బొండాలతో, 108 కళాశాలతో అభిషేకాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గురు సంతోష్ కుమార్ చేసి అనంతరం స్వామివారిని వినాయక అవతారంలో తయారుచేసి భక్తులకు దర్శనమిచ్చారు. జూలై 7వరకు స్వామివారికి నైవైద్యం కొబ్బరి నీళ్ళు సమర్పిస్తారు మరల స్వామివారి దర్శనాలు జులై ఏడు నుంచి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించారు.

## విజయవంతంగా అపోలోలో నాన్-సర్జికల్ ట్రాన్స్‌కాథెటర్ రీప్లేస్‌మెంట్

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త




ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో మల్టిపుల్ కోమోరబిడిటీస్‌తో ఉన్న నాన్-సర్జికల్ ట్రాన్స్‌కాథెటర్ రీప్లేస్ మెంట్ చికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు అపోలో కార్డియాలజీ వైద్యులు తెలిపారు. బృహద్ధమని సంబంధ రేసిన్ అనేది ఒక సాధారణ రుగ్మత అని దీనిలో బృహద్ధమని కవాటం కశ్య యొక్క సంకుచితం ఎడమ జఠరిక ప్రవాహం అవరోధానికి దారితీస్తుందన్నారు. ప్రస్తుతం ట్రాన్స్ కాథెటర్ బృహద్ధమని కవాట భర్తీ (టీఏవీఆర్) అనేది ఒక కొత్త పద్ధతిలో చికిత్స విధానం తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉందన్నారు. ఇది 90-95 శాతం సక్సెస్ రేటుతో పాటు తక్కువ మరణాల రేటు కలిగి ఉందన్నారు. వృత్తిరీత్య వైద్యుడైన 63 ఏళ్ళ పెషంట్ మధుమేహం, రక్తపోటు వంటి రుగ్మతలతో ఐదేళ్ల కిందట సీఏబీజీ చేయించుకున్నారన్నారు. ఇప్పుడు అతను సీఏఫ్ఎల్ వీసిస్టోలిక్‌ంక్షన్లో తీవ్రమైన కాల్సిఫిక్ ఆర్టి వేసితో బాధపడుతున్నారన్నారు. అతనికి అసిటిన్ కూడా ఉంద్నారు. దీని చికిత్స కోసం ఆస్కిటిన్ ఫ్లూయిడ్ ఇచ్చామని, అతని కరోనరీ యాంజియోగ్రామ్‌లో ఎల్ఏడి వ్యాధిని కూడా చూపించిందని తెలిపారు. దీని కోసం స్టెంటింగ్ చేశారని, అతను సీరం క్రియేటినిన్ , పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ మరియు మూత్రపిండ వ్యాధిని కూడా కలిగి ఉన్నారని తెలిపారు. వైద్యులు బృందంతో చర్చించిన తర్వాత తాము బృహద్ధమని కవాటం ట్రాన్స్‌కాథెటర్ రీప్లేస్మెంట్ చికిత్స విజయవంతంగా చేశామన్నారు. అపోలో ఉన్న అత్యాధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్డియాక్ కన్సల్టెంట్స్ డా॥ డికె బారువా, డా॥ నందకిషోర్‌పాణిగ్రహి, డా॥ జైదీప్‌త్రివేది, డా॥ చక్రధర్, డా॥ శశాంక్, కార్డియాక్ ఎలక్ట్రో ఫిషియోలోజి నిపెణులు డా॥ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వసముద్రం ఇంజనీరింగ్ కార్యకలాపాలు విస్తృతం

విశాఖపట్నం,జూన్21 ప్రభాతవార్త

విశ్వసముద్ర ఇంజినీరింగ్ ఆర్డర్‌బుక్‌తో భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల సంస్థగా పేరుగావిందని ఫైనింగ్ అండ్ కంట్రోల్ అధ్యక్షులు హరీష్ అగర్వాల్ తెలిపారు. దాని వ్యూహాత్మక పురోగతి ప్రక్రియలో భాగంగా విఎస్ గ్రూప్ దాని కీలక నాయకత్వ స్థానాలను బలోపేతం చేయడమే కాకుండా, అన్నిగ్రూప్ కంపెనీలలో బలమైన కార్యనిర్వాహక శ్రామిక శక్తిని నిర్ధారిస్తూ దాని నిర్వాహక స్థానాలను కూడా బలోపేతం చేస్తోందన్నారు. అగర్వాల తనతోపాటు కార్పొరేట్ ప్లానింగ్ ఎంఐఎస్,రిస్క్ మేనేజ్‌మెంట్, క్యాపిటల్ రైజింగ్ అండ్ స్ట్రక్చరింగ్ క్యాష్‌ఫ్లో మేనేజ్‌మెంట్, క్రెడిట రేటింగ్, ట్రెజరీ మేనేజ్‌మెంట్, స్టేక్‌హోల్డర్ మేనేజ్‌మెంట్ లో అద్భుతమైన నేపథ్యం అనుభవ సంపదను కలిగి ఉన్నారన్నారు. పని అనుభవంలో రిపోర్డింగ్ నియంత్రణ వ్యవస్థ లను అభివృద్ధి చేయడం బడ్జెట్ రిపోర్టింగ్, నగదు ప్రవాహాలను నిర్వహించడం రణాలపెంపు, ఈక్విటీ వాటాను తగ్గించడం రుణ పునర్నిర్మాణం, క్రెడిట్ రేటింగ్ వ్యాయామాలు టీమ్ బిల్డింగ్ వంటి బాధ్యతలు ఉంటాయి నిర్మాణం,మౌలిక సదుపాయాలు, విమానాశ్రయాలు మీడియాతో సహా వివిద పరిశ్రమలలో పనిచేశారని చెప్పారు.

## జూలై 27న అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ 17వ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

జగదాంబ, జూన్ 22, ప్రభాతవార్త



అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ (అఆఫౌండేషన్) 17వ రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జూలై 27వ తేదీ ఉదయం పది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు,అ.ఆ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ బైపాఅరుణ్‌కుమార్, అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పినిపే వెంకటరామకృష్ణ తెలిపారు. శుక్రవారం నగరంలోని సాయిబాబా వీధిలో గల బిఎకె చాంబ ర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూలై 27వ తేదీన తూర్పుగోదావరి జిల్లా కాకినాడ అంబేడ్కర్ భవన్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ 17వ రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌నకు రాజకీయాలకు అతీతంగా న్యాయవాదులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

న్యాయవాదులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఆర్థిక సహాయం, ఇళ్ళస్థ లాలు ఉచితంగా ఏర్పాటు చేయాలని కోరారు.దళితులు,బహుజనులపై జరుగుతున్న దాడులను, అత్యాచా రాలను అన్ని కట్టడిచేయడంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.రాజ్యాంగ పరిధిలో న్యాయ వాదులకు రావాల్సిన రాయితీలు అమలుచేయడంలో నిపుణుల కమిటిని ఏర్పాటు చేయాలన్నారు,ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిం చనున్నట్టు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌లో వివిధ ప్రాంతాల నుంచి అఆ ఫౌండేషన్ సభ్యులు సుమారు వెయ్యి మంది హాజరౌతారని తెలిపారు. సిఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కూటమి సభ్యులు గెలిచి ఎపి సంక్షేమాభివృద్ధిలో కృషిచేస్తారని వారికి ధన్యవాదాలు తెలిపారు.

హోమ్ మంత్రిగా వంగలపూడి అనితను నియమించినందుకు అంబేడ్కర్ ఆలోచనా ఫౌండేషన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు డా.తిగురుపల్లి బోసుబాబు,వాగుపల్లిచిన్నారావు, బొంటుకృష్ణారావు, పి. చలపతి, నాగకుమారి తదితర ఎఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్‌గా అయ్యన్న ప్రమాణం

### సంప్రదాయాలు పాటిస్తానని ప్రమాణం

అనకాపల్లి, జూన్ 22, ప్రభాతవార్త



చింతకాయల అయ్యన్నపాత్రుడును స్పీకర్‌గా తెలుగుదేశం పార్టీ ఎన్నిక చేయంతో సభ సాంప్రదాయాలు పాటిస్తానని నిన్న ప్రమాణం చేసి 24గంటలు కాకుండానే సాంప్రదాయాలకు తిలోదకాలు పలుకతు సభకు గైర్హాజర్ అవ్వడం బీసీలు పట్ల జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదని మాజీ శాసనమండలి సభ్యులు టీడీపీ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బుద్ధ నాగజగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. పెత్తందారుల పాలన కొనసాగించారిని మరో ఉదాహరణ వైసీపీ రాష్ట్ర కమిటీ చూసినట్లయితే మొత్తం రెడ్డి సామాజిక వర్గంతో నిండిపోయందని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వం పదవుల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన పోస్టులన్నీ తన సామాజిక వర్గం వారి కేటాయించి ప్రాధాన్యత లేని వాటికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు ఇచ్చారన్నారు. పేరుకు పేదలకు ప్రతినిధిగా చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి చేతలలో కాంట్రాక్టులు మద్యం ఇసుక, గనులు, గ్రావెల్, మట్టి వంటి అన్నీ కూడా దోచుకోవడానికి తనసామాజిక వర్గాల వారికే లైసెన్సులు ఇచ్చేసారని ఆయన మండిపడ్డారు. అనకాపల్లి నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గానికి చెందిన వారికోసం కొత్తూరు నర్సింగరావుపేటలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సామాజిక భవన నిర్మాణానికి స్థలం కేటాయిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాపు సామాజిక భవనానికి కేటాయించిన స్థలములో ఎటువంటి అనుమతులు లేకుండా వైసీపీ కార్యాలయాన్ని నిర్మిస్తున్నారని దానిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ ప్రధాన కమిషనర్ ఇటువంటి అనుమతులు లేని భవనాల నిర్మాణాలు జరుగుతుంటే తనకి ఏమీ పట్టనట్టు వ్యవహరించారని జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ దానికి సహకరించిన వారందరి పైన చర్యలు చేపట్టాలని జీవీఎంసీ నిధులు ఒక పార్టీ కార్యాలయానికి ఏ విధంగా కేటాయించారో తెలపాలని జగదీష్ డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే వెలగపూడి జన్మదిన వేడుకలు

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త



విశాఖ తూర్పు నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలుపొందిన వెలగపూడి రామకృష్ణబాబు జన్మదిన వేడుకలు శనివారం ఆరిలోవ 13వ వార్డులో వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే కుమారుడు వెలగపూడి ప్రతాప్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతులు మీదుగా బర్త్‌డే కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టి ఆనందరంగా గడిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, తెలుగు యువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి, వడిసేలు శ్రీనుతో పాటు వార్డు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## తూర్పు నౌకాదళ కమాండ్‌ను లడఖ్ ఎన్‌సీసీ క్యాడెట్లు సందర్శన

విశాఖపట్నం,జూన్22 ప్రభాతవార్త




లడఖ్ నుండి 30 మంది నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) క్యాడెట్‌లు బృందం తూర్పు నౌకాదళం ను సందర్శించారు. 10 రోజుల పర్యటన కోసం శనివారం నుండి వివిధ అంశాలపై వీరు నేవల్ డాక్‌యార్డులోని డాక్‌యార్డ్ అప్రెంటీస్ స్కూల్ నుండి శిక్షణ పొందిన వారితో కలిసి యోగా సెషన్‌తో జరుపుకున్నారు. భారత నౌకాదళం యొక్క పాత్ర సంస్థ ఈఎన్‌సీ యొక్క బాధ్యతలపై క్యాడెట్‌లు సమగ్రమైన బ్రీఫింగ్‌ను అందుకున్నారు. వారి బస సమయంలో విశాఖ ఓడలు. జలాంతర్గాములు తోపాటు ఎయిర్ స్టేషన్‌ల సందర్శనల ద్వారా ఈఎన్‌సీ యొక్క సముద్రపు కోణాలపై అడిగి తెలుసుకున్నారు. ఎన్‌సీసీ క్యాడెట్‌లు విశాఖపట్నంలో నావల్ ఎయిర్‌స్టేషన్ ఐఎన్ఎస్ డేగాలో కూడా పర్యటించారు. అక్కడ వారికి నావికావైమానిక కార్యకలాపాలు, ఎయిర్ స్క్వాడ్రన్‌లు వివిధ విమానాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారికి భారత నావికాదళం యొక్క విమానయాన సామర్థ్యాల అనుభవాన్ని పొందారు. ఎన్‌సీసీ ద్యాడెట్‌లను ప్రేరేపించడం ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జాతీయ భద్రతా సముద్ర సుంబధ ప్రయోజనాలలో భారత నౌకాదళం పాత్రపై మంచి అవగాహనను పెంపొందిచడం జరుగుతుంది.

## జగన్నాధస్వామి ఆలయంలో వైభవంగా జ్యేష్ఠాభిషేకం

విశాఖపట్నం,జూన్22 ప్రభాతవార్త



టౌన్‌కొత్త రోడ్డు వేంచేసియున్న శ్రీజగన్నాధస్వామి దేవస్థానంలో శనివారం శ్రీజగన్నాధ స్వామికి జ్యేష్ఠాభిషేకంను ఘనంగా నిర్వహించారు. జ్యేష్ఠాభి షేకం అనంతరం రెండు వారాల పాటు స్వామివారిని ఉక్కలో పెట్టే మళ్లీ వచ్చేనెల 6వ తేదీన నేత్రోత్సవం కార్యక్రమంతో స్వామివారి దర్శనాలు మొదలవు తాయి వచ్చే నెల 7న తొలి రధాయాత్ర జరుగు తుంది. 8 నుండి టర్నర్ సత్రం కళ్యాణమండపంలో దశావతారాలు ప్రదర్శిస్తాయి. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి టి.రాజగోపాల్ రెడ్డి, అర్చకులు జగన్నాధాచార్యులు, సురేష్ ఆలయ సిబ్బంది, అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాసనసభకు పూర్వవైభవం తీసుకురండి

### -అయ్యన్నకు పదవితో బీసీలకు సముచిత స్థానం -హోం మంత్రి అనిత

నక్కపల్లి, (అనకాపల్లి) జూన్ 22, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుంచి బీసీలకు పెద్దపేట వేస్తునే ఉందని ఇప్పుడు సీనియర్‌నేత అయ్యన్నపాత్రుడుకు స్పీకర్ బాధ్యతలు అప్పగించడం ద్వారా బీసీలకు సముచిత స్థానం దక్కింనట్లు మరో సారి నిరూపణ అయిందని హోం మంత్రి వంగల పూడి అనిత అన్నారు. శనివారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ 42ఏళ్ల అయ్యన్న రాజకీయ జీవితంలో చిన్నమచ్చ కూడా లేదని ఇది అరుదైన విషయమని అన్నారు. తాను రాజకీయంగా ఈ స్థితిలో ఉన్నాంటే అందుకు కారణం అయ్యన్న చూపిన మార్గదర్శకమేనని అన్నారు. అయ్యన్న అంటే రాజకీయ వర్గాల్లో ఒక బ్రాండ్ అని ఆయన తనలాంటి వారికి స్ఫూర్తి అని అన్నారు. 2019నుంచి 2024 వరకూ రాష్ట్ర చరిత్రంలో ఒక బ్లాక్ పిరియడ్ అని ఈ ఐదేళ్లలో అయ్యన్నపడిన కష్టాలు ఒక పోరాట ధీరున్ని తలపించిందని అన్నారు. 23కేసలు అయనపై అక్రమంగా బనాయించారని అయినప్పటికీ ఆయనలో భయం తాను చూడలేదని అన్నారు. దీనిపై ఆయనను ప్రశ్నించగా కేసులు పెట్టుకుంటే ఏమౌతుందమ్మా మహ అయితే ప్రాణాలు పోతాయి. పార్టీ జెండా కప్పుకుని చనిపోవడం కూడా అదృష్టమే కదా అని చెప్పడంతో తనాఉ చలించిపోయానని అన్నారు. ఆరు అడుగుల స్థలం కబ్జా చేసారంటూ వందలాది పోలీసులు చుట్టుముట్టినా ఆయన కానీ కుటుంబ సభ్యులు కాని బెదరలేదని అయ్యన్న మనవరాలు మూడేళ్ల చిన్నారని కూడా పోలీసులు ఇంటరాగేట్ చేసిన దుర్మార్గపాలన గత ఐదేళ్లలో నడిచిందని అన్నారు. మన రాష్ట్రంలో శాసనసభ సమావేశాలు ఇంటిల్లిపాది చూసేవారని గత ఐదేళ్లుగా ప్రజలు టీవీలో శాసనసభ సమావేశాలు చూడడం మానేసారని శాసనసభకు తిరిగి పూర్వవైభవం తీసుకురావాలని తాను కోరుకుంటున్నానని అన్నారు.


న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ల లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

మాడుగుల, చోడవరం

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 24-06-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ నెంబర్ 9848306312


## మాదకద్రవ్యాలకు బానిసై యువత భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారు

### అవగాహన సదస్సులో ద్వారకా ఏసీపీ రాంబాబు

ఆరిలోవ, జూన్ 22, ప్రభాతవార్త




మాదకద్రవ్యాల బారిన పడకుండా మీ పిల్లల్ని కాపాడావల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ద్వారకా ఎసిపి రాంబాబు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం తోటగరువు ఎర్నిదుర్గామాంబ కళ్యాణమండంలో ఆరిలోవ పోలీసువారు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ద్వారకా ఏసీపీ రాంబాబు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సదస్సుకు ఆరిలోవ పరిధిలో ఉన్న వివిధ సంఘాల పెద్దలు, గ్రామస్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో యువత మాదకద్రవ్యాలకు బారిసై బంగారు భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని, మద్యం, గంజాయిలాంటి చెడు వెసనాలకు అలవాటు పడి సులభంగా డుబ్బు సంపాదించాలనే ఆలోచనతో నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మీ పిల్లలను మంచి మార్గంలోకి నడిపించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. యువతకు డ్రగ్స్, అన్‌లైన్ మోసాలు, గంజాయి దుష్పరిణామాలపై, ట్రాఫిక్ నిబంధనలపై, సైబర్ క్రైమ్, మహిళలపై నేరాలు ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వీడియోల రూపంలో ప్రత్యక్షముగా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ, సీఐ గోవిందరావు, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, ఒమ్మి సన్యాసిరావు, బుడుమూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భీమునిపట్నం బ్రాంచ్ (కోడ్ - 01007), కోర్టు ఆవరణ ఎదురుగా, పాత బస్టాండ్, భీమునిపట్నం, విశాఖపట్నం

(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమునిపట్నం బ్రాంచ్ (కోడ్-01007), విశాఖపట్నం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత మరియు హామీదారు(లు): శ్రీ అలజంగి మధు, తండ్రి : అలజంగి ఎరకయ్య, ఎస్.నెం.237/3, డి.నెం.6-124/8, ఎస్-1, శ్రీ వెంకటాద్రి అపార్ట్‌మెంట్, సంపత్ నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530048. వేరొక చిరునామా: శ్రీ అలజంగి మధు, తండ్రి : అలజంగి ఎరుకయ్య, డి.నెం.11-106, అయ్యప్ప నగర్ కాలనీ, శివశక్తి నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530048. వేరొక చిరునామా: శ్రీ అలజంగి మధు, డి.నెం.2-23, ఇంధిరా నగర్, బలిజిపేట, చిలకపల్లి, విజయనగరం - 535557. వేరొక చిరునామా: శ్రీ అలజంగి మధు, తండ్రి : అలజంగి ఎరుకయ్య, డి.నెం.17-24, స్వతంత్ర నగర్, మధురవాడ బజార్ రోడ్డు, విశాఖపట్నం - 530048 (హెచ్ఎల్- 39528679437 సురక్ష - 39651857932) వారు తేది.15-04-2024 నాటికి రూ.55,54,533/- (అక్షరాల యాభై ఐదు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + తేది.16.04.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.16-04-2024న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా డిమాండ్ నోటీసు మరియు తేది.23.04.2024న సంక్షిప్త డిమాండ్ నోటీసు జారీచేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.21-06-2024న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.15-04-2024 నాటికి రూ.55,54,533/- (అక్షరాల యాభై ఐదు లక్షల యాభై నాలుగు వేల ఐదు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + తేది.16.04.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమునిపట్నం బ్రాంచ్ (కోడ్-01007), విశాఖపట్నం జిల్లా వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: "శ్రీ వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్" యొక్క మొత్తం స్థలం : విశాఖపట్నం, మధురవాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, టి.డి. నెం.44, మధురవాడ గ్రామం వద్ద సర్వే నెం.237/3 లోని 726 చ॥గ॥లు లేదా 606.936 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : పి. కృష్ణంరాజు గారికి చెందిన భూమి, పడమర : పి. రాంబాబు గారికి చెందిన భూమి, ఉత్తరం: జె. వెంకటేశ్వర్లు గారికి చెందిన భూమి.

షెడ్యూలు-బి : ఫ్లాట్ నెం.ఎస్-1 : విశాఖపట్నం, మధురవాడ ఎస్ఆర్ఓ, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, టి.డి. నెం.44, మధురవాడ గ్రామం, బ్లాక్ నెం.6, సంపత్ నగర్, ఎస్.నెం.237/3 వద్ద పైన తెలిపిన 726 చ॥గ॥లు లేదా 606.936 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలోని 51.0 చ॥గ॥లు లేదా 42.63 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంలో "శ్రీ వెంకటాద్రి" అపార్ట్‌మెంట్స్ రెండవ అంతస్తు నందు 1080 చ॥అ॥ల విస్తీర్ణం & స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ (కామన్ ఏరియాలు మరియు బాల్కానీలతో సహా)తో, ఎలక్ట్రికల్ సర్వీస్ నెం.116512C011 004337, అసెస్మెంట్ నెం.1086518009, డోర్ నెం.6/124/8ఎస్-1తో గల ఫ్లాట్ నెం.ఎస్-1 ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3332/2020, తేది.30.07.2020 ప్రకారం శ్రీ అలజంగి మధు, తండ్రి: అలజంగి ఎరకయ్య గారి పేరున కలదు. రెండవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.ఎస్-1 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్ మరియు మెట్లు, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

తేది : 21-06-2024
ప్రదేశం : భీమునిపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమునిపట్నం బ్రాంచ్

## ఇదే వినయం.. సంస్కారం.. గౌరవం అంటే..!

శృంగవరపుకోట, జూన్ 22 ప్రభాతవార్త :



ఎక్కడైనా ఎప్పుడైనా తోటి వారికి వినయంతో కూడిన గౌరవం ఇస్తాం అక్కడ మనకు తగ్గ తిరిగి గౌరవం లభిస్తుంది. ఆస్తులు అంతస్తులు ముఖ్యం కాదని ముందు వినయం. సంస్కారం, గౌరవం ముఖ్యమని పెద్దలు పదేపదే చెబుతుంటారు. అదే ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి నిరూపించుకున్నారు. శాసనసభలో జరిగిన ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం కార్యక్రమంలో కోళ్ళ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వద్దకు వెళ్ళి వారి చేతుల పట్టుకుని శుభాకాంక్షలు తెఇపిన ఆమె తన విదేయతను నిరూపించుకున్నారు. ఇదే కోళ్ళ లలితకుమారికు ఉన్న వినయం. సంస్కారం. గౌరవం అంటే..

## సుంకిలో గజరాజుల హల్‌చల్

గరుగుబిల్లి, జూన్ 22 ప్రభాతవార్త



మండలంలోని సుంకి గ్రామంలో ఏనుగులు హల్‌చల్ చేస్తున్నాయి. మరిపెంట ప్రాంతంలో సంచరించిన ఏనుగుల గుంపు శనివారం సుంకి సమీపంలో చేరుకున్నాయి. ఈ గ్రామంలో పామాయిల్ పంటలను ద్వంసం చేశాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఒకవైపు ఖరీఫ్ వరి నారుమడులు చేసేందుకు మరికొందరు వెనుక కంచె వేస్తున్నారు. ముమ్మరంగా పొలం పనులు జరగాల్సిన సమయంలో ఏనుగులు సంచరిడంతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. ఇదిలా ఉండగా ఏనుగులు ఉన్న ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నారు. సంబందిత అధికారులు స్పందించి ఏనుగులు గుంపును తరలించే చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంత వాసులు కోరుతున్నారు.

## పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పాచిపెంట, జూన్ 22 ప్రభాతవార్త



పత్తి పంట ప్రస్తుతం 15 నుంచి 25 రోజుల వయస్సు ఉందని రైతులు సరైన విధానంలో ఎరువులో పాటుగా సస్య రక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలో శనివారం మాతుమూరు రైతుభరోసా కేంద్రం పరిధిలో పత్తి పంటను పరిశీలించారు. ప్రస్తుతం రైతులు ఎక్కువగా నీటి రకాలను పండిస్తూ ఉండటం వల్ల రసంపీల్చు పురుగుల బెడద ఎక్కువగా ఉంటుందని ముందుగా ఐదు శాతం వేప కషాయం, వేప నూనె ఒక లీటరు నీటికి ఐదు మిల్లీలీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. భూమిలో వరి అయిన తేమ లేకపోవడం వల్ల రైతులు ఎరువులు వేయడం ఆలస్యం చేస్తున్నారని డిఎపి కాంప్లెక్స్ ఎరువులు ఆఖరి దుక్కలోనే వేసేయాలని అలా వేయనిచో వేరు వ్యవస్థ సరిగా అభివృద్ధి చెందదని ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపిస్తుందని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో యూరియా డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

## గిరిజన యూనివర్సిటీనీ కొత్తవలసలో కట్టాలి

కొత్తవలస, జూన్ 22 ప్రభాతవార్త



ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి వియానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసి గిరిజన యూనివర్సిటిని కొత్తవలసలో నిర్మించాలని ఒక వినతి పత్రాన్ని అందజేశారు. కొత్తవలస మండలం రెల్లి గ్రామంలో గిరిజన యూనివర్సిటీకీ భూములు కేటాయించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే శంకుస్థాపన చేసి యూనివర్సిటీకీ కాంపౌండ్ వాల్ కూడా టీడీపీ హయాంలో నిర్మించడం జరిగిందన్నారు. అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజన యూనివర్సిటీని పార్వతీపురం మన్యం జిల్లాకి తరలించడం జరిగింది. ఇతర ప్రాంతానికి తరలించే గిరిజన విశ్వవిద్యాలయాన్ని మళ్ళీ కొత్తలవలస ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతపాలెం సర్పంచ్ మాకెన నవీన్‌పాత్రుడు, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొట్టాన విజయ్‌కుమార్, ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శి చీపురుపల్లి సాగర్ కల్యాణ్ యూనిట్ ఇన్‌చాఇర్జ శ్రీరామూ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై దృష్టి సారించాలి : సిడిపిఒ రాజ్యలక్ష్మి



రామభద్రపురం, జూన్ 22 ప్రభాతవార్త :

అంగన్వాడీలో పౌష్టికాహారం సమృద్ధిగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఐసిడిఎస్ సిడిపిఒ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో పోషణ్‌పై అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని సెంటర్లో పౌష్టికాహారం లోపం వల్ల పిల్లలు సమృద్ధిగా అభివృద్ధి చెందుతారన్నారు. సిరిధాన్యాలు మానసిక అభివృద్ధి పెరుగుదలకు వంటి వాటిపై విస్తృతంగా ప్రసారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కె.కృష్ణకుమార్, సూర్యకళ, అంగన్వాడీ కార్యకర్త జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సంధ్యారాణి మొదటి స్పీచ్ ఆదుర్స్

సాలూరు, జూన్ 22 ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశంలో స్త్రీ,శిశు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి శనివారం ఉదయం మొదటిసారిగా ఎంతో ఉద్వేగ భరితంగా మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిపించి ఈ సభలో స్థానం కల్పించిన సాలూరు నియోజకవర్గ ప్రజలకు అలాగే మంత్రిగా అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ మసల్ని నమ్ముకున్న కోట్లాది మంది ప్రజలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు కావాలని అలాగే ప్రజా ప్రభుత్వం రావాలని కోరుకున్నారన్నారు. గడచిన గత ఐదేళ్ళు వైసిపి ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని అందుకే 151 సీట్ల నుంచి 11 సీట్ల ఇచ్చి ప్రజలు బాగా బుద్ధి చెప్పారన్నారు. అలాగే గత ప్రభుత్వం లాగా కాకుండా సభను ఎంతో హుందాగా జరపాలని విజ్ఞప్తి చేశారు.

## తోటపల్లి ఆలయ స్థల వివాదం

గరుగుబిల్లి, జూన్ 22 ప్రభాతవార్త :



తోటపల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న స్థలం శనివారం వివాదం చోటు చేసుకుంది. రెండు రోజుల కిందట ఆలయముఖ ద్వారానికి ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని ఆలయ అభివృద్ధి సంస్థ ప్రతినిధులు చదును చేసి వాహనాల నిలుపుదలకు అవసరమైన చర్యలు చేపట్టారు. అయితే తోటపల్లి గ్రామానికి చెందిన గణేష్‌రాజ్ కుటుంబ సభ్యులు ఏ స్థలంలో శనివారం కంచె ఏర్పాటు చేశారు. గణేష్‌రాజుకు నెలిమరిలో ఉంటున్న ఓ పార్టీ ప్రతినిధి మద్దతుగా నిలిచారు. స్తంభాల ఏర్పాటు చేసి మట్టి చదును చేస్తుండగా ఆలయ అభివృద్ధి ప్రతినిధులు గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ స్థలం తమదని గత 30 ఏళ్లుగా ఇక్కడ వ్యాపారం చేసుకుంటున్నామని గణేష్‌రాజ్ చెప్పారు. దీనిపై ఆలయ సంస్థ అభివృద్ధి ప్రతినిధులు డాక్టర్ డి.పారినాయుడు, ఎం.పకీర్‌నాయుడు, ఎం.వాసుదేవరావు, సీతమ్మనాయుడు తదితరులు శనివారం గురుగుబిల్లి తహశీల్దార్, ఎస్ఐకు ఫిర్యాదు చేశారు.

## అక్రమార్కుల అడ్డాగా సిబిఎం పాఠశాల కలెక్టర్‌కు ఫిర్యాదు

బొబ్బిలి, జూన్ 22 ప్రభాతవార్త :



బొబ్బిలిసిబిఎం పాఠశాల వందేళ్ల చరిత్ర కలది దీనినిప్రస్తుతం శిధివస్థకు చేరుకొని ఊడలతో పెకిలించి కొంతమంది అక్రమంగా స్వాదీనం చేసుకొని అమ్మ జూపడంపై సిబిఎం చర్చ ప్రెసిడెంట్ డేవిడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు. బొబ్బిలిలో సిబిఎం బాలికల పాఠశాల 1921లో కెనడియన్ బాప్టిస్ట్ మిషనరీవారు స్థలం కొనుగోలు చేసిఅప్పటి నుంచి పేద పిల్లలను చదివించారు. అప్పటించి బొబ్బిలి సిబిఎం స ంస్థతో పాఠశాల నడిపించుచున్నారు.ప్రస్తుతం అప్పటి సంస్థ ప్రతినిధులు వారి సొంతదేశానికి వెళ్లిపోయారు. అనంతరం ఎం రత్నకుమార్ సిబిఎం బాలికలు హైస్కూల్‌గా రిజిస్ట్రేషన్ చేయించుకొని విదా ్యర్థులు బాగోగులు చూడకుండా పాఠశాల శిధిలావస్థకు చేరుకున్నా పట్టించి కొకుండా అస్థలం అమ్మ జూపడంపై ఫిర్యాదు చేవసివచ్చిందని తెలియజేసారు. జిల్లా అధికార్లు ఈపాఠశాల పేదవిద్యార్థుల చదువుకు ఇతోదికంగా మీరు చర్యలు తీసుకొవాలని రత్నకుమార్ పై కాకినాడలో కూడా భూకబ్జాలుపై కోర్టుకేసులు ఉన్నాయని ఉన్నతాదికార్లు రత్నకుమారిని తప్పంచి మీరే ఒక అదికారిని నియమించి పేదవిద్యార్థులకు మేలు జరిగేటట్లు చేయాలని సిబిఎం ప్రేసిడెంట్ చైతన్య దేవిడ్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసారు.

## హైకోర్టు ఆదేశాలను పట్టించుకోని టిడిపి నాయకులు



బొబ్బిలి, జూన్ 22 ప్రభాతవార్త

తాడేపల్లిలో అన్ని అనుమతి పత్రాలు ఉన్నప్పటికి నిర్మాణంలో ఉన్న వైఎస్ఆర్ సీపీ కార్యాలయాలను టీడిపి ప్రభుత్వం కూల్చివేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యేశంబంగి వెంకట చినప్పల నాయుడు అన్నారు శనివారం వైసిపి కార్యలయంలో ఆయన విలేకర్లసమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈబభవనాలై ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకొని కూల్చడం మంచిది కాదన్నారు. హైకోర్టు ఆదేశాలను కూడ పక్కని పెట్టిదౌర్జన్యంకు పాల్పడడం అందరు గమనిస్తున్నారని అన్నారు.వైఎస్ఆర్ నాయకులు పై దౌర్జాన్యాలుకు దిగితే మిగతా క్యాడర్ ఎలా ఉంటాదో ఆలోచించాలని అన్నారు.ఈకార్యక్రమంలో వైఆర్‌సిపి జేఏసి ఇన్‌చార్జి శంబంగివేణు గోపాలనాయుడు, బొబ్బిలి పట్టణపార్టీ అద్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు జడ్పీటీసి పెద్దింటిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## హతవిధి!..ఏమిటి దుస్థితి



మెంటాడ, జూన్ 22 ప్రభావార్త

మండలంలోని జగన్నాథపురం పంచాయతీకి ఆనుకుని ఉన్న జయతి రెవెన్యూలో లక్ష్మీపురం పొలిమేరలో ఎర్నమ్మ గుడిని స్థలం కబ్జా చేసి కంచె వేయడం భక్తులకు నానా ఇబ్బంది కలుగుతుందని గ్రామస్తులు అంటున్నారు. కనీసం మూడు సెంట్లు స్థలం అయినా కేటాయించకలేక ఒక మీటరు స్థలం మాత్రమే గుడికి కేటాయించి తదుపరి అక్రమణకు గురైందని ప్రజలు అనుకుంటున్నారు. దశాబ్దాలుగా అక్కడ ఒక వేప చెట్టు ఉండేది పెళ్లి కూతురు, పెళ్లికొడుకు ఇడుమట్టు సంబరాలు పూజలు తదితర వాటిని ఆ గుడి దగ్గర పూజలు చేసుకుని నత్యం ఉన్న స్థలాన్ని ఇలా ఆక్రమించుకుని కబ్జా చేయడం దారుణమని గ్రామస్తులు ఆరోపణ చేస్తున్నారు. సంబందిత అధికారులు దీనిపై దృష్టి సారించి గుడి నిర్మాణం కోసం కనీసం మూడు సెంట్లు స్థలాన్ని ఇచ్చి మరి కబ్జాదారులపై చర్యలు తీసుకుని ఇప్పించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు తాలాడ సన్నిబాబు మృతి

### నివాళులు అర్పించిన ప్రముఖులు

నెల్లిమర్ల,జూన్ 22 ప్రభాతవార్త



నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన సిపిఐ నాయకుడు, ఆ పార్టీ నియోజక వర్గ కమిటి కార్యదర్శి, ప్రముఖ సాంఘిక నాటక రంగ కళాకారుడు, పలు అవార్డుల గ్రహీత తాలాడ సన్నిబాబు (76) శుక్రవారం రాత్రి మృతి చెందారు. మూడు రోజుల క్రితం గుండెపోటుకు గురై విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. సన్నిబాబు మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. సిపిఐ నాయకుడుగా ఐదు దశాబ్దాల కాలంపాటు క్రియాశీలక రాజకీయాలు నెరపి, ఎన్నో పోరాటాల్లో కీలక పాత్ర పోషించారు. అలాగే కార్మిక రంగంలో తనదైన ముద్ర వేసుకున్నారు. కళారంగంలో మంచి పేరు సాధించారు. 1960-90 మధ్య కాలంలో ఎన్నో సాంఘిక నాటక పోటీల్లో పాల్గొని తన నటనా నైపుణ్యంతో ఎన్నో అవార్డులు సాధించి జరజాపుపేట గ్రామానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టారు.సాంఘిక సేవకుడుగా పేరు గాంచారు. వందలాది మంది అశ్రునయనాల మధ్య జరజాపుపేటలో శనివారం ఉదయం అంత్యక్రియలు జరిగాయి. సన్నిబాబుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

### నివాళులు అర్పించిన ప్రముఖులు

సన్నిబాబు పార్థివ దేహాన్ని మాజీ ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు సందర్శించి నివాళులు అర్పించారు. సంఘ సేవకుడు సన్నిబాబు అని గుర్తు చేశారు. నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు,పార్టీ నాయకులు నల్లి శ్రీనివాసరావు, తుమ్ము నారాయణమూర్తి, టిడిపి నాయకులు అవనాపు సత్యనారాయణ కాళ్ల రాజశేఖర్, జనసేన నాయకులు ఎం.ఎం.నాయుడు, అవనాపు మురళీకృష్ణ, పాండ్రంకి సత్య నారాయణ, నల్లి బంగారు చంద్రశేఖర్, దొంక కృష్ణ తదితరులు నివాళులు అర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు, సన్నిబాబు పార్థివ దేహంపై సిపిఐ జెండా కప్పి జోహార్లు పలికారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## గురుకుల మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోండి

నెల్లిమర్ల, జూన్ 22 ప్రభాతవార్త :



జిల్లాలోని బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న మిగులు సీట్ల భర్తీకి సంబంధించి ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని నెల్లిమర్లలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఉషారాణి శనివారం తెలిపారు. ఏ పాఠశాలలో చేరాలని విద్యార్థులు ఆశిస్తున్నారో అదే పాఠశాలలో వారికి ఈ నెల 27న ప్రవేశ పరీక్ష జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్షకు ఆధార్ కార్డు జెరాక్స్‌తో హాజరుకావాలని ఆమె సూచించారు.

## భర్తే హంతకుడు

### మిస్టరీ కేసును ఛేదించిన పోలీసులు.. పోలీసుల అదుపులో హంతకుడు

గజపతినగరం, జూన్ 22 ప్రభాతవార్త :



మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో ఈ నెల 16న జరిగిన ఓ మిస్టరీ మర్డర్ కేసును గజపతినగరం పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ఎన్నో మలుపులు తిరిగిన ఈ కేసులో భర్తే హంతకుడు గా పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈమేరకు హంతకుడుని అదుపులోనికి తీసుకుని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి బొబ్బిలి డిఎస్‌పి పి.శ్రీనివాసరావు శనివారం విలేకర్లకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 16వ తేదీ రాత్రి బంగారమ్మపేట గ్రామం నంచి తమ ఇంటిపై దాడి చేస్తున్నారంటే ఒక వ్యక్తి నుంచి 100కు ఫోన్ వచ్చింది. వెంటనే అక్కడికి వెళ్లిన పోలీసులకు తాడుతూరి తనూజ అనే వివాహిత విగత జీవిగా కనిపించింది. ఆమె చనిపోయిన చోట ఉన్న సెల్‌ఫోన్‌లో మెసేజ్‌లను గమనించిన పోలీసులు అదే గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి తనను మానసికంగా వేధిస్తున్నాడని తన ఆత్మహత్యకు ప్రసాదే కారణమని పేర్కొన్నట్లు గుర్తించారు. అయితే ఆ సమయంలో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి ఆ దిశగా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. పోస్టుమార్టం రిపోర్టులో తనూజ మృతి హత్య అని తేలింది. దీంతో ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్‌పి సూచనల మేరకు డిఎస్‌పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గజపతినగరం సిఐ ప్రభాకరరావు, ఎస్ఐ యు.మహేష్ తమదైన కోణంలో లోతైన దర్యాప్తు చేయగా ఆశ్చర్యకరమైన విషయాలు బయటకు వచ్చాయి. తనూజను భర్త నక్క జగదీశ్వరరావు నైలాన్ తాడు సహాయంతో హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. నిందితుడు అయిన భర్త జగదీశ్వరరావు ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో సిఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.

### పథకం ప్రకారం హత్య

భర్త నక్క జగదీశ్వరరావు భార్య తనూజను ఓ పథకం ప్రకారం హత్య చేసినట్లు డిఎస్‌పి శ్రీనివాస్ తెలిపారు. హంతకుడు జగదీష్ కొన్ని నెలల క్రితమే తనూజను ప్రేమ వివాహం చేసుకున్నాడు. అయితే తనూజకు ఇంకొకరితో అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో హత్యకు పాల్పడినట్లు డిఎస్‌పి తెలిపారు. ఇందుకు సినిమా స్టైల్‌లో ఓ పథకం రచించి ఆ పథకం ప్రకారం గ్రౌండ్ వర్క్ చేశాడు. తానే భార్య ఫోన్‌లో మెసేజ్‌లు సృష్టించాడు.మర్డర్ ఎలా చేయాలో యుట్యూబ్ వీడియోలు డౌన్‌లోడ్ చేసుకుని మరీ అధ్యయనం చేశాడు. ఆ ప్రకారం చేతికి గ్లౌజులు ధరించి నైలాన్ తాడు సహాయంతో హత్య చేశాడని తెలిపారు. మర్డర్ సమయంలో తాను జమ్ము కాశ్మీర్‌లో విధి నిర్వహణలో ఉన్నట్లు నమ్మించాడు. అయితే విషయాలన్నీ పోలీసులు అధునాతన సాంకేతిక నైపుణ్యంతో ఛేదించారు. ఈ మేరకు జగదీష్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి హత్యా పరికరాలను, ద్విచక్రవాహనాన్ని సీజ్‌చేశారు.

## మాదక ద్రవ్యాలకు బానిస కావొద్దు : ఎస్.ఐ గోపాలరావు



లక్కవరపుకోట, జూన్ 22 ప్రభాతవార్త :

మాదక ద్రవ్యాలకు బానిస అయితే జీవితం నాశనం అవుతుందని అందుకే గంజాయి హెరాయిన్, కొకైన్, మద్యం వంటి మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిస కావద్దని ఎస్.ఐ గోపాలరావు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎల్.కోట మండల కేంద్రంలో ప్రపంచ మాదక ద్రవ్య నిరోధక దినోత్సవం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రపంచలో డ్రగ్స్ వాడే వారి సంఖ్య పెరిగి పోవడం ముఖ్యంగా యువత డ్రగ్స్‌కి బానిస కావడం వల్ల వారి జీవతాలు నాశనం అయిపోతున్నాయన్నారు. సమాజానికి, కుటుంబానికి బారంగా తయారవుతున్నారన్నారు. అందుకే మత్తుకు గురి చేసి డ్రగ్స్ జోలికి ఎవరూ వెళ్లవద్దని సూచించారు. ఈ ర్యాలీలో ఎ.ఎస్.ఐ శ్రీనివాస్, ఎల్.కోట హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం



మెంటాడ, జూన్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లాపరిషత్ హైస్కూల్ నందు ఆంధ్ర ఎస్.ఐ బొడ్డుదేవి ఆధ్వర్యంలో పిల్లలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వాడటం వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని వాటికి దూరంగా ఉండి కృషి చేయాలని అటువంటి వ్యక్తులు మీ దృష్టిలో పడినప్పుడు పోలీసులకు తెలియజేయాలని విద్యార్థులను కోరారు.

## తోటపల్లి మాజీ సర్పంచ్ మార్కొండ సత్యంనాయుడు ఆకస్మిక మృతి

గరుగుబిల్లి, జూన్ 22 ప్రభాతవార్త



మండలంలోని తోటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మార్కొండ సత్యంనాయుడు (85) శనివారం ఉదయం 8 గంటలకు ఆకసి ్మకంగా మృతి చెందారు. తోటపల్లి దేవసాథనానికి భూమి విరాళంగా ఇచ్చి భూదాతగా నిలిచారు. ఈయన సర్పంచ్‌గా, తోటపల్లి దేవస్థానం దర్మకర్తగా, కో ఆపరేటివ్ బ్యాంకు మెంబర్‌గా పదవులు అలంకరించారు. సర్పంచ్ మృతి పట్ల గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. ఈయన మరణానికి ప్రజాప్రతినిధులు, డోల్ల పారినాయుడు తదితరులు సంతాపం తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



## కోరమండల్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు

టెక్కలి, జూన్ 22 ప్రభాతవార్త



కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో కాకినాడలోని వాకలపూడి జెడ్పీహెచ్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9, 10 తరగతులకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. యోగా గురువు రాఘవనంద నేతృత్వంలో ఈ యోగా కార్యక్రమం జరిగింది.

## దండుగోపాలపురంలో విత్తనాలు పంపిణీ

సంతబొమ్మాళి, జూన్ 21 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం రైతు భరోసా కేంద్రంలో ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వరి విత్తనాలను శనివారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెట్లతాండ్ర సర ్పంచ్ పంగ అసిరినాయుడు, ఆరికవలస సర్పంచ్ గున్న దండాసి, దండుగోపాలపురం మాజీ సర్పంచ్ ఆరంగి వసంతరావు, సంతబొమ్మాళి మండలం ఐటిడిపి అధ్యక్షులు బెండి అరుణ్‌కుమార్‌లు రైతులకు అందించారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఈ విత్తనాలు ఈ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆరంగి మధు, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆనంద్‌తో పాటు రైతులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలింపియడ్‌లో సంతబొమ్మాళి విద్యార్థులు ప్రతిభ

సంతబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త



సిమ్స్ ఒలింపియడ్‌లో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు చక్కని ప్రతిభ కనబర్చి ర్యాంకులు సాధించారు. ఈ మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు వివరాలు అందించారు. పదో తరగతికి చెందిన తంగి జగదీశ్వరరావు జోనల్‌స్థాయిలో 3వ ర్యాంక్ సాధించగా యండ తేజ రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించాడు. ఆరో తరగతికి చెందిన నారం సంతోష్, జోనల్‌స్థాయిలో 7వ ర్యాంకు సాధించగా, తంగి ప్రణీత జోనల్ స్థాయిలో 21వ ర్యాంకు సాధించింది. అలాగే ఎల్.పవన్‌కుమార్ జోనల్ స్థాయిలో 15వ ర్యాంక్ సాధించగా కె.వసంత రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంక్ సాధించాడని హెచ్‌ఎం తెలిపారు. ప్రతిభ పరీక్షలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులకు హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలి

### ఎంపీడీఓ బాలసుబ్రహ్మణ్యం

వీరఘట్టం, జూన్ 22 ప్రభాతవార్త



ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ ఎం.వి.బాల సుబ్రహ్మణ్యం సూచించారు. శనిఆరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరోగ్యశాఖ, వెలుగు సిబ్బందితో పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనతగా గుర్తించిన వారిని హిమోగ్లోబిన్ శాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. అదే విధంగా ఐదేళ్లలోపు పిల్లల్లో పోషకాహార ఎదుగుదల లోపం గుర్తిస్తే వాటిని అధిగమించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. బాలికల ఆరోగ్యం, పౌష్టికాహారం, సరైన వివాహ వయస్సుపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. డ్రైడే కార్యక్రమాలు శాఖల సమన్వయంతో నిర్వహించి ప్రజలు పాటించేలా చైతన్యం కల్పించాలన్నారు. జ్వర నిర్ధారణ పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించి చికిత్స అందజేయడం ద్వారా వ్యాధి తీవ్రత చెందకుండా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపీఎం శివున్నాయుడు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గొంతు, జబ్బవాపు నివారణ టీకాలు తప్పనిసరి

### పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త

పశువులకు వర్షాకాలం ఎక్కువగా వ్యాప్తి చెందే గొంతు, జబ్బవాపు వ్యాధికి పాడి రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నివారణ టీకాలు తప్పనిసరిగా పశువులకు వేయించాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం కురుడు, రామయ్యపేట, బావాజీపేట, యరకయ్యపేట, చౌదరి కొత్తూరు గ్రామాల్లో ఉచితంగా గొంతువాపు మరియు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలను 431 పశువులకు వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవ్వడంతో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ వ్యాధి నివారణ టీకాలు మండలంలో వేయడం జరుగుతుందని, కావున రైతులందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. చూడి చివరి మాసాలలో ఉన్న పశువులకు మరియు మూడు మాసాలలోపు దూడలకు గాను ఈ టీకాలు వేయకూడదన్నారు. మిగిలిన అన్ని పశువులకు వేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు సంవర్ధక సహాయకులు అనంతరావు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయని, ఎక్కువగా ఆరు మాసాలు వయసు పైబడిన దూడలు, పెద్ద వయస్కులైన అన్ని పశువులు ఈ వ్యాధి బారిన పడుతుంటాయని వ్యాధి సోకిన పశువలలో 90శాతం మరణాలరేటు ఉంటుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు మేత ఆపడం, లేవలేకపోవడం, 104-106 డిగ్రీల జ్వరం, గొంతు వాపు, దవడలు, గంగడోలు వాపు, ముక్కు నుంచి స్రావాలు కారడం, నోటి నుంచి చొంగ కారడం, అప్పుడప్పుడు పారడం, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడి 3-5 రోజుల్లో చనిపోతుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది వి.ఎ.ముకుందరావు, జెవిఓ వెంకటరత్నం, నారాయణరావు, గోపాలమిత్ర ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజల రుణం తీర్చుకుంటారు.. విద్యకు మరింత ప్రాధాన్యం

బూర్జ, జూన్ 22 ప్రభాతవార్త



రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక సంఖ్యలో అభిమానం చూపించి, అఖండ మెజార్టీ ఇచ్చి ఉప్పెనలా విజయభేరీ మోగించిన ప్రజల రుణం తీర్చుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాదరావు తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనేపు రామకృష్ణనాయుడు అన్నారు. శనివారం ఓవిపేట ఆదర్శ పాఠశాలలో ప్రభుత్వం అందించిన బ్యాగ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బెల్టు, షూలతో కూడిన కిట్లును విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మనిషిని గుర్తింపు తీసుకు వచ్చే విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ముఖ్యంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వం అందించే ఈ కిట్లను సద్వినియోగం చేసుకుని ఇష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని వారు కోరారు. ఈ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులందరూ ప్రథమశ్రేణిలో నిలిచి ఈ మండలానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారని ముఖ్యంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకు అధ్యాపకులకు పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శ్యాంసుందర్, ధనుంజయరావు, కమిటీ సభ్యులు హనుమంతు గోపి, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు బుడుమూరు సత్యనారాయణ, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక పెద్దలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాథస్వామి చందనోత్సవం



ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త

ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం జగన్నాథస్వామి చందనోత్సవం వైభవంగా జరిగింది. స్థానిక పెద్దజగన్నాథస్వామి ఆలయంలో జేష్ట పౌర్ణమి సందర్భంగా బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథస్వామికి జేష్టాభిషేకాలు నిర్వహించారు. మండపంపై దేవతలను ఆవాహనం చేసి అభిషేకాలు నిర్వహించిన అనంతరం చందనం పూసారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి 12 రకాల పూలతో పుష్పయాగం నిర్వహించారు. అమావాస్య వరకు చీకటి గదిలో జగన్నాథస్వామిని ఉంచి 15 రోజుల పాటు దర్శనాలను నిలుపుదల చేశారు. పక్షం రోజుల పాటు వడపప్పు, పానకం, పండ్లు మాత్రమే నైవేద్యంగా నిర్వహిస్తారు. పద్మకుమార్ ఆచార్యులు, రామకృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లలతో వివాహిత అదృశ్యం

ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త



డొంకూరు గ్రామానికి చెందిన చీకటి రాములమ్మ తన ఇద్దరు పిల్లలతో అదృశ్యమైనట్లు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో భర్త చీకటి చంద్రయ్య ఫిర్యాదు చేశారు. చేపల వేట చేసుకునే చంద్రయ్యకు రాములమ్మతో 9ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు అమ్మాయిలు. పెద్దపాప శ్రావ్య (8), రెండవ పాప శృతి (5). వీరి మధ్య ఎటువంటి తగాదాలు లేకపోగా ఈ నెల 13న ఇంటిలో ఎవరూ లేని సమయంలోతన ఇద్దరి ఆడపిల్లలతో కనిపించకుండా పోయిందని ఇదే విషయమై గ్రామపెద్దల సమక్షంలో ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదని చెప్పారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై ఎస్.లక్ష్మణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వల్లభరాయ గెడ్డ స్మశానవాటికలో గ్యాస్ ఆధారిత శవదహన యంత్రం ఏర్పాటుకు చర్యలు

ఇచ్ఛాపురం, జూన్ 22 ప్రభాతవార్త




స్థానిక వల్లభయరాయుని గెడ్డ స్మశానవాటికలో గ్యాస్ ఆధారిత శవదహన యంత్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు రోటరీ క్లబ్ ప్రతినిధులు చెప్పారు. ఈ మేరకు రోటరీ క్లబ్ ఆవరణలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించారు. 10లక్షల రూపాయల విలువ గల ఈ యంత్రం ప్రాజెక్టుకు డాక్టర్ వేదవ్యాస్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. డాక్టర్ దక్కత త్రినాథరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజలు అడిగిన సందేహాలకు పైడిశెట్టి దినేష్‌కుమార్ సందేహాలను నివృత్తి చేశారు. మరికొంత మంది దాతలు కూడా ముందుకు రావడంతో నెల రోజుల్లో అన్ని వార్డుల ప్రజలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ప్రతినిధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రోహిత్, బాక తులసీదాస్‌రెడ్డి, ప్రదీప్, కాళ్ల ధర్మారావు, బచ్చు జగన్, మాటూరి సూర్యం, రావి గిరికృష్ణ, కాళ్ల జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథస్వామికి ఘనంగా జ్యేష్టాభిషేకం

వీరఘట్టం, జూన్ 22 ప్రభాతవార్త

జ్యేష్ట పౌర్ణమి సందర్భంగా శనివారం స్థానిక శ్రీ జగన్నాథస్వామి దేవతామూర్తుల వారికి దేవాదాయ శాఖ ఈఓ మురళీకృష్ణ నేతృత్వంలో వంశపర్య అర్చకులు లింగరాజు రథో ఆధ్వర్యంలో జ్యేష్టాభిషేకం (దేవస్నానం)ను నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలు, పళ్ల రసాలు, నారికేలాలతో స్వామి వారికి అభిషేకాన్ని పెద్దఎత్తున నిర్వహించారు. జూలై 6వ తేదీన చత్ర ప్రతిష్ట, 7వ తేదీన మొదటి రథాయాత్ర, 11వ తేదీన హీరాపంచమి, 15వ తేదీన మారు రథాయాత్ర ఉంటుందని వారు వివరించారు.

## టీడీపీ మండల నాయకుడిని సత్కరించిన ఐకెపి సిబ్బంది

ఆముదాలవలస, జూన్ 22 ప్రభాతవార్త



ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారి చేపట్టిన సందర్భంగా శనివారం తొగరాం గ్రామంలో ఆముదాలవలస మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్‌ను ఆముదాల వలస మండల సమాఖ్య సిబ్బంది, వెలుగు ఎపిఎం పైడి కూర్మారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లా డుతూ కొత్త ప్రభుత్వం ఆశయాలకు అనుగుణంగా సిబ్బంది అందరూ పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మితో పాటు అకౌంటెంట్ కళ్యాణి, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్, క్లస్టర్ కోఆర్డినేటర్లు రమణ, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయరంగానికి రానున్నది స్వర్ణయుగం

### పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు రాంప్రసాద్

సంతబొమ్మాళి, జూన్ 22 ప్రభాతవార్త



వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు నేడు కొలువుదీరిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని సంతబొమ్మాళి మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్ అన్నారు. ఈ మేరకు మర్రిపాడులోని తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని దేశ స్థాయిలో తీసుకు వెళ్ళిల జిల్లా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన దివంగత కింజరాపు ఎర్రన్నాయుడు వారసుడు ప్రస్తుతం కే ంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టడం అలాగే జిల్లాపై పూర్తి పట్టు ఉన్న రాష్ట్ర మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు బాధ్యతలు చేపట్టడం ఈ జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేశారని అందులో వ్యవసాయ, వంశధార తదితర రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగం ఎప్పుడు సంతోషంగా ఉంటుందో అప్పుడు అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలిపారు. ఇందులో బాగంగానే చెరువులు, వ్యవసాయ కాలువలు వంశధార కాలువలను అభివృద్ధి చేసే దిశగా అచ్చెన్నాయుడు వ్యూహరచన చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల కాలంలో చెరువులు మరమ్మతులు గాని కాలువలు మరమ్మతులు గాని చేయలేదని తెలిపారు. అందుకే ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో పశువులు తాగేందుకు కూడా నీరు లేని పరిస్థితి ఉందని తెలిపారు. ఈ జిల్లాలో ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉన్న అచ్చెన్నాయుడు ఇటీవల కాలంలో అధికారులతో సమీక్ష చేస్తూ రైతాంగానికి ఎటువంటి ఇబ్బంది తలెత్తే పరిస్థితి రానివ్వొద్దని అధికారులను సూచించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. గతంలో రైతుభరోసా కేంద్రాల ద్వారా ఇష్టారాజ్యంగా విత్తనాలు ఎరువులు పంపిణీ జరిగేదని అన్నారు. ప్రస్తుతం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా లబ్ధి చేకూరేలా వ్యూహరచన చేస్తున్నారని తెలిపారు. ప్రతీకార దాడులు ఉండవని ఎన్నికల వరకే రాజకీయాలని ఆ తర్వాత సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం అని భరోసా ఇచ్చారు.

## కూన రాకకు భారీ ఏర్పాట్లు

ఆముదాలవలస, జూన్ 22 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ రాకకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సీనియర్ టీడీపీ మండల పార్టీ నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్ తెలిపారు. రవికుమార్ ఉదయం 8.30 గంటలకు అమరావతిలో బయలుదేరి విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు 9.30 గంటలకు వస్తారని తెలిపారు. జిల్లా నుంచి సుమారు 500 కార్లు బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా వచ్చి పైడి భీమవరం నుంచి నేరుగా ర్యాలీగా రావడం జరుగుతుందని తెలిపారు. రవికుమార్ గెలిచిన తర్వాత శాసనసభలో ప్రమాణస్వీకారం చేసి నియోజకవర్గానికి మొదటిసారిగా వస్తున్న సందర్భంగా టీడీపీ, బిజెపి, జనసేన, రవికుమార్ అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని కోరారు. అలాగే మూడున్నర గంటలకు ఆముదాలవలసలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూన రవికుమార్ పూలమాల వేసి అక్కడ నుంచి ర్యాలీగా బయలుదేరి కృష్ణాపురం జంక్షన్ దగ్గర భారీ బహిరంగ సభ నిర్వహించబడునని అన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఉన్న ప్రజలందరూ హాజరై ఈ కార ్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు

సంతకవిటి, జూన్ 22 ప్రభాతవార్త



మండలంలో గల నాగావళినదికి ఆనుకుని ఉన్న తమరం రంగరాయ పురం జావాం ఇసుక ర్యాంపులను ఎలక్షన్ ముందు నిలుపుదల చేయడం జరిగింది. వాటి ముందు ప్రోక్లయిన్‌తో గోతులు తీయడం జరిగింది. ట్రాక్టర్లు వెళ్లకుండా వాటిని తహశీల్దార్ తిరుమల రావు, ఎస్సై శంకరరావు తదితర అధికారులు పరిశీలించడం జరిగింది. అక్రమ తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవల్సి వస్తుందని ఆదేశించారు.

## డ్రగ్స్‌పై అవగాహన సదస్సు



సంతకవిటి, జూన్ 22 ప్రభాతవార్త

మండలంలో శనివారం ఇంటర్మీడియెట్ కళాశాలలో డ్రగ్స్ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ డ్రగ్ తీసుకోవడం వల్ల వచ్చే నష్టాలను గురించి తెలిపారు. డ్రగ్స్ వాడినప్పుడు ఎవరైనా దొరికినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. విద్యార్థులు చాలా మంది డ్రగ్స్‌కు అలవాటు పడి ఇంటి దగ్గర ఉన్న సొమ్మును ఖర్చు పెడుతూ డ్రగ్స్‌కు అమ్ముడుపోయి చదువులు పోగొట్టుకుంటున్నారు. దయచేసి విద్యార్థులందరూ మంచిగా చదువుకుని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్సై పోలీస్ సిబ్బంది చెప్పారు.

## రామారావుకు ఆశ్రయం కల్పించిన సీతయ్య ఫౌండేషన్

కంచిలి, జూన్ 22 ప్రభాతవార్త




25 సంవత్సరాల క్రితం కుటుంబ సభ్యుల ఆదరణకు దూరమైన గోకర్ల రామారావు (56)కు సీతయ్య పౌండేషన్ నిర్వాహకులు గుల్ల మోహన్, రమేష్‌లు ఆశ్రయం కల్పించారు. హైదరాబాద్‌లో భవన నిర్మాణ కార్మికుడిగా పని చేస్తూ దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై పరిస్థితుల ప్రభావంతో ఒంటరిగా సోంపేటలోని శ్రీపోలమాంబ అమ్మవారి గుడి ప్రాంగణంలో ఆశ్రయం పొందుతూ అన్నపానాలకు ఎదురు చూస్తున్న అభాగ్యున్ని మానవతా దృక్పదంతో స్పందించి శనివారం సీతయ్య ఫౌండేషన్‌లో ఆశ్రయం కల్పించారు.

## శాంతి భద్రతలను పరిరక్షించాలి : జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక



బూర్జ, జూన్ 22 ప్రభాతవార్త

శాంతిభద్రతలను పరిరక్షించేందుకు పని చేయాలని శ్రీకాకుళం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్‌పోలీస్ జి.ఆర్.రాధిక పోలీసులకు ఆదేశించారు. శనివారం బూర్జ పోలీస్‌స్టేషన్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖ రికార్డులను పరిశీలించారు. బూర్జ మండలంలో నేరస్తుల గూర్చి ఇక్కడ పరిస్థితి గూర్చి ఎస్సై జి.వి.ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రజల పట్ల సోదరభావంతో మెలగాలని, నేరాలు గూర్చి వివరించాలని ప్రస్తుతం గ్రామాల్లో సంచరిస్తున్న కొత్త వారి గూర్చి సమాచారం అందజేయాలని రాత్రి వేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని పరిస్థితులను అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి మొక్కలు నాటారు. మొక్కలను నాటడంతో సరిపెట్టుకోకుండా ప్రతినిత్యం దృష్టి సారించి నీరుపోసి పెంచాలని పోలీసులకు సూచించారు. ఎస్పీతో పాటు ఆముదాలవలస సిఐ దివాకర్, ఎస్సై జీవీ ప్రసాద్, పోలీసులు ఉన్నారు.







23-6pg10.qxd:23-6pg10.qxd 1/1/02 6:07 AM Page 1



# వెస్టిండీస్ ఆల్‌రౌండ్ షో

## 9 వికెట్ల తేడాతో విక్టరీ.. వరల్డ్ కప్ సెమీస్ నుండి అమెరికా ఔట్



**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, సూపర్ 8లో వెస్టిండీస్ బోణీ కొట్టింది. అమెరికాను 9 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించి సెమీస్‌కు వెళ్లకుండా ఇంటి దారి పట్టించింది. అమెరికా నిర్దేశించిన 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 1 వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలోనే ఛేదించింది. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్ వేదికగా టాస్ గెలిచిన వెస్టిండీస్ అమెరికాను తొలుత బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. బ్యాటింగ్ చేసిన అమెరికా 19.5 ఓవర్లలో 128 పరుగులకే ఆలౌట్ అయింది. విండీస్ బౌలర్లు పసికూన అమెరికాకు చుక్కలు చూపించారు. కట్టుదిట్టంగా బంతులేస్తూ వికెట్లు పడగొట్టారు. అమెరికా జట్టు ఓపెనర్లలో స్టీవెన్ టేలర్ 7 బంతుల్లో 2 పరుగులతో పూర్తిగా నిరాశపరచగా, ఆండ్రీస్ గౌస్ 16 బంతుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్‌తో రాణించాడు. వన్‌డౌన్ బ్యాటర్ నితీష్ కుమార్ 19 బంతుల్లో 20 పరులుగులు, 2 ఫోర్లు చేసి ఫర్వాలేదనిపించాడు. మిగిలిన వాళ్లలో ఒక్కరు కూడా కనీసం 20 పరుగుల మార్క్‌ను అందుకోలేకపోయారు. ఆరోన్ జాన్స్ 11 బంతుల్లో 11 పరుగులు, కోరే ఆండ్రసన్ 15 బంతుల్లో 7 పరుగులు, మిలింద్ కుమార్ 21 బతుల్లో 19 పరుగులు, వ్యాన్ సచల్‌క్వాక్ 17 బంతులోలన 18 పరుగులు, నోత్స్ కింజీ 1 పరుగు చేయగా, హర్మీత్ సింగ్ ఒక్క పరుగు కూడా చేయ లేదు. ఈ క్రమంలో కేవలం 128 పరుగులకు మాత్రమే పరిమితమైంది. వెస్టిండీస్ బౌలర్లలో పేసర్లు ఆండ్రీ రసెల్ 3 వికెట్లు, అల్జారీ జోసెఫ్ 2 వికెట్లు పడగొట్టగా, స్పిన్నర్లలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోస్టన్ చేజ్ 3/19తో పొదుపుగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీయగా, గుడకేశ్ మోటీకి 1 వికెట్ దక్కింది. ఇక లక్ష్య ఛేదనలో అమెరికా నిర్దేశించిన 129 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వెస్టిండీస్ 1 వికెట్ కోల్పోయి 10.5 ఓవర్లలోనే అధిగమించింది. విండీస్ ఓపెనర్ షాయి హోప్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 39 బంతుల్లోనే 4 ఫోర్లు, 8 సిక్సర్ల సాయంతో 82 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరో ఓపెనర్ జాన్సన్ చార్ల్స్ 14 బంతుల్లో 15 పరుగులు, 2 ఫోర్లు, నికోలస్ పూరన్ 12 బంతుల్లో 27 పరుగులు, 1 ఫోరు, 3 సిక్స్‌లతో నాటౌట్‌గా నిలిచాడు. షాయి హోప్‌తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.


**విండీస్‌కు సజీవంగా సెమీస్ ఆశలు**

సొంత గడ్డపై జరుగుతున్న సూపర్-8 మ్యాచ్‌లలో గ్రూప్ 2లో భాగైన వెస్టిండీస్ తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో ఓడింది. ఈ క్రమంలో తమ రెండో మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా అడుగులు వేసిన కరేబియన్ జట్టు అమెరికాను ఓడించి జయభేరి మోగించింది. షాయి హోప్ విధ్వంసకర ఇన్నింగ్స్ కారణంగా కేవలం 10.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన వెస్టిండీస్ నెట్ రన్ రేటును +1.814తో భారీగా పెంచుకుంది. గ్రూప్-2లో 4 పాయింట్లు, నెట్ రన్ రేటు +0.625తో టాపర్‌గా దక్షిణాఫ్రికా, 2 పాయింట్లు, నెట్ రన్ రేటు +0.412తో ఇంగ్లండ్ ఉండగా, అమెరికాపై గెలుపుతో వెస్టిండీస్ ఆ రెండు జట్ల కంటే మెరుగైన స్థితిలో నిలిచింది. అంతేకాకుండా టీ 20 వరల్డ్ కప్ సెమీస్ ఆశలను సజీవం చేసుకుంది. ఇదే సమయంలో అమెరికా ఆడిన రెండింట ఓడి టోర్నీ నుండి దాదాపు నిష్క్రమించింది.

## వరల్డ్‌కప్‌లో భారత్ మహిళా ఆర్చర్లకు గోల్డ్ మెడల్



**ఢిల్లీ:** వరల్డ్ కప్‌లో భారత్ ఆర్చరీ స్టార్ త్రయం సురేఖ, అదితి, పర్నీత్ గోల్ట్ మెడల్ సాధించింది. టర్కీ వేదికగా వరల్డ్ కప్‌లో మహిళల కాంపౌండ్ ఆర్చరీ విభాగంలో ఎస్తోనియాతో శనివారం జరిగిన మ్యాచ్ మూడో స్టేజ్‌లో నెగ్గిన వెన్నం సురేఖ, అదితి స్వామి, పర్నీత్ కౌర్‌లకు వరల్డ్ కప్‌లో హ్యాట్రిక్ పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ త్రయం ఎస్తోనియాకు చెందిన టాప్ సీడ్ లిసెల్ జాట్మా, మీరీ మరితా, మారిస్ టెట్స్‌మన్‌తో తలపడి 232-229 తేడాతో నెగ్గారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్, మేలో షాంఘైలో జరిగిన వరల్డ్ కప్ స్టేజ్ 1, స్టేజ్ 2లోనూ ఈ త్రయం స్వర్ణ పతకం సాధించడం విశేషం.



## టెన్నిస్ టోర్నీ సెమీస్‌లో తెలంగాణ ప్లేయర్ సహజ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల టోర్నీలో తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. అమెరికాలోని కన్సాస్ రాష్ట్రంలోని విచిటా సిటీలో నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ టెన్నిస్ టోర్నీలోలో భాగంగా జరిగిన సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లోసహజ6-1,6-1తో పోలాండ్‌కు చెందిన ఒలీవియా లిన్సెర్‌పై విజయం సాధించింది. గంటా 44 నిముషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదు సార్లు బ్రేక్ చేసింది.

ఆట

## యూరోప్ ఫుట్‌బాల్ ఛాంపియన్స్ ఫైనల్లో స్పెయిన్




**ఢిల్లీ:** యూరోపియన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో స్పెయిన్ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి చేరుకుంది. ఇప్పటికే ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మూడుసార్లు విజేత స్పెయన్ తాజాగా నాకౌట్‌కు చేరకుంది. జర్మనీలోని గెల్సెన్‌కిర్చెన్‌లో జరిగిన గ్రూప్-బి మ్యాచ్‌లో స్పెయిన్ 1-0తో డిఫెండింగ్ ఛాంప్ ఇటలీపై విజయం సాధించింది. మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకువెళ్లింది. 55వ నిముషంలో రికార్డో కలఫియోరి స్పెయిన్ విన్నింగ్ గోల్ అందించాడు. అలాగే ఇంగ్లండ్, డెన్మార్క్ మధ్య జరిగిన గ్రూప్-సి మ్యాచ్ 1-1తో డ్రాగా ముగిసింది. ఇక గ్రూప్-ఈ పోరులో ఉక్రెయిన్ 2-1తో స్లొవేకియాను ఓడించింది. మరోవైపు కోపా అమెరికా టోర్నీలో డిఫెండింగ్ ఛాపియన్ అర్జెంటీనా శుభారంభం చేసింది. గ్రూప్-ఎ మ్యాచ్‌లో 2-0తో కెనడాపై గెలిచింది. జులియన్ అల్వారెస్ 49వ నిముషం, లువాటరో మార్టినెజ్ 88వ నిముషంతో చెరో గోల్ చేశారు. ఈ రెండు గోల్స్‌కు కెప్టెన్ లియోనల్ మెస్సీ సపోర్టు ఇచ్చాడు.

## ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులే లక్ష్యం

### క్రికెట్, కబడ్డీ, చెస్ క్రీడలు చేర్చే ఆలోచన

### ఒలింపిక్స్ కమిటీతో ఇండియా చర్చలు



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఒలింపిక్స్-2036 క్రీడలకు గాను ఆతిథ్య హక్కులు దక్కించుకోవాలని భారత్ పట్టుదలతో ఉంది. ఈ లక్ష్యంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. దీనికి సంబంధించి అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీ (ఐఒసీ)తో హోస్టింగ్ బిడ్ గురించి కీలక చర్చలు త్వరలో జరగనున్నాయి. ఈ హోస్టింగ్ బిడ్ దక్కించుకునేందుకు భారత్ క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మిషన్ ఒలింపిక్ సెల్ (ఎంఒసి) ఒక సమగ్ర నివేదికను సైతం సిద్ధం చేసింది. అంతేకాకుండా ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్, కబడ్డి, చెస్, ఖోఖో, స్క్వాష్, యోగాలను చేర్చాలనే ప్రతిపాదనతో ఉంది. ఒలింపిక్స్ హక్కులు, కొత్త క్రీడలను చేర్చే అంశాలపై 2024 పారిస్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీతో భారత్ కీలక చర్చలు జరపనుంది. ఒక వేళ భారత్ 2036 ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు పొందినట్లయితే ఈ 6 రకాల క్రీడలను ఒలింపిక్స్‌లో ప్రదర్శించ అవకాశం కలుగనుంది. ఫలితంగా ఒలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య కూడా పెరిగే వీలుంటుంది. అయితే ఆతిథ్య హక్కులు పొందడం అంత సులువేం కాదు. హోస్టింగ్ రైట్స్ కోసం ఇప్పటికే భారత్‌తో పాటు, ఇండోనేషియా, పోలెండ్, మెక్సికో, టర్కీ దేశాలు బిడ్ వేసే పనిలో ఉన్నాయి. దీంతో ఒలింపిక్స్ ఆతిథ్య హక్కులు సాధించకోవడంలో ఆయా దేశాలతో భారత్ పోటీ పడాల్సి ఉంటుంది. కాగా వచ్చే ఏడాది అంతర్జాతీయ ఒలింపిక్స్ కమిటీకి కొత్త అధ్యక్షుని ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నిక తర్వాతే ఆతిథ్య హక్కులపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అంతర్జాతీయ ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం ఆతిథ్య దేశానికి ఒకటి లేదా అంతకంటే ఎక్కువ క్రీడలను చేర్చాలని ప్రతిపాదించే హక్కు ఉంటుంది. ప్రతిపాదించే క్రీడలు ఆ దేశంలో బాగా ప్రసిద్ధి చెంది, మిగిలిన ఖండాల్లోనూ ఆ ఆటలు ఆడాల్సి ఉంది. ఈ క్రమంలో ఒలింపిక్స్ ఆతిథ్య హక్కుల బిడ్ విజయవంతం అయితే ప్రతిపాదించిన ఈ 6 ఈవెంట్లను 2032 ఒలింపిక్స్‌లో భారత్ ప్రవేశపెట్టనుంది.

## అఫ్ఘాన్‌తో భారత్ హోం మ్యాచ్‌లు

### వన్డే, టి 20 సిరీస్‌ల షెడ్యూల్ ఖరారు

**ఢిల్లీ:** దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత ఆఫ్ఘనిస్థాన్ మరోసారి భారత్‌లో తమ హోమ్ మ్యాచ్‌లు ఆడనుంది. ఉత్తరప్రదేశ్ వేదికగా బంగ్లాదేశ్‌తో వన్డే, టీ 20 సిరీస్ ఆడనుంది. జూలై 25వ తేదీ నుండి అగస్టు 6 వరకూ ఈ సిరీస్ సాగనుంది. జూలై 25వ తేదీన మొదటి వన్డే, 27న రెండో వన్డే, 30న మూడో వన్డే జరగనుంది. అలాగే అగస్టు 2, 4, 6 తేదీల్లో టీ 20 సిరీస్ ఆడనుంది. ఇందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డుకు అనుమతినిచ్చింది. ఆఫ్గన్ సిరీస్ తర్వాత టీమిండియా బాంగ్లాదేశ్‌తో సెప్టెంబరులో టెస్టు సిరీస్ ఆడనుంది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగగా తొలి టెస్టు సెప్టెంబరు 19 నుండి 23 తేదీ వరకూ చెన్నైలో జరగనుండగా, రెండో టెస్టు సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 1వ తేదీ వరకూ కాన్పూర్ వేదిక కానుంది. కాగా తమ దేశంలోని పరిస్థితుల దృష్ట్యా ఆఫ్గనిస్థాన్ 2019లో భారత్ వేదికగా వెస్టిండీస్‌తో ద్వైపాక్షిక సిరీస్ ఆడింది. నాడు వెస్టిండీస్‌తో టెస్టు మ్యాచ్‌తో పాటు, మూడు మ్యాచ్‌ల వన్డే, టీ 20 సిరీస్‌లను లక్నోలోని ఏకనా స్టేడియం వేదికగా ఆఫ్గనిస్థాన్ ఆడింది. ఇప్పుడు మరల ఉత్తరప్రదేశ్‌లో భారత్‌తో తలపడనుంది.



# వాణిజ్యం

## ఐపిఒకు అలైడ్ బ్లెండర్స్

**ముంబై, జూన్ 22:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ మేకర్ అలైడ్ బ్లెండర్స్ కంపెనీ ఎంట్రీ ఇవ్వబోతోంది. ఈ కంపెనీ ఉత్పత్తులు ఇప్పటికే దేశంలో చాలా మంది కస్టమర్లను కలిగి ఉన్నాయి. తాజాగా కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1500 కోట్లను దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి సమీకరించాలని చూస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ ఇష్యూ జూన్ 25న ప్రారంభం కానుంది. ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేసేందుకు జూన్ 25 నుంచి 27 వరకు అవకాశం ఉంది. అయితే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఇది ఒకరోజు ముందుగానే అందుబాటులో ఉండనుంది. ఇష్యూ తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.7,860 కోట్లుగా ఉండనుందని బ్రోకరేజ్ సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను షేరుకు రూ.267-281గా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ఇష్యూను పరిశీలిస్తే ఇందులో రూ.వెయ్యి కోట్లకు తాజా ఈక్విటీ షేర్ల జారీ ఉండగా, మిగిలిన రూ.500 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ రూపంలో జరగనుందని కంపెనీ వెల్లడించింది. ఓఎఫ్ఎస్ కింద బీనా కిషోర్ ఛబ్రియా, రేషమ్ ఛబ్రియా, జితేంద్ర హేమ్‌దేవ్, నీషా కిషోర్ ఛబ్రియా తమ షేర్లను విక్రయిస్తారు. తాజా ఐపిఒ ద్వారా కొత్తగా సేకరించిన మొత్తంలో రూ.720 కోట్లను కంపెనీ రుణాల చెల్లింపుకు వినియోగించనున్నట్లు వెల్లడైంది. ఒక భాగం సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగించబడుతుంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ రుణాలు మొత్తం రూ.808కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే రుణ భారాన్ని తగ్గించుకునేందుకు ఐపిఒ సొమ్మును లిక్కర్ కంపెనీ వినియోగించాలనిచూస్తోంది. అలైడ్ బ్లెండర్స్ భారత్‌తో పాటుగా అంతర్జాతీయంగా మద్యపానీయాలతయారీ, మార్కెటింగ్, విక్రయ వ్యాపారంలోఉంది. కంపెనీ ఉత్పత్తిపోర్ట్‌ఫోలియోలో విస్కీ,బ్రాందీ, రమ్, వోడ్కాతో సహావివిధ రకాల భారతీయులు తయారు చేసిన విదేశీ మద్యం ఉన్నాయి. కంపెనీ ఇప్పటికే ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ,స్టెర్లింగ్ రిజర్వ్ విస్కీ, జాలీరోజర్ రమ్, క్లాస్ 21 వోడ్కా వంటి బ్రాండ్ల కింద తన విక్రయాలను నిర్వహిస్తోంది.




## పోస్టల్ కస్టమర్లకు అలర్ట్..

**న్యూఢిల్లీ, జూన్ 22:** దేశంలోని కోట్లాది మంది గ్రామీణ, పట్టణ ప్రజలు ఎన్ని బ్యాంకింగ్ సంస్థలు వచ్చినా ఇప్పటికీ వారు నమ్మేది పోస్టల్ సర్వీసులే. అయితే ఈ సారి స్కామర్లు పోస్టల్ వినియోగదారులను టార్గెట్ చేయడంతో చాలా మంది నష్టపోతున్నారు. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. మోసగాళ్లు ఇప్పటికే దేశంలో అనేక కొత్త పద్ధతులను వినియోగించి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అనేక ప్రభుత్వ సంస్థల పేర్లను ఉపయోగిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. అయితే తాజాగా వీరు ఇండియా పోస్ట్ పేరును పెద్ద స్థాయిలో మోసాలకు వినియోగించడం వెలుగులోకి వచ్చింది. ఈ కొత్త రకం మోసంలో ముందుగా ఇండియా పోస్ట్ పేరుతో మోసగాళ్లు ప్రజలకు మెసేజ్ పంపిస్తున్నారు. వారు ఆ మెసేజ్‌లో ఒక వెబ్ లింక్ పంపుతారు. మీకు పార్శిల్ డెలివరీ కోసం 48 గంటల్లో చిరునామాను ఇవ్వాలని మోసగాళ్లు సదరు మెజేజ్ ద్వారా అడుగుతున్నారు. ఇండియా పోస్ట్ పేరుతో ప్రజలకు వస్తున్న ఈ ఫేక్ మెసేజ్‌పై ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలను హెచ్చరిస్తోంది. ఈ వ్యవహారంపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్ ద్వారా ప్రజలను జాగ్రత్తగా ఉండాలని కోరుతూ ఒక పోస్ట్ షేర్ చేసింది. నేరగాళ్లు పంపిస్తున్న ఫేక్ మెసేజ్‌లోని లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అందువల్ల ఇలాంటి మెసేజ్‌లతో జాగ్రత్తగా ఉండాలని వారు కోరుతున్నారు. చిరునామాను అప్‌డేట్ చేయాలంటూ ఇండియా పోస్ట్ పేరుతో సైబర్ మోసగాళ్లు పంపిన లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం చోరీకి గురయ్యే అవకాశాలున్నాయి. వారు పంపిన లింక్ ద్వారా వ్యక్తుల ఫోన్లలోకి మాల్వేర్ చేర్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ ప్రైవేట్ డేటా చోరీకి గురై ప్రజలను అప్రమత్తంగా చేస్తోంది. ఇండియా పోస్ట్ ఇలాంటి సందేశాలను కస్ట మర్లకు పంపదని పిఐబి వెల్లడించింది.



## 200% పెరిగిన స్టార్టప్స్

**ముంబై, జూన్ 22:** భారత అంతరిక్ష రంగం సాధించిన ఘనత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రపంచ దేశాలు భళా భారత్ అనే రేంజ్‌లో సక్సెస్ సొంతం చేసుకుంది. అగ్ర రాజ్యాలు సైతం అందుకోలేని కీర్తి సంపాదించింది. వరుస విజయాలతో అలరారుతున్న ఈ రంగంలోకి అడుగుపెట్టేందుకు పలుస్టార్టప్ కంపెనీలు సైతం ముందుకు వచ్చాయి. దీంతో గతంలో ఎన్నడూ లేని విధంగా దేశీయ అంతరిక్ష రంగం రూపురేఖలు మారిపోయాయి. అంతరిక్ష రంగం అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న విధానపరమైన నిర్ణయాలే కారణమని సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. దాని ఫలితంగానే గత రెండేళ్లలో స్పేస్ స్టార్టప్‌ల సంఖ్య ఏకంగా 200 రెట్లు పెరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తమ ప్రభుత్వం ప్రోత్సహించినట్లు గుర్తు చేశారు. 2021తో పోలిస్తే 2030 నాటికి గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారత్ వాటా 4 రెట్లు పెరగనుందని భావిస్తున్నట్లు చెప్పారు. అంతరిక్ష విభాగానికి సంబంధించి 100 రోజుల ప్రణాళిక, దేశ స్పేస్ రంగం ప్రస్తుత పరిస్థితి, భవిష్యత్తు అవకాశాలు, ఇతర మిషన్ల గురించి నిర్వహించిన సమావేశానికి మంత్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టులను సమీక్షించారు. కేవలం గత 8 నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లు ఈ రంగంలోకి పెట్టుబడులుగా వచ్చినట్లు స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని భరోసా ఇచ్చారు. ప్రధాని మోడీ ప్రకటించిన 'అమృత్ కాల్' సమయంలో 'సబ్కా ప్రయాస్'లో భాగంగా అంతరిక్ష రంగంలో 450 ఎంఎస్‌ఎంఇలు నెలకొల్పబడ్డాయన్నారు. ప్రపంచ స్పేస్ ఇండస్ట్రీలో భారత అంతరిక్ష రంగం వాటా 2 శాతంగా ఉన్నట్లు తెలిపారు. ఇది 2030 నాటికి 8, 2047 నాటికి 15శాతానికి చేరుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఈ రంగంలో భారీ ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉన్నట్లు చూస్తున్నామన్నారు.





## క్రెడ్-ఫోన్‌పేపై ఆర్‌బిఐ కొత్త రూల్స్

**ముంబై, జూన్ 22:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంతదాస్ నేతృత్వంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతోంది. అయితే ఈ సారి ఆ ప్రభావం ఫిన్ టెక్ కంపెనీలతో పాటు క్రెడిట్ కార్డు యూజర్లపై కూడా పడుతోంది. దేశంలోని ఫిన్‌టెక్ కంపెనీలైన ఫోన్ పే, క్రెడ్, బిల్ డెస్క్, ఇన్ఫిబీమ్ అవెన్యూస్ వంటి సంస్థలపై ఆర్‌బిఐ తాజా నిర్ణయం ప్రభావం ప్రతికూలంగా పడుతోంది. రిజర్వ్ బ్యాంకు ప్రస్తుతం దేశంలోని క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులను ఆర్‌బిఐ కేంద్రీకృత బిల్లర్ నెట్‌వర్క్ ద్వారా మళ్లించాలని అన్ని ఫిన్‌టెక్, బ్యాంకింగ్ సంస్థలను ఆదేశించింది. కొత్త నిబంధనలు జులై 1 నుంచి అమల్లోకి రాబోతున్నాయి. దేశంలోని క్రెడిట్ కార్డుల వ్యాపారంలో అగ్రగామిగా కొనసాగుతున్న ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు ఇప్పటి వరకు క్రెడిట్ కార్డు చెల్లింపుల కోసం ఆర్‌బిఐ పేర్కొన్న విధంగా బిబిపిఎస్‌ని ప్రారంభించలేదు. వాస్తవానికి ఈ బ్యాంకులు సంయుక్తంగా దేశంలో దాదాపు 5 కోట్ల కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులను కస్టమర్లకు జారీ చేసిన విషయం విదితమే. అయితే జూన్ 30 లోపు అన్ని క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులను భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ ద్వారా పూర్తి చేయాలని ఇప్పటికే రిజర్వ్ బ్యాంకు స్పష్ట మైన ఆదేశాలను జారీచేసింది. వాస్తవానికి ఫోన్ పే, క్రెడ్ వంటి ఫిన్ టెక్ కంపెనీలు ఇప్పటికే బిబిపిఎస్ సభ్యులుగా ఉన్నప్పటికీ, క్రెడిట్ కార్డులను జారీచేసిన ఆర్థిక, బ్యాంకింగ్ సంస్థలు తమ తరపు నుంచి ఆదేశాలను పాటించనందున జూన్ 30 తర్వాత సదరు ఫిన్ టెక్ సంస్థలు బిల్లులను ప్రాసెస్ చేయలేవని వెల్లడైంది. ఈ ఫిన్‌టెక్‌లు సజావుగా నడవాలంటే రుణదాతలు జూన్30లోపు ఆర్‌బిఐ నిబంధనలకు కట్టుబడి ఉండాలి. అయితే ఆర్‌బిఐ తన నిబంధనను పాటించేందుకు 90 రోజులు గడువు కావాలని ఒక ప్రధాన చెల్లింపుల సంస్థ సిఇఒ కోరినట్లు తెలుస్తోంది.



## కంది, శనగపప్పు నిల్వలపై పరిమితులు

**న్యూఢిల్లీ, జూన్ 22:** కంది, శనగ పప్పు నిల్వలపై కేంద్రం పరిమితులు విధించింది. టోకు వర్తకులు 200 మెట్రిక్ టన్నులు, రిటైలర్లు 5 మెట్రిక్ టన్నులు, ప్రి రిటైల్ అవుట్‌లెట్‌లో 5 మెట్రిక్ టన్నులు, బిగ్ చెయిన్ రిటైలర్లు డిపోల్లో 200 మెట్రిక్ టన్నులకు మించి నిల్వలు ఉంచుకోవడానికి వీల్లేదని కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. శనగపప్పుతో పాటు కాబూలీ శనగలకు ఈ నిల్వల పరిమితులు వర్తిస్తాయని తెలిపింది. ఈ నిబంధనలు తక్షణం అమల్లోకి వచ్చి సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటాయని తెలిపింది. మిల్లర్లు చివరి మూడు నెలల ఉత్పత్తి, వార్షిక మిల్లింగ్ సామర్థ్యంలో 25 శాతం ఏదిఎక్కువైతే అంతవరకూ నిల్వ ఉంచుకోవచ్చని పేర్కొంది. దిగుమతిదారులు కస్టమ్స్ క్లియరెన్స్ వచ్చిన 45రోజులకు మించి దిగుమతి చేసుకున్న సరుకును నిల్వ ఉంచడానికి వీల్లేదని తెలిపింది. అన్ని వ్యాపార సంస్థలూ తమ వద్ద ఉన్న నిల్వల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించింది. ఒకవేళ ప్రస్తుతం విధించిన పరిమితులకు మించి ఎవరి దగ్గరైనా నిల్వలు ఉంటే జులై 12 నాటికి పరిమితులకు లోబడి వాటిని తీసుకురావాలని పేర్కొంది. నిత్యావసరాల ధరలను నియంత్రణలో ఉంచడానికే ఈ పరిమితి విధించినట్లు కేంద్రం తెలిపింది.



## సమ్మెకు పిలుపునిచ్చిన టాటా ఉద్యోగులు!

**ముంబై, జూన్ 22:** టాటాలకు ఒకదాని తర్వాత మరొక వ్యాపారంలో కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. 2024 టాటాలకు కలిసిరాలేదని చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు ఇండియాలోని వ్యాపారాల్లో ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రూప్ ప్రస్తుతం ఇతర దేశాల్లోని వ్యాపార కార్య కలాపాల్లో ఎదురైన సమస్యలతో సతమతమవుతోంది. వివరాల్లోకి వెళితే, బ్రిటన్‌లోని టాటా గ్రూప్ నిర్వహి స్తున్న టాటా స్టీల్ కంపెనీలో కష్టాలు పెరిగాయి. బ్రిటన్ లోని టాటా స్టీల్‌లో పనిచేస్తున్న దాదాపు 1500 మంది ఉద్యోగులు జులై 8 నుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. అయితే మరోపక్క యాక్సిస్ సెక్యూరిటీస్ కంపెనీ షేర్లకు తాజా టార్గెట్ ధరను రూ.197కి పెంచుతూ తన అంచనాలను ప్రకటించింది. దీనికిముందు బ్రిటన్ టాటా స్టీల్ కంపెనీ అందులో పని చేస్తున్న దాదాపు 2800 మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తోంది. టాటా స్టీల్ యుకె కార్యకలాపాలను తీవ్రంగా ప్రభావితం చేసే లక్ష్యంతో బ్రిటన్‌లోని ఉక్కు కార్మికులు సమ్మె చేయడం 40యేళ్లలో ఇదే తొలిసారని యునైట్ యూనియన్ పేర్కొంది. ప్రస్తుతం టాటాస్టీల్ యుకెలో 8వేల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. మొత్తం కోత విధించిన దాదాపు 2,500 ఉద్యోగాలు వచ్చే 18నెలల్లో పోయే అవకాశం ఉందని కంపెనీ జనవరిలో తెలిపింది. 500 మిలియన్ పౌండ్ల ప్రభుత్వ డబ్బు మద్దతుతో తక్కువ కార్బన్ ఎలక్ట్రిక్ ఆర్క్ ఫర్నేస్‌లకు మారడం ద్వారా నష్టపోతున్న యుకె వ్యాపారాన్ని తట్టుకునేందుకు టాటా గ్రూప్ జనవరిలో మూసివేతలను ప్రకటించింది. యూనియన్ సమ్మె నిర్ణయంపై టాటా స్టీల్ ప్రతినిధి స్పందిస్తూ, సమ్మె చర్యకు పిలుపునిచ్చేందుకు యూనైట్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తమను నిరాశకు గురి చేసినట్లు పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.